Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక : 49 పేజీలు 8 వెల : 5 గురువారం 14 ఆగష్టు 2025

ఉత్తేజిత
ఎడిటర్ : చంద్ర శేఖర్ యం దినపత్రిక
అక్షరాన్నే ఆయుధంగా మలుచుకున్న పత్రిక

16th ANNIVERSARY
వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

16వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉత్తేజిత దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

జన వాక్కులే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉత్తేజిత దినపత్రిక ఎడిటర్


టారీఫ్

బ్యాక్ కవర్ పేజి మల్టీకలర్ : 50,000/-
ఇన్నర్ మల్టీకలర్ పేజి : 20,000/-
ఫ్రంట్ మల్టీకలర్ పేజి : 70,000/-

బ్లాక్ & వైట్ పేజి
బ్యాక్ పేజి : 20,000/-
ఇన్నర్ పేజి : 20,000/-
ఫ్రంట్ పేజి : 30,000/-

ప్రకటనదారులకు విజ్ఞప్తి...

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉత్తేజిత తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.



రెండు పోలింగ్ బూత్‌ల్లో ఎప్పుడైనా రీపోలింగ్ జరిగిందా శాంతిభద్రతలు పటిష్ఠంగా ఉన్నాయి కనుకే ప్రజలు ధైర్యంగా ఓటేశారని చంద్రబాబు పేర్కొన్నారు. మరోవైపు రాష్ట్రంలో విస్తారంగా కురుస్తున్న వర్షాలపై అప్రమత్తంగా ఉన్నామని సీఎం చంద్రబాబు తెలిపారు.

## అరచాకం నుంచి బయటపడుతున్న

# పులివెందుల

అమరావతి: పులివెందుల ప్రజలు ఇప్పుడిప్పుడే అరాచకం నుంచి బయట పడుతున్నారని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ప్రజలు స్వేచ్ఛగా ఓటేసే స్థితి వచ్చిందన్నారు. 11 మంది పోటీ చేయడం, రెండు పోలింగ్ కేంద్రాల్లో రీపోలింగ్జరగడం ఇందుకు నిదర్శనమని అన్నారు. పార్టీ కేంద్ర పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో బుధవారం సీఎం చంద్రబాబు ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా పలువురికి ఆర్థిక సాయం చేశారు. అనంతరం మీడియాతో చిట్‌చాట్‌లో మాట్లాడారు. ఈ సందర్భంగా పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికలపై అడిగిన ప్రశ్నలకు చంద్రబాబు సమాధానమిచ్చారు. వైయస్

హయాం నుంచి పులివెందులలో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నిక జరగలేదు. ఈసారి అరాచకాలు జరగలేదనే అసహనంతో జగన్ ఉన్నారు. ఆయన వైఖరి ఏలాంటిదో ప్రజలకు తెలిసిందే. నామినేషన్ వేసేందుకే భయపడే పరిస్థితి నుంచి 11 మంది పోటీ- చేశారు. రెండు పోలింగ్ బూత్‌ల్లో ఎప్పుడైనా రీపోలింగ్ జరిగిందా?శాంతిభద్రతలు పటిష్ఠంగా ఉన్నాయి కనుకే ప్రజలు ధైర్యంగా ఓటేశారని చంద్రబాబు పేర్కొన్నారు. మరోవైపు రాష్ట్రంలో విస్తారంగా కురుస్తున్న వర్షాలపై అప్రమత్తంగా ఉన్నామని సీఎం చంద్రబాబు

తెలిపారు.

భారీ వర్షాల కారణంగా పలువురు మరణించడం బాధాకరమన్నారు. నష్ట నివారణకు ఎక్కడికక్కడ ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. జిల్లాల్లో సంబంధిత మంత్రులు సమన్వయం చేసుకుంటున్నారని పేర్కొన్నారు.



# సుప్రీంకోర్టు సంచలన తీర్పు

గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకం రద్దు

కోదండరాం, అలీఖాన్ నియామకం చెల్లదు

గవర్నర్ నియామకంపై దాసోజ్ శ్రవణ్ పిటిషన్

తదుపరి విచారణ సెప్టెంబర్ 17కు వాయిదా

ఎమ్మెల్సీలుగా కోదండ రామ్, ఆలీఖాన్ ప్రమాణ స్వీకారాన్ని తప్పపట్టింది. గతంలో ఇద్దరు ఎమ్మెల్సీల ఎన్నికపై సుప్రీంకోర్టు స్టే విధించిన విషయం తెలిసిందే. తదుపరి ఉత్తర్వులకు అనుగుణంగా ఎంపిక ఉండాలని మధ్యంతర ఉత్తర్వులు వెలువరించింది. గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను ధర్మాసనం సవరించింది. మధ్యంతర ఉత్తర్వుల తర్వాత ప్రమాణస్వీకారం చేయడం తప్పని సుప్రీంకోర్టు పేర్కొంది.

2లో..



2లో..

## ఎపి హైకోర్టులో నలుగురు కొత్త జడ్జిల ప్రమాణం

## రెండేళ్లయినా ఆరు గ్యారెంటీలేవీ



ఎక్కడికైనా వెళ్లి ప్రజలను అడుగుదామా

డిప్యూటీ సీఎం భట్టికి కేటీఆర్ సవాల్

**హైదరాబాద్:** డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బుధవారం తన ఎక్స్ ఖాతా వేదికగా విమర్శలు గుప్పించారు. అందులోభాగంగా డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్కకు ఆరుగ గ్యారెంటీల వాగ్దానం గుర్తుందా ? అని ప్రశ్నించారు. 100 రోజులు కాదు.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి దాదాపు 2 సంవత్సరాలు అయినా ఎన్నికల వేళ ఇచ్చిన హామీలను ఇంకా నెరవేర్చలేదంటూ మండిపడ్డారు. ఇచ్చిన హామీలు అమలు చేశామని తెలంగాణలోని ఏ గ్రామానికైనా వెళ్లి చెప్పగలరా?

అంటూ డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్కను కేటిఆర్ తన ఎక్స్ ఖాతా వేదికగా సూటిగా ప్రశ్నించారు. ఇప్పటికే అబద్దాలు చెప్పిన మీ నాయకులను ప్రజలు వెంబడిస్తున్నరని ఆగ్రహం వ్యక్తం చేశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతోపాటు

- క్యాబినెట్ మంత్రులంతా తెలంగాణలో ఎక్కడికైనా వెళ్లి.. తమ ప్రభుత్వం ఆరు హామీలు నెరవేర్చామని చెప్పాలని ఆయన సూచించారు. మీ అబద్ధాలు, తప్పుడు ప్రచారాలపై ప్రజలు మిమ్మల్ని తరిమికొట్టక పోతే.. నేను రాజకీయాలను విడిచి పెడతానంటూ డిప్యూటీ- సీఎం మల్లు భట్టి విక్రమార్కకు బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీ-ఆర్ సవాల్ విసిరారు.



2లో..

## రాష్ట్రంలో ప్రజాస్వామ్యం

# అపహాస్యం

శాంతిభద్రతలు లేవనడానికి జడ్పీటిసి ఎన్నికలె నిదర్శనం

పోలీసులే దగ్గరుండి రిగ్గింగ్‌కు సహకరిస్తే ఎలా

వైకాపా ఏజెంట్లు లేకుండానే ఎన్నికల నిర్వహణ

ఇంత దిగజారుడు వ్యవహారం ఎక్కడా చూడలేదు

చంద్రబాబుకు ఇవే చివరి ఎన్నికలు కావచ్చు

రామాకృష్ణా అనుకుంటూ గడపాల్సిన వయసులో ఇదేనా

మీడియా సమావేశంలో వైకాపా అధినేత జగన్ విమర్శలు







### ఎడతెరిపి లేకుండా కురుస్తున్న

## భారీ వర్షాలు

అమరావతి: ఒక వైపు ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు. మరోవైపు బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా.. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అప్రమత్తమైంది. బుధవారం సచివాలయంలో ఉన్నతాధికారులతో రాష్ట్ర హోమ్, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. అల్పపీడన ప్రభావంతో గురువారం కోస్తా జిల్లాల్లో పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించిందన్నారు. ఈ నేపథ్యంలో జిల్లాల్లో కంట్రోల్ రూమ్స్ ఏర్పాటు- చేయాలని ఆదేశించారు.

అలాగే క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండాలంటూ అధికారులకు సూచించారు. వర్ష ప్రభావ ప్రాంతాల్లోని ప్రజలకు ఎటు-వంటి ఇబ్బందులు కలగకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఒక వేళ.. ఎటు-వంటి పరిస్థితులు ఎదురైనా వాటిని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని అధికార యంత్రాంగానికి ఆమె కీలక సూచనలు చేశారు.ఇక సహాయక చర్యల కోసం ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు సిద్ధంగా ఉండాలన్నారు. అయితే ప్రమాదకరంగా ఉన్న హోర్డింగ్స్, నెలకూలిన వృక్షాలను వెంటనే తొలగించాలని వారికి సూచించారు. విజయవాడలో ప్రకాశం బ్యారేజి వద్ద ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో 3,19,133 క్యూసెక్కులుగా ఉందని వివరించారు.

# యూరియా కోసం రోడ్డెక్కిన అన్నదాతలు

**కాంగ్రెస్ ప్రభుత్వంలో మళ్లీ పాత పద్ధతి అమలు**

**యూరియాను బీహార్‌కు తరలిస్తున్నారు**

**ఇద్దరు కేంద్రమంత్రులు ఉన్నా యూరియా రాదు**

**యూరియా కోసం క్యూలో ఉన్న రైతులతో హరీష్ రావు**



సిద్దిపేట: యూరియా కోసం అన్నదాతలు నడిరోడ్డెక్కి ధర్నాలు చేసే దుస్థితిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించాయని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. రైతులకు యూరియా ఇవ్వలేని చేతగాని, దద్దమ్మ ప్రభుత్వాలు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్నదాతలను అరిగోస పెడుతున్న కాంగ్రెస్, బీజేపీలకు రైతుల ఉసురు తగులుతుందని హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. సిద్దిపేట రూరల్ మండలం రాఘవాపూర్ గ్రామం వద్ద ఎరువుల కోసం క్యూలో బారులు తిరిన రైతులను చూసి మాజీ మంత్రి హరీష్ రావు ఆగారు. ఈ సందర్భంగా వారిని పలుకరించగా.. ఉదయం 5 గంటల నుండి ఇక్కడే ఉంటున్నాం.. ఒక ఆధార్ కార్డుకి ఒకటే బస్తా ఇస్తామంటున్నారు. ఆధార్ కార్డు, ఓటీపీ అంటూ కాలయాపన చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని హరీశ్‌రావుతో రైతులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. కేసీఆర్ ఉన్నప్పుడు ఈ గోస లేదని.. కాంగ్రెస్ వచ్చాక నీళ్ళు లేవు, యూరియా లేదు అంటూ రైతులు ఆవేదన వెలిబుచ్చారు. యూరియా ఎప్పుడు వేసుకోవాలి.. ఎప్పుడు పంట పండాలి అంటూ ఆందోళన వ్యక్తం చేశారు.కేసీఆర్ హయంలో హమాలీ ఖర్చులు ఇచ్చి ఇంటికి యూరియా పంపించామని హరీశ్‌రావు గుర్తు చేశారు. ఉదయం నుండి రైతులు వచ్చి ఇబ్బందులు పడుతుంటే పట్టించుకొనే అధికారి లేడు అని అగ్రికల్చర్ అధికారులపై హరీశ్‌రావు సీరియస్ అయ్యారు. 8 మంది బీజేపీ ఎంపీలు గెలిచి రాష్ట్రానికి ఎరువుల కొరత తీర్చడంలో విఫలం అయ్యారని హరీశ్‌రావు మండిపడ్డారు. ఇద్దరు కేంద్ర మంత్రులు ఉండి ఎరువుల కొరతపై నోరు మెదపడం లేదు.. రైతుల ఉసరు ఉట్టిగా పోదు.. 4 రోజుల నుండి వ్యసాయ పనులు వృధా చేసుకొని యూరియా కోసం రైతులు పడిగాపులు కాస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీలకు తగిన గుణపాఠం చెపుతారని హరీశ్‌రావు పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి 51 సార్లు ఢిల్లీకి పోయాడు.. కానీ ఎరువుల కొరత తీర్చలేదు. మీ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి అన్నాడు. రేవంత్ రెడ్డి తిట్లు- ఎక్కువ పని తక్కువ అని. ప్రజలకు కావాల్సింది తిట్లు కాదు, పని కావాలి. రేవంత్ రెడ్డికి తిట్ల మీద ఉన్న ధ్యాస.. పని మీద లేదు. రైతులు సూటిగా అడుగుతున్నారు కేసీఆర్ ఉన్నపుడు ఎరువులు ఎట్లా వచ్చాయి.. ఇప్పుడు ఎట్లా రావు అని. వెంటనే ఓటీ-పీ, ఒక్క బస్తా విధానాన్ని తొలగించాలని డిమాండ్ చేస్తున్నట్లు- హరీశ్‌రావు పేర్కొన్నారు.

పదేళ్ల కేసీఆర్ పాలనలో ఎరువుల ఇబ్బంది లేదు. ప్రతి మండలానికి గోదాంలు ఏర్పాటు- చేసుకొని, వేసవి కాలంలోనే ఎరువులు స్టాక్ పెట్టినం. గ్రామం నుండి రైతు కాలు బయట పెట్టకుండా.. హమాలీ, ట్రాన్స్‌పోర్ట్ ఖర్చు లేకుండా రైతు సమయం వృధా కాకుండ గ్రామంలోనే ఎరువులు అందిచాం. నాలుగు రోజుల నుండి ఇక్కడికి వచ్చి ఉంటే ఒక్క బస్తా ఇస్తామని చెప్పడం బాధాకరం. దేవుడు దర్శనం దొరుకుతుంది కానీ ఎరువుల బస్తా దొరకడం లేదని మహిళా రైతు భాగ్యమ్మ చెప్పడం ఈ ప్రభుత్వం రైతుల పట్ల చిన్న చూపునకు నిదర్శనం. వెంటనే ఓటీ-పీ విధానం, ఒక బస్తా విధానంను తీసేయాలని డిమాండ్ చేశారు. రైతుల అవసరాలకు అనుగుణంగా ఎరువుల బస్తాలు ఇవ్వాలని డిమాండ్ హరీశ్‌రావు డిమాండ్ చేశారు.మళ్ళీ పాత రోజులు వచ్చాయి.. ఇదేనా కాంగ్రెస్ మార్పు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ రైతు వ్యతిరేక ప్రభుత్వం, నానో యూరియా వాడాలని చెప్పడం రైతులపై 500 రూ. అదనపు భారం వేయడమే. నానో యూరియ తో రైతులకు ఎకరానికి రూ. 500లు భారం పడుతుంది. ప్రభుత్వం సబ్సిడీ నుండి తప్పించుకోడానికి కృత్రిమ ఎరువులను సృష్టిస్తుంది. ఎన్నికలు ఉన్నాయని బీహార్‌కు ఎరువులను తరలిస్తున్నారని హరీశ్‌రావు పేర్కొన్నారు. ప్రభుత్వం సబ్సిడీ నుంచి తప్పించుకునేందుకు కృత్రిమ కొరతను సృష్టిస్తోందని విమర్శించారు. ఎన్నికలు ఉన్నాయని బిహార్‌కు ఎరువులు తరలిస్తున్నారని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్, భాజపాకు గుణపాఠం చెప్పాలన్నారు.

# సుప్రీంకోర్టు సంచలన తీర్పు



న్యూఢిల్లీ:సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. తెలంగాణలో గవర్నర్ కోటా ఎమ్మెల్సీ నియామకాలపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. గవర్నర్ కోటాలో నియమితులైన ఎమ్మెల్సీ కోదండరాం, అలీఖాన్ నియామకం రద్దు చేస్తూ.. సుప్రీం ధర్మాసనం ఉత్తర్వులు జారీ చేసింది. బీఆర్ఎస్ నేతలు దాసోజు శ్రవణ్, సత్యనారాయణ పిటిషన్‌లపై విచారణ చేపట్టిన న్యాయస్థానం కోదండరాం, అలీఖాన్ నియామకం రద్దు చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. రెండు ఎమ్మెల్సీ స్థానాలలో తాజా నామినేషన్లు తమ తుది తీర్పుకి లోబడే ఉంటాయని సుప్రీంకోర్టు చెప్పుకొచ్చింది. కోదండరాం, అలీఖాన్‌లు తెలంగాణ గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా నియామకం అయిన విషయం తెలిసిందే. అయితే వీరి నియామకం అక్రమంగా జరిగిందని.. దాసోజు శ్రవణ్, సత్యనారాయణలు గవర్నర్‌కు తెలిపారు. గవర్నర్ వీరి వాదనను తిరస్కరించడంతో.. సుప్రీంకోర్టును ఆశ్రయించారు. వారి నియామకాలపై విచారణ జరిపి నియామకాన్ని రద్దు చేయాలని బీఆర్ఎస్ నేతలు సుప్రీంను కోరారు. ఈ మేరకు బుధవారం విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం.. ఆగస్టు 14, 2024 తీర్పులో మార్పులు చేస్తూ.. వారి నియామకం చెల్లదని తీర్పును వెలువరించింది. తదుపరి విచారణను సెప్టెంబర్ 17వ తేదీకి వాయిదా వేసింది. తెలంగాణ జనసమితి అధ్యక్షుడు కోదండరామ్, అమిర్ అలీఖాన్ నియామకాలపై సర్వోన్నత న్యాయస్థానం స్టే విధించింది. వారి నియామకాలను నిలిపివేస్తూ తీర్పు ఇచ్చింది. తదుపరి ఉత్తర్వులకు అనుగుణంగా ఎంపిక ఉండాలని పేర్కొంటూ గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను ధర్మాసనం సవరించింది. మధ్యంతర ఉత్తర్వుల తర్వాత ప్రమాణస్వీకారం చేయడం తప్పు అని సుప్రీంకోర్టు పేర్కొంది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక గవర్నర్ కోటాలో కోదండరామ్, ఆమిర్ అలీఖాన్ నియామకమైన విషయం తెలిసిందే. ఇద్దరిని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా నామినేట్ చేసింది. అయితే, దీన్ని సవాల్ చేస్తూ బీఆర్ఎస్ అప్పటి ఎమ్మెల్సీ అభ్యర్థులు దాసోజు శ్రావణ్, సత్యనారాయణ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ మేరకు ఆయా పిటిషన్లపై విచారించిన సుప్రీంకోర్టు.. ఎమ్మెల్సీలుగా కోదండ రామ్, ఆలీఖాన్ ప్రమాణ స్వీకారాన్ని తప్పుపట్టింది. గతంలో ఇద్దరు ఎమ్మెల్సీల ఎన్నికపై సుప్రీంకోర్టు స్టే విధించిన విషయం తెలిసిందే. తదుపరి ఉత్తర్వులకు అనుగుణంగా ఎంపిక ఉండాలని మధ్యంతర ఉత్తర్వులు వెలువరించింది. గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను ధర్మాసనం సవరించింది. మధ్యంతర ఉత్తర్వుల తర్వాత ప్రమాణస్వీకారం చేయడం తప్పని సుప్రీంకోర్టు పేర్కొంది. ఉత్తర్వులు జారీ చేస్తామని జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహత ధర్మాసనం స్పష్టం చేసింది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు కేసీఆర్ ప్రభుత్వం ఎమ్మెల్సీలుగా దాసోజు శ్రవణ్, సత్యనారాయణను ఎమ్మెల్సీలుగా నామినేట్ చేసింది. వీరిద్దరిని అభ్యర్థిత్వాలను అప్పటి గవర్నర్ తమిళిసై తిరస్కరించారు. గవర్నర్ అభ్యర్థిత్వాలను తిరస్కరించడంతో శ్రావణ్, సత్యనారాయణ ఇద్దరూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఎన్నికల అనంతరం 2024 జనవరి 13న ప్రొఫెసర్ కోదండ రామ్, అలీఖాన్ పేర్లను రేవంత్‌రెడ్డి సర్కారు ప్రతిపాదించింది. గవర్నర్ వీరిద్దరి అభ్యర్థిత్వాలను ఆమోదించారు. గవర్నర్ నిర్ణయంపై హైకోర్టును ఆశ్రయించారు. కోదండ

రామ్, అలీఖాన్ నియామకాలను హైకోర్టు రద్దు చేసింది. ఆ తర్వాత మరోసారి రేవంత్ సర్కారు మళ్లీ అవే పేర్లను గవర్నర్‌కు సిఫారసు చేసింది. గవర్నర్ ఆమోదంతో ఇద్దరు ఎమ్మెల్సీలుగా నియామకమయ్యారు. గవర్నర్ నిర్ణయంపై ఆగస్టు 4న దాసోజు శ్రవణ్, సత్యనారాయణ ఇద్దరు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. గవర్నర్ కార్యాలయం సైతం సుప్రీంకోర్టులో పిటిషన్ వేసింది. విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం కోదండ రామ్, ఆలీఖాన్ ప్రమాణస్వీకారాన్ని తప్పుపట్టింది. అయితే ఈ విషయంపై తాజాగా ఎమ్మెల్సీ ఆమిర్ అలీఖాన్ స్పందించారు. సుప్రీం కోర్టు ఈ విధమైన తీర్పు ఇస్తుందని అనుకోలేదని అసహనం వ్యక్తం చేశారు. కోర్టు ఆర్డర్ చదివిన తర్వాత అన్ని మాట్లాడుతానని పేర్కొన్నారు. లాయర్ కాల్ చేసి సుప్రీం కోర్టులో జరిగిన విషయాలు చెప్పారని వివరించారు. తాను మొన్నటి వరకు జర్నలిస్టును అని ఎలాంటి రాజకీయం బ్యాక్ గ్రౌండ్ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తనతో ఇంకా ప్రభుత్వ పెద్దలు మాట్లాడలేదని అలీఖాన్ స్పష్టం చేశారు.

# రాష్ట్రంలో ప్రజాస్వామ్యం అపహాస్యం



అమరావతి: ఏపీలో శాంతిభద్రతలు లేవనడానికి.. పులివెందుల, ఒంటిమిట్ట జెడ్పీటీసీ ఉప ఎన్నికల సందర్భంగా దాడులే నిదర్శనమని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. సాక్షాత్తూ కలెక్టర్ సమక్షంలో దొంగ ఓట్లు వేయడం, పోలీసులే దగ్గరుండి రిగ్గింగ్ జరిపించడాన్ని ప్రస్తావిస్తూ చంద్రబాబు ప్రభుత్వంపై ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. చంద్రబాబుకు ఇక ఇవే చివరి ఎన్నికలని,రామాకృష్ణా అనుకుంటూ కాలం గడపాల్సిన వయసులో ఇంత అరాచకమెందుకని ప్రశ్నించారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం కనబడటం లేదు. ప్రజాస్వామ్యం లేదన్నది ఎన్నికల్లో రుజువైంది. రాష్ట్రంలో ఎలాంటి పరిస్తితులున్నాయో చెప్పడానికి పులివెందుల,ఒంటిమిట్ట ఎన్నికలే ఉదాహరణ. పోలింగ్ బూత్ లలో వైఎస్సార్‌సీపీ ఏజెంట్లు- లేరు. వైఎస్సార్‌సీపీ ఏజెంట్లు- బూత్ లలో లేకుండా చేసి రిగ్గింగ్ చేసుకున్నారు. పోలీసుల ప్రోద్బలంతో రిగ్గింగ్ చేసుకున్నారు. దేశంలో పోలింగ్ బూత్ ఏజెంట్లు- లేకుండా ఎన్నికలు జరిగింది ఇక్కడే .పోలింగ్ బూత్ ఏజెంట్లకు కొన్ని హక్కులు.. బాధ్యతలుంటాయ్. నకిలీ ఓటర్లను గుర్తించడం, అభ్యంతరాలను తెలియజేయడం , పోలింగే వివరాలను తెలుసుకోవడం వంటి బాధ్యతలుం టాయి. పోలింగ్ ఏజెంట్లను నియమించుకునేందుకు ఫామ్ -12 ఇస్తారు. వైఎస్సార్‌సీపీ ఏజెంట్ల నుంచి ఫామ్ -12 ను పోలీసులు,టిడిపి వాళ్లు లాక్కున్నారు. పోలింగ్ ఏజెంట్లు- లేకుండా ఎన్నిక జరగడం చరిత్రలో ఎక్కడా చూడలేదు. ప్రజాస్వామ్యం ఇంతలా దిగజారిపోయిన పరిస్థితులు ఏపీలోనే చూస్తున్నాం. ఎన్నిక ముగిసిన తర్వాత బ్యాలెట్ బాక్స్ సీల్ పై కూడా ఏజెంట్ సంతకం తీసుకుంటారు. ఇవన్నీ ఎన్నికలో జరిగాయా?. ఏజెంట్లే లేకుండా జరిగితే వాటిని ఎన్నికలు అంటారా?.. అని ప్రశ్నించారు. ఇదే తరహాలో ఎన్నికలు జరిపితే హాస్యాస్పదమే అవుతుంది. ఇంతటి దానికి ఎన్నికలు జరపడం దేనికి. ప్రజలకు మంచి చేయాలనే ఉద్దేశం ఈ ప్రభుత్వానికి లేదు. దోచుకో.. పంచుకో.. తినుకో.. ఇది వాళ్ల విధానం అంటూ దుయ్యబట్టారు. ఒకప్పుడు బందిపోట్ల పేరు చెబితే వినిపించే చంబల్ లోయను మరిపించేలా చంద్రబాబు పులివెందుల ఎన్నిక జరిపారరి విమర్శలు గుప్పించారు. సాక్షాత్తూ పోలీసులు దగ్గరుండి ప్రోత్సహించారు. చంద్రబాబుకు ఇదే నా ఛాలెంజ్.. ప్రజలు మీకు ఓటు- వేస్తారనే నమ్మకం ఉంటే ఎన్నికలను రద్దు చేయండి. కేంద్ర బలగాల సమక్షంలో ఎన్నిక జరపండి.. ప్రజాస్వామ్యంలో మీకు ఓట్లు- వేసే అవకాశం లేదు. ప్రతీ బూత్ లో వెబ్ కాస్టింగ్, సీసీ ఫుటేజ్ ఇచ్చే ధైర్యం మీకుందా?. ఎవరెవరు బయటి నుంచి వచ్చారు.. ఎవరెవరు బూత్ లను ఆక్రమించుకున్నారో ఆధారాలిస్తా. అడ్డగోలు రాజకీయాలు చేసే వాళ్లను మోసగాడు అంటారు. ఏ ఎన్నిక జరిగినా ఆ ఊర్లో ప్రజలే అక్కడ ఓటేస్తారు ... గతంలోనూ అదే జరిగింది. ప్రత్యేకంగా ఈ ఎన్నికల్లో చంద్రబాబు పోలింగ్ బూత్ లను మార్చేశారు. పోలింగ్ బూత్ లు మార్చడం వల్ల నాలుగు వేల ఓట్ల పై ప్రభావం పడింది. పోలింగ్ బూత్ లకు వెళ్లకుండా దారిలోనే అడ్డుకున్నారు. పులివెందుల

ఎన్నికలు ఆరు పంచాయతీల పరిధిలో జరిగాయి. ఈ ఆరు పంచాయతీల్లో 700 మంది పోలీసులను పెట్టారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన టీడీపీ నేతలు,కార్యకర్తలు ఈ గ్రామాల్లో పాగా వేశారు. పోలీసులే వారిని ప్రోత్సహించారని జగన్ ఆరోపించారు.

# రాఖీ పౌర్ణమి సందర్భంగా ఆర్టీసీలో రద్దీ



హైదరాబాద్: రాఖీ పౌర్ణమి సందర్భంగా తెలంగాణ ఆర్టీసీ బస్సులను మహిళలు పెద్ద ఎత్తున వినియోగించుకున్నారని.. ఆరు రోజుల్లో మొత్తం 3.68 కోట్ల మంది రాకపోకలు సాగించగా.. అందులో 2.51 కోట్ల ఉచిత ప్రయాణాలు ఉన్నాయని సంస్థ ఎండీ వీసీ సజ్జనార్ తెలిపారు. ఈ నెల 9న రాఖీ పండుగ రోజున 45.62 లక్షల మంది మహిళలు ప్రయాణించగా.. ఈ నెల 11న అత్యధికంగా 45.94 లక్షల మంది రాకపోకలు సాగించారని పేర్కొన్నారు. ఒక్కరోజులో ఇంతమంది మహిళలు ప్రయాణించడం ఇదే తొలిసారి అని పేర్కొన్నారు. గత ఏడాది రాఖీకి 2.75 కోట్ల ప్రయాణికులను గమ్యస్థానాలకు చేసిందని, ఈ ఏడాది 3.68 కోట్ల మంది రాకపోకలు సాగించారన్నారు. గతేడాదితో పోలిస్తే 92.95 లక్షల మంది ఎక్కువగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించారని.. ఈ ఏడాది 2.28 కోట్ల కిలోమీటర్లు ఆర్టీసీ బస్సులు తిరిగాయన్నారు. గత ఏడాదితో పోల్చితే 53 లక్షల కిలో మీటర్లను అదనంగా సంస్థ బస్సులను తిపిందని చెప్పుకొచ్చారు. రాఖీ పౌర్ణమికి మహాలక్ష్మి పథకాన్ని మహిళలు పెద్ద ఎత్తున వినియోగించుకుని ఉచితంగా రాకపోకలు సాగించడంపై రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సైతం హర్షం వ్యక్తం చేశారు. అన్నాచెల్లెల్ల బంధం ఎంత గొప్పదో ఈ రాఖీ గణాంకాలు తెలియజేస్తున్నాయన్నారు. సంస్థ సామర్థ్యాన్ని అంతా ఉపయోగిం చుకుని రాఖీ పండుగకు రికార్డుస్థాయిలో ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరవేసిన ఆర్టీసీ అధికారులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. రాఖీ పండుగను త్యాగం చేసి, భారీ వర్షాల్లోనూ నిబద్ధత, అంకితభావం, క్రమశిక్షణతో పనిచేశారంటూ ప్రశంసించారు. రద్దీలోనూ మహాలక్ష్మి-మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్య పథకాన్ని విజయవంతంగా అమలు చేశారన్నారు. ముందస్తు ప్రణాళికతో పాటు- సిబ్బంది నిబద్ధతతో పనిచేయడం వల్లే రాఖీ పండుగకు లక్షలాది మంది ప్రయాణికులను క్షేమంగా సిబ్బంది గమ్యస్థానాలకు చేర్చారని టీ-జీఎస్‌ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ తెలిపారు. ఈ రాఖీ పండుగ ఆపరేషన్స్ సంస్థలో సరికొత్త రికార్డులను నమోదు చేసిందని, ఈ నెల 11న ఒక్క రోజులో అత్యధికంగా 68.45 లక్షల మంది ప్రయాణించారని చెప్పారు. ప్రజారవాణా వ్యవస్థపై ప్రజల ఆదరాభిమానాలు ఎంతలా ఉన్నాయో చెప్పేందుకు ఈ రికార్డులే నిదర్శనమని చెప్పారు. ఆర్టీసీకి సహకరిస్తూ.. ప్రజా రవాణా వ్యవస్తను ఆదరిస్తోన్న, ప్రోత్సహిస్తోన్న ప్రయాణికులందరికీ సజ్జనార్ కృతజ్ఞతలు తెలిపారు.

# పులివెందుల, ఒంటిమిట్టలో వైకాపా అరాచకాలు

విజయవాడ: పులివెందుల, ఒంటిమిట్టలో అరాచకాలకు పాల్పడిన వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి, వైసీపీ నేతలపై చర్యలు తీసుకోవాలని టిడిపి నేతలు ఇసికి ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని తెలుగుదేశం నేతలు బుధవారం కలిశారు. ఏపీ ఎన్నికల కమిషనర్‌ను మండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ, మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, టీడీపీ

పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, విద్య మౌలిక వసతుల కమిటీ-ఛైర్మన్ రాజశేఖర్ కలిసి ఈ మేరకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మీడియాతో టీడీపీ నేతలు మాట్లాడారు. అరాచకానికి, రాజ్యాంగ వ్యతిరేక పరిపాలనకు జగన్ మోహన్ రెడ్డి మారుపేరని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య ఆరోపణలు చేశారు. ఐదేళ్లలో రాష్ట్రాన్ని జగన్ అధోగతిపాలు చేశారని మండిపడ్డారు. పులివెందుల, ఒంటిమిట్ట ప్రాంతాల్లో జెడ్పీటీ-సీ ఉప ఎన్నికలు జరగడాన్ని ప్రజలు సంతోషిస్తున్నారని చెప్పుకొచ్చారు. చంద్రబాబు పాలనపై ఎలక్షన్ కమిషన్ సంతోషాన్నివ్యక్తం చేసిందని తెలిపారు. పులివెందుల, ఒంటిమిట్ట ఎలక్షన్ పూర్తి అయ్యాక వైసీపీ అభ్యర్థులు, నేతలు మాట్లాడిన మాటలపై జగన్ ఏం చర్యలు తీసుకున్నారని ప్రశ్నించారు. ఒక పోలీసు అధికారిని బాడీ షేమింగ్ చేస్తారా అని నిలదీశారు. వైసీపీ నేతల రిగ్గింగ్, దుర్మార్గం, బూత్ క్యాప్చరింగ్ లేకుండా పులివెందుల, ఒంటిమిట్ట ఉప ఎన్నికలు జరిగాయని వర్ల రామయ్య పేర్కొన్నారు.

తల్లికి వందనం ద్వారా లబ్ధిదారులకు కూటమి ప్రభుత్వం లబ్ధి చేకూరిస్తే దానిని రాక్షస పాలన అని జగన్ ఎలా అంటారని ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజధాని అమరావతి నిర్మించడం, సంపద సృష్టించడం జరుగుతుంటే దానిని రాక్షస పాలన అంటారా అని ఫైర్ అయ్యారు. 71శాతం పూర్తయిన పోలవరాన్ని జగన్ ధ్వంసం చేస్తే, ఆ పనులను కూటమి ప్రభుత్వం గాడిన పెట్టడాన్ని ఏమంటారని నిలదీశారు. క్రిమినల్స్‌కి సీట్లు- ఇచ్చిన జగన్‌కు చంద్రబాబు గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని విమర్శించారు. టీ-డీపీ నేతల ఫొటోలు మార్ఫింగ్ చేసి కామెంట్లు- చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. త్వరలో మార్ఫింగ్‌ల నిగ్గు తేలుస్తామని ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ వార్నింగ్ ఇచ్చారు.

ఏపీలో గత ఐదేళ్ల జగన్ పాలనలో రెండు వేలకు పైగా ఎంపీటీసీలను ఏకగ్రీవం చేసుకున్నారని మాజీమంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ఆరోపణలు చేశారు. జెడ్పీటీసీ ఎన్నికల్లో వందకుపైగా జెడ్పీటీ-సీలు ఏకగ్రీవం చేసుకున్నారని విమర్శించారు. అధికారులను నిందిస్తారా.. డీఐజీ కోయ ప్రవీణ్ ఎలక్షన్లు జరిపిస్తే ఆయన గురించి అభ్యంతరకరంగా మాట్లాడుతారా అని మండిపడ్డారు. పులివెందుల, ఒంటిమిట్టలలో ఉప ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయని చెప్పుకొచ్చారు. శాసన సభకు జగన్ వచ్చి ప్రశ్నిస్తే.. 164 మంది కూటమి ఎమ్మెల్యేలు సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. తమకు న్యాయ వ్యవస్థల మీద గౌరవం ఉండటంతోనే కోర్టులకు వెళ్తున్నామని ఉద్ఘాటించారు. పోలీసు అధికారులను అపహాస్యం చేసిన దానిపై చర్యలు తీసుకోవాలని ఎలక్షన్ కమిషన్‌ని కోరామని దేవినేని ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. దెయ్యాలు వేదాలు వల్లించినట్లు-గా జగన్ మాట్లాడుతున్నారని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ విమర్శించారు.

# భారీ వర్షాలతో నిండుకుండలా సాగర్

**26గేట్లు ఎత్తి నీటిని విడుదల చేసిన అధికారులు**

నాగార్జునసాగర్: నాగార్జునసాగర్ జలాశయం నిండుకుండలా మారింది. దీంతో ప్రాజెక్టులో 26 గేట్లు- ఎత్తి నీరు విడుదల చేస్తున్నారు. జలాశయం వద్ద ఇన్‌ఫ్లో 2,28,601 క్యూసెక్కులు, ఔట్‌ఎ÷-లో 2,47,986 క్యూసెక్కులుగా ఉంది. నాగార్జునసాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు.. కాగా ప్రస్తుత నీటిమట్టం 589.20 అడుగులుగా నమోదైంది. పూర్తి నీటినిల్వ సామర్థం 312.04 టీ-ఎంసీలు.. కాగా ప్రస్తుతం 309.65 టీఎంసీలకు చేరింది. తెలంగాణ వ్యాప్తంగా గత వారం రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో పలు జిల్లాల్లో వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. పలు చెరువులు, కుంటలు వరదలతో నిండిపోయాయి. దీంతో దుగువ ప్రాంతాలకు వరద ప్రవాహం ఉధృతంగా కొనసాగుతోంది. ఇక, భారీ వర్షాలతో నాగార్జునసాగర్ జలాశయంలోకి పెద్ద ఎత్తు వరద నీరు వచ్చే చేరుతుంది. దీంతో సాగార్ డ్యామ్ నిండుకుండలా మారింది. ఈక్రమంలో అధికారులు జలాశయం 26 గేట్లను ఎత్తి నీటిని కిందకు విడుదల చేస్తున్నారు. సాగర్ జలాశయం వద్ద జలకళ సంతరించుకోవడంతో అధిక సంఖ్యలో జనాలు వస్తున్నారు. సాగర్ అందాలను చూసేందుకు వచ్చే సందర్శకులతో డ్యామ్ వద్ద సందడి వాతావరణం నెలకొంది.

# బీహార్‌లో ఓటర్ల జాబితా సవరణపై విచారణ

**ఎక్కువ ధృవీకరణ పత్రాలకు అనుమతి మంచిదే**

**విచారణ సందర్భంగా సుప్రీం వ్యాఖ్య**

న్యూఢిల్లీ: బీహార్‌లో ఓటర్ల జాబితాను సవరించాలనే ఎన్నికల కమిషన్ నిర్ణయాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు బుధవారం మరోసారి విచారించింది. ఈ సందర్భంగా జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మల్య బాగ్చీ ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. గతంలో ఏడు ధ్రువీకరణ పత్రాలకంటే.. ప్రస్తుతం 11 పత్రాలను అనుమతించడం ఓటర్లకు ప్రయోజనకరంగా ఉంటుందని ధర్మాసనం పేర్కొంది. ఆధార్ మినహా అనేక ఇతర డాక్యుమెంట్లను పరిగణలోకి తీసుకోవడాన్ని ధర్మాసనం గుర్తు చేసింది. గతంలో బిహార్‌లో నిర్వహించిన రివిజన్‌లో ఏడు ధ్రువీకరపత్రాలను అనుమతించారని.. ప్రత్యేక సవరణలో 11 డాక్యుమెంట్లను ఈసీ అనుమతి ఇస్తుందని.. దీన్ని పరిశీలిస్తే ఓటర్లకు అనుకూలంగానే కనిపిస్తుందని ధర్మాసనం తెలిపింది. ఆధార్ అనుమతించడం లేదనే పిటిషనర్ల వాదనను అర్థం చేసుకున్న ప్పటికీ అనేక పత్రాలను పరిగణలోకి తీసుకుంటున్నట్లుగా ధర్మాసనం గుర్తు చేసింది. అయితే, ఈ వాదనలతో పిటిషనర్ తరఫు న్యాయవాది అభిషేక్ సింఘ్వీ విభేదించారు. ధ్రువపత్రాల సంఖ్య ఎక్కువగా ఉన్నా.. అందరికీ అందుబాటులో లేవని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన పాస్‌పోర్టులను ఉదహరించారు. బిహార్‌లో కేవలం ఒకటి నుంచి రెండుశాతం మంది వద్దే పాస్ పోస్టులు ఉన్నాయన్నారు. దీనికి స్పందించిన ధర్మాసనం 36లక్షల మందికి పాస్‌పోర్టులు ఉన్నాయని.. ఇది మంచి సంఖ్యగానే కనిపిస్తోందని చెప్పింది. ఆయా ప్రభుత్వ విభాగాల నుంచి ఫీడ్‌బ్యాక్ తీసుకున్న తర్వాతే ధ్రువపత్రాల జాబితా రూపొందిస్తారని జస్టిస్ జోయ్‌మల్య బాగ్చీ తెలిపారు. ఇదిలా ఉండగా.. ఈ అంశంపై మంగళవారం సైతం సుప్రీంకోర్టులో విచారణ జరిగిన విషయం తెలిసిందే. పౌరులను చేర్చడం, కానివారిని ఓటరు జాబితా నుంచి మినహాయించడం ఎన్నికల కమిషన్ అధికార పరిధిలోనిదని ధర్మాసనం పేర్కొంది. సర్‌లో ఆధార్, ఓటర్ కార్డును పౌరసత్వానికి రుజువుగా పరిగణించలేమన్న ఈసీ వాదనలను సమర్థించింది. పార్లమెంట్ లోపల, వెలుపల 'సర్' అంశంపై వివాదం పెరుగుతున్న నేపథ్యంలో.. ఈసీ చేపట్టిన ఈ కార్యక్రమంపై విశ్వాసం కోల్పోవడమే సమస్య అని.. అంతకు మించి ఏమీ లేదని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది.

# ఎపి హైకోర్టులో నలుగురు కొత్త జడ్జిల ప్రమాణం

అమరావతి: ఎపి హైకోర్టు న్యాయమూర్తులుగా బుధవారం నలుగురు న్యాయమూర్తులు ప్రమాణ స్వీకారం చేశారు. జస్టిస్ నూనేపల్లి హరినాథ్, జస్టిస్ మండవ కిరణ్మయి, జస్టిస్ జగడం సుమతి, జస్టిస్ న్యాపతి విజయ్ లు ప్రమాణస్వీకారం చేశారు. వీరందరితో హైకోర్టు సీజే జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా సీజే నలుగురు న్యాయమూర్తులకు అభినందనలు తెలిపారు. జస్టిస్ కిరణ్మయి, హరినాథ్, సుమతి, విజయ్ లు 2023 అక్టోబర్ 21 న హైకోర్టు అదనపు న్యాయ మూర్తులుగా నియమితులయ్యారు. అయితే వారి పదవీ కాలం అక్టోబర్ 20 న ముగియనుంది. ఈ నేపథ్యంలోనే వారిని హైకోర్టు శాశ్వత న్యాయమూర్తులుగా నియమించాలంటూ ఇటీ-వల సుప్రీం కోర్టు కొలీజియం సిఫారసు చేసింది. ఈ పరిణామంతో హైకోర్టులో శాశ్వత న్యాయమూర్తుల సంఖ్య మొత్తం 24కి చేరింది.

# తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు

విజయవాడ: తెలుగు రాష్ట్రాల్లో గత వారం రోజుల నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. భారీ వర్షాల కారణంగా వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయి. లోతట్టు- ప్రాంతాలన్నీ జలమయం అయ్యాయి. రోడ్లు నదులను తలపిస్తున్నాయి. రాబోయే మూడు రోజులు ఏపీలోని పలు జిల్లాల్లో భారీనుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఏలూరు, పశ్చిమ గోదావరి, కృష్ణా, ఎన్టీఆర్, బాపట్ల, పల్నాడు, గుంటూరు, ప్రకాశం, నంద్యాల జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. విజయవాడలో భారీ వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. భారీ వర్షాల కారణంగా రెండు వేర్వేరు ఘటనల్లో ఇద్దరు వ్యక్తులు ప్రాణాలు పోగొట్టుకున్నారు. ఓ ఘటనలో ఓ వ్యక్తి ప్రమాదవశాత్తు మ్యాన్‌హోల్‌లో పడి చనిపోయాడు. మృతుడ్ని 53వ డివిజన్ టీడీపీ అధ్యక్షుడు మధుసూదన్‌గా గుర్తించారు. రెండవ ఘటనలో కూలిన చెట్టును ఢీకొని ఓ వ్యక్తి చనిపోయాడు. భారీ వర్షాల కారణంగా చెట్టు కూలిపోయింది. అటు-వైపు వచ్చిన ఆ వ్యక్తిని చెట్టును ఢీకొన్నాడు. అక్కడికక్కడే చనిపోయాడు. ఈ సంఘటన లయోలా కాలేజీ దగ్గర జరిగింది. విజయవాడలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తుండటంతో.. కృష్ణా నది, బుడమేరు పొంగిపొర్లుతున్నాయి. ఈ నేపథ్యంలో.. కృష్ణానది, బుడమేరు పరివాహక ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విజయవాడ నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్చరించారు.

# మాదకద్రవ్యాలు వద్దు ఉజ్వల భవిష్యత్తు ముద్దు..!





## మాదకద్రవ్య రహిత సమాజాన్ని నిర్మించడం అందరి బాధ్యత

## జిల్లా బాలల సంరక్షణ విభాగం అధికారి కె.శ్రీనివాస్

## హాజరైన ఇంచార్జ్ సిడిపిఓ వరలక్ష్మి

**నందికొట్కూరు ఉత్తేజిత ప్రతినిధి ఆగస్టు 13**

-: మాదకద్రవ్యాలు వద్దు ఉజ్వల భవిష్యత్తు ముద్దు అంటూ బాలల సంరక్షణ విభాగం అధికారి కె.శ్రీనివాస్ విద్యార్థులకు సూచించారు. బుధవారం నషా ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా పట్టణం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో మాదక ద్రవ్య వినియోగం మరియు వాటి వల్ల వచ్చే నష్టాల గురించి పోలీసు,స్త్రీ మరియు శిశు సంక్షేమ, విద్య, సంయుక్త శాఖల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా బాలల సంరక్షణ విభాగం - సంరక్షణ అధికారి - కె.శ్రీనివాస్ మాట్లాడుతూ
మాదకద్రవ్య వినియోగం తీవ్రమైన సామాజిక, మానసిక మరియు శారీరక సమస్యలకు దారితీస్తుందని వాటి వల్ల కలిగే నష్టాలని విద్యార్థులకు తెలిపారు. ఎక్కడైనా 18 సంవత్సరాల లోపు బాలలు మదకా ద్రవ్యాలు కానీ, డ్రగ్స్ కానీ తీసుకుంటున్నట్లు కనిపించిన, తెలిసిన వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 ఫోన్ చేసి చెప్పవచ్చని చెప్పిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. జిల్లా బాలల సంరక్షణ విభాగం అధికారులు వివిధ శాఖల సమన్వయంతో వారిని అటువంటి బాలలను రక్షించి మంచి భవిష్యత్తుకు తోడ్పాటు అందిస్తామని తెలిపారు. అనంతరం ఇంచార్జ్ సిడిపిఓ వరలక్ష్మి మాట్లాడుతూ యువత తెలిసి తెలియని వయస్సులు మాదక ద్రవ్యాల వ్యసనాలకి అలవాటు పడి వారి మంచి జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని అలా ఎవరు కాకుండా చూడాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందని విద్యార్థులకు తెలిపారు. అంతేగాక నందికొట్కూరు మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యతోనే మంచి గౌరవం వస్తుందని ప్రతి ఒక్క విద్యార్థి బాగా చదువుకుని మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని తెలిపారు .అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించి నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ సురేష్, ఐసిడిఎస్ సూపర్వైజర్ ఆశీర్వాదమ్మ , విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# అందరూ భాగ్యస్వామ్యంతోనే గ్రామాల అభివృద్ధి- ఎంపీపీ

**బేతంచర్ల : ఉత్తేజిత ప్రతినిధి :**

బేతంచర్ల మండల ప్రజలు అధికారులు ప్రజా ప్రతినిధులు భాగస్వామంతోనే గ్రామాల అభివృద్ధి చెందుతాయని ఎంపీపీ బుగ్గన నాగభూషణ్ రెడ్డి, ఎంపీడీవో ఫజల్ రహిమాన్,లు అన్నారు.బుధవారం బేతంచర్ల పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు గ్రామ సచివాలయాల సిబ్బంది మండల అధికారులకు పంచాయతీ పురోగతి సూచిక వర్షను1.0 నుండి వర్షను2.0 కు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి మల్లికార్జున, పంచాయతీరాజ్ ఏఈ మహేష్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ స్టీల్ ప్లాంట్ డిపో తరలింపు ఆపాలి..!

## పిఆర్సీ కమిషన్ ఏర్పాటు చేయాలి..ఏపీ పీటీడీ

## ఆర్టీసీ డిపోలో ఎన్ఎంయూ ఉద్యోగుల ధర్నా

**నందికొట్కూరు ఉత్తేజిత ప్రతినిధి ఆగస్టు 13**



వేతన సవరణ జరిగి రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వెంటనే పి అర్ సి కమిషన్ ఏర్పాటు చేసి ఐ ఆర్ ప్రకటించాలని ఏపీ పీటీడీ నేషనల్ మజ్దూర్ యూనియన్ అధ్యక్షులు జనార్దన్, డిపో కార్యదర్శి జీవి రత్నం , కార్యదర్శి రఘురాముడు , మరియు రీజినల్ కమిటీ సభ్యుడు పబ్బతి సుధాకర్ , లీగల్ అడ్వైజర్ వై డి ఆర్ స్వామి లు డిమాండ్ చేశారు. బుధవారం నేషనల్ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు స్థానిక ఆర్టీసీ డిపో ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గవర్నర్ పేట-2 డిపో కు చెందిన4.15 ఎకరాల స్థలాన్ని లులు కంపెనీ సంస్థకు కేటాయిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవోను ఉపసంహరించుకోవాలని, విశాఖ స్టీల్ ప్లాంట్ డిపో తరలింపును నిలిపివేయాలని పెండింగ్ లో ఉన్న నాలుగు డీఏలను చెల్లించాలని, రిటైర్డ్ అయిన ఉద్యోగులకు గ్రాట్యువిటీ టెర్మినల్, ఎన్క్యాష్మెంట్ చెల్లింపులు చేయాలన్నారు .ఆర్టీసీలో ఖాళీగా ఉన్న ఎనిమిదివేల పోస్టులను డైరెక్ట్ గా రిక్రూట్మెంట్ ద్వారా భర్తీ చేయాలని ఆర్టీసీ ఉద్యోగులకు వెంటనే ప్రమోషన్లు ఇవ్వాలని మహిళా ఉద్యోగులకు పిల్లల సంరక్షణకు సెలవులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాక ఈ .హెచ్.ఎస్ స్థానంలో పాత వైద్య విధానం అమలు చేయాలని అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు సంస్థపరంగా వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగుల అవసరాలను బట్టి ఈ ఓ ఎల్ లోమంజూరు చేయాలి. పారదర్శకమైన ట్రాన్స్ఫర్ పాలసీ అమలు చేయాలన్నారు. రిటైర్డ్ ఉద్యోగుల దంపతులకు సూపర్ లగ్జరీ బస్సు లో ప్రయాణాలను అనుమతించాలన్నారు. ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ నంది జూనియర్ కళాశాలలో నషా ముక్త్ భారత్ అభియాన్ ప్రోగ్రాం





**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు ఆగస్టు 13:**

భారతదేశ వ్యాప్తంగా చేపట్టిన నాశ ముక్త్ భారత్ అభియాన్ ప్రోగ్రాంలో కార్యక్రమంలో భాగంగా బుధవారం జిల్లా కలెక్టర్ మరియు నంద్యాల జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి ఎస్. రవికుమార్ ఆదేశాల మేరకు నందికొట్కూరు పట్టణంలోనిశ్రీ నంది జూనియర్ కళాశాల నందు ప్రిన్సిపాల్ బి. శ్రీకాంత్, ఎ ఓ జయ చంద్ర, కళాశాల సిబ్బంది ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ ఎస్ ఎండి జఫ్రుల్ల సిబ్బంది డి. మధుసుదన్ ఎం. శివన్న ఎక్సైజ్ కానిస్టేబులు కలసి నషా ముక్త భారత్ అభియాన్ గురించిప్రసంగం మరియు ప్రతిజ్ఞ చేయడ జరిగింది. ఈ సందర్భంగా ఎక్సైజ్ ఎస్ఐ మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు లేని సమాజాన్ని నిర్మించాలంటే యువత చేతులో ఉంది ప్రతి యువత నిర్మూలనకు నడుం బిగించాలని అన్నారు. అనంతరం విద్యార్థుల చే ప్రతిజ్ఞ చేయించడం జరిగింది..మాదక ద్రవ్యాలు లేని సమాజం, జిల్లాను, రాష్ట్రాన్ని నిర్మిచడానికి ప్రతి ఒక్కరూ చేయి చేయి కలిపి చేదోడు అందించాలి తగు సూచన సలహాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ సిబ్బంది, శ్రీ నంది కాలేజీ కళాశాల విద్యార్థిని విద్యార్థులు, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వడ్డెమ్మను కొనేటమ్మపల్లి గ్రామాలలోపొలం పిలుస్తుంది కార్యక్రమం: ఏవో షేక్షావలి

**ఉత్తేజిత ప్రతినిధి నందికొట్కూరు ఆగస్టు 13:**





నందికొట్కూరు మండలంలోనివడ్డెమాను , కోనేట మ్మపల్లి గ్రామాల్లో పొలం పిలుస్తుంది కార్యక్రమం ఏవో షే క్షావలి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మరియు అనుబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి వ్యవసాయ మరియు అనుబంధ శాఖల అధికారులు మరియు నాచురల్ ఫార్మింగ్ సిబ్బంది పాల్గొన్నారు.వ్యవసాయ అధికారులు రైతులకు వివరిస్తూ మొక్కజొన్న పంటలో కాండంతో పురుగు నివారణ కు సస్య రక్షణ పద్ధతులు,సస్యరక్షణ
కాండం తొలుచు పురుగు నివారణ చర్యలు,పిల్ల పురుగులు ఆకులపై పత్ర హరితాన్ని గోకి తింటుంది ఆ తర్వాత కాండం లోపలికి చేరుతుంది ఆకులపై వరుస క్రమంలో పొడవాటి చిల్లులు కనిపిస్తాయి నివారణకు క్లోరంట్రినిప్రోల్ 18.5% %ఎా% ఏ60 మీ.లి/ఎకారని పిచికారి చేయాలి ఎక్కువ ఉన్నప్పుడు కార్బోఫిరాన్ 3%స్త్ర%ఏ 3 కిలోలు ఎకరానికి పైరు మొలకెత్తిన 25 నుంచి 30 రోజులకు ఆకుల సుడులలో వేయాలి అని,కత్తెర పురుగు
మొదటి దశ గొంగళి పురుగు ఆకులపై పత్ర హరితాన్ని గోకితింటూ ఆకులపై రంధ్రాలు చేస్తుంది ఇటువంటి రంధ్రాలు ఆకులపై నిలువుగా కనిపిస్తాయి గొంగళి పురుగు పెరిగే కొద్దీ ఆకుల చివరల నుండి తింటూ ఆకులను కత్తిరించినట్టుగా కనిపిస్తూ ఆకులను పూర్తిగా తినివేయుట గమనించవచ్చు. ఆకు సుడులను మరియు కాండాన్ని కూడా తొలిచి రంధ్రాలు చేసి పంటను నష్టపరుస్తుంది కంకి మరియు లేత కండలను కూడా నష్టపరుస్తుంది.నివారణకు ఎమా మెక్టిన్ బెంజోయేట్ 5% ఎస్ జి ఏ 80 గ్రా లేదా స్పినోసాడ్ 45% ఎస్. సి ఏ 60 మి. లి/ఎ పిచికారి చేయాలి అని అన్నారు.మొక్కజొన్న పంటను అధిక వర్షాల నుంచి కాపాడుకోవడానికి పొలాల్లో ఉన్న నీటిని వెంటనే బయటికి తీసివేయాలి తర్వాత మనకు అందుబాటులో ఉన్న ఎరువులని వేసుకొని పంటను కాపాడవలసిందిగా వ్యవసాయ అధికారులు రైతులకు తెలియ చేశారు.క్రాప్ ఇన్సూరెన్స్ చేయించుకోవడానికి ఈనెల 14వ తేదీ చివరి తేదీ కాబట్టి మొక్కజొన్నకు అందరికి గ్రాఫ్ ఇన్సూరెన్స్ ప్రీమియం అమౌంట్ కుచెల్లించిచేయించుకోవాల్సిందిగా రైతు సోదరులకు వ్యవసాయ అధికారులు క్లుప్తంగా వివరించి తెలియజేశారు తెలియజేశారు.

# కుక్కల తరలింపు తీర్పు పరిశలిస్తా

న్యూఢిల్లీ: కుక్కల తరలింపు అంశపై సుప్రీం చీఫ్ జస్టిస్ సానుకూలంగా స్పందించారు. దీనిని సమీక్షిస్తానని వెల్లడించారు. ఢిల్లీ, ఎన్సీఆర్ ప్రాంతం నుంచి వీధి కుక్కలన్నింటినీ తొలగించాలంటూ సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పుపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. సుప్రీం తీర్పుపై జంతు హక్కుల సంస్థలు ఆక్షేపణ తెలిపాయి. ఈ నేపథ్యంలో తీర్పు ఉత్తర్వులను తాను పరిశీలిస్తానని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ పేర్కొన్నారు. వీధి కుక్కల దాడుల వల్ల ఢిల్లీ, ఎన్సీఆర్ల పరిధిలో రేబిస్ మరణాల సంఖ్య పెరుగుతోందని వస్తున్న వార్తలను పరిగణనలోకి తీసుకున్న జస్టిస్ పార్దివాలా, జస్టిస్ ఆర్. మహదేవన్లతో కూడిన ధర్మాసనం.. 8 వారాల్లోపు అన్ని వీధి కుక్కలను షెల్టర్లకు తరలించాలని ఆదేశించిన సంగతి తెలిసిందే. ఢిల్లీ (ఉ|ఠె)లో ఎక్కడా వీధి కుక్కలు ఉండటానికి వీల్లేదని స్పష్టంచేసింది. ఈ చర్యలను అడ్డుకోవడానికి ఏవైనా సంస్థలు ప్రయత్నిస్తే కఠిన చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించింది. దీనిపై కేంద్ర ప్రభుత్వ వాదనలు మాత్రమే వింటామని.. తమ ఆదేశాలకు వ్యతిరేకంగా జంతు ప్రేమికులు, ఇతర పార్టీలు, సంస్థలు వేసిన పిటిషన్లను విచారించబోమని స్పష్టం చేసింది. కేంద్ర మాజీమంత్రి, జంతు హక్కుల కార్యకర్త మేనకా గాంధీ అభ్యంతరం తెలిపారు. తీర్పు ఆచరణ సాధ్యం కాదన్నారు. ఢిల్లీలో 3 లక్షల వీధికుక్కలు ఉన్నాయి. వీటికోసం 3 వేల షెల్టర్లు కావాలి. వీటి ఏర్పాటుకు రూ.15 వేల కోట్లు ఖర్చు చేసే పరిస్థితిలో ఢిల్లీ ప్రభుత్వం ఉందా? అని ప్రశ్నించారు. ఈ తీర్పు దశాబ్దాలుగా మనం అనుసరిస్తూ వచ్చిన మానవీయ, సైన్స్ ఆధారిత విధానాల నుంచి వెనకడుగు వేసినట్లుగా ఉందని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. వీధి కుక్కలన్నింటినీ గంపగుత్తగా తొలగించాలన్న నిర్ణయం క్రూరమైనదని అన్నారు. కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంకాగాంధీ, ప్రముఖ సినీనటులు జాన్ అబ్రహాం, జాన్వీ కపూర్, వరుణ్
ధావన్, సిద్ధార్థ్ ఆనంద్, అడివి శేష్ తదితరులు వీధి కుక్కల సంరక్షణపై స్పందించారు. దీంతో చీఫ్ జస్టిస్ గవాయ్ పెద్ద మనసుతో ముందుకు వచ్చారు. తీర్పును సమీక్షిస్తానని ప్రకటించారు.

# సింధు జలాల ఒప్పందం ఆపితే తీవ్రచర్యలు

ఇస్లామాబాద్: సింధు జలాల ఒప్పందం నిలిపివేతతో అల్లాడిపోతున్న పాక్ నేతలు ఏం చేయాలో పాలుపోక నోటికి పని చెబుతున్నారు. యుద్ధోన్మాదంతో ఊగిపోతూ పిచ్చి ప్రేలాపనలకు దిగుతున్నారు. తాజాగా పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ భారత్పై నోరు పారేసుకున్నారు. భారత్కు ఎన్నడూ మర్చిపోలేని గుణపాఠం చెబుతామంటూ హెచ్చరించారు. నీటిని అడ్డుకుంటామంటూ బెదిరింపులకు దిగుతున్న ఈ శత్రువుకు నేను ఒకటే చెబుతున్నా.. మా నీటిలో మీరు ఒక్క చుక్కను కూడా తీసుకోలేరు. నీటిని అడ్డుకుంటున్నామంటూ మీరు బెదిరింపులకు దిగుతున్నారు. కానీ ఇలాంటి పని చేస్తే పాక్ మీకు ఎన్నటికీ మర్చిపోలేని విధంగా గుణపాఠం చెబుతుందని వార్నింగ్ ఇచ్చారు. అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇస్లామాబాద్లో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాని ఈ కామెంట్స్ చేశారు. సింధు నదీ జలాల పంపిణీ ఒప్పందం పాక్కు జీవనాడి అని పాక్ ప్రధాని అన్నారు. ఈ విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. ఇటీవల పాక్ విదేశాంగ శాఖ.. ఒప్పందం అమలును కోరుతూ భారత్కు లేఖ రాసింది.

# పార్లమెంట్ సమావేశాలు ఎందకు?

బీహార్లో ఓట్ల సవరణలో జరిగిన అవతవకలు వేరు...పార్లమెంట్లో చర్చించాల్సిన అంశాలు వేరు. ఈ రెంటినీ ఒకే గాటన కట్టిన విపక్షాలు పార్లమెంట్ వర్షాకాల సమావేశాలను వృధా చేశాయి. సమస్యలపై చర్చించే అవకాశం ఉన్నా...ప్రభుత్వాన్ని నిలదీసే ప్రయత్నం చేయలేదు. కేవలం ఆందోళనతో తాము అనుకున్న లక్ష్యాన్ని చేరుకున్నారు. పార్లమెంట్ను స్తంభింపచేయడమే అతిపెద్ద గోల్ అన్నట్లుగా విపక్షాల తీరు కొనసాగింది. దీంతో జూలై 21న ప్రారంభమైన పార్లమెంట్ సమావేశాల్లో ఒక్కటే చర్చ జరిగింది. ఆపరేషన్ సిందూర్ తప్ప మరో అంశం చర్చకు రాలేదు. దీనికి విపక్షాలదే బాధ్యత. వీలైనన్ని ఎక్కువ సమస్యలు, ముఖ్యంగా ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను లేవనెత్తి చర్చించివుంటే బాగుండేది. ప్రతిపక్షాలు లేవనెత్తిన అంశాలపై చర్చ జరిపించడం కోసం అధికారంలో ఉన్నవారు ఎప్పుడూ ముందుకు రారు. అయితే వాయిదా తీర్మానాల రూపంలో వాటిని ప్రస్తావిస్తే కుదరదు. పార్లమెంట్ నిబంధనల మేరకు చర్చను కోరివుంటే బీహార్ ఓట్ల సవరణ అంశం కూడా చర్చకు వచ్చేది. కానీ విపక్షాలకు అలా చేయడం ఇష్టం లేదు. గందరగళం సృష్టిస్తేనే మంచిది. పార్లమెంటు సమావేశాలు ఒకప్పుడు అర్ధవంతమైన చర్చలు, వాదోపవాదాలతో ఎంతో ఆసక్తి కలిగించేవి. ప్రధాన సమస్యలపై చర్చకు ప్రభుత్వాలు కూడా అనుమతించేవి. అయితే ఆనాటి నాకులు వేరు. వారు ఎంతో హుందాతనం కలిగిన వారు. కానీ ఇప్పుడు విపక్షాలకు సమస్యలపై చర్చ చేయడం కన్నా ప్రభుత్వం విమర్శలుచేశామా, పార్లమెంట్ నడవకుండా చేశామా లేదా అన్నదే ముఖ్యంగా కనిపిస్తోంది. అందుకే ఈ వర్షాకాల సమావేశాల్లో ఆపరేషన్ సిందూర్పై తప్ప ఏ అంశంపైనా చర్చ జరగకుండా పోయింది. 'ఆపరేషన్ సిందూర్' తర్వాత పార్లమెంటులో ప్రభుత్వం ఏదైనా జవాబు చెబుతుందా అని ప్రతిపక్షాలతో పాటు ప్రజలు కూడా ఆశించారు. కానీ రెండు రోజుల సుదీర్ఘ చర్చ, ప్రధానమంత్రి నరేంద్రమోదీ సుదీర్ఘ ప్రసంగం తర్వాత కూడా అనేక ప్రశ్నలకు జవాబులు లభించకుండా మిగిలిపోయాయి. ముఖ్యంగా పహల్గామ్ సంఘటనకు దారి తీసిన భద్రతా వైఫల్యం నుంచి ఆపరేషన్ సిందూర్ కేవలం 88 గంటల్లోనే ముగించిన తీరుపై ప్రజల్లో అనుమానాలు ఉన్నాయి. పాక్కు బుద్ధి చెప్పే అవకాశం వచ్చినా కాల్పుల విరమణకు అంగీకరించడం జరిగింది. ఇకపోతే ఈ ఆపరేషన్ తరవాత పాక్ పట్ల అమెరికా స్నేహంగా వ్యవహరించడం చూస్తున్నాం. సంఘటనకు కారకులైన ఉగ్రవాదుల ఆచూకీ, విదేశాంగ విధానం గురించి ప్రజల్లోను, ప్రతిపక్షాల్లోనూ ఉన్న ప్రశ్నలకు సమాధానాలు రాలేదు. ఇకపోతే బిహార్లో ఎస్ఐఆర్ పేరిట జరుగుతున్న ఓటర్ల జాబితా సవరణ గురించి ప్రతిపక్షాలు తీవ్ర గందరగోళం సృష్టిస్తున్నప్పటికీ దానిపై మాట్లాడేందుకు ప్రభుత్వం సిద్ధంగా లేదు.ఎస్ఐఆర్పై గందరగోళం జరుగుతున్న సమయం లోనే ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ దేశంలో ఓట్ల చోరీ జరుగుతోందని ఆరోపించారు. గత పార్లమెంటు ఎన్నికల్లో కర్ణాటకలో ఒక అసెంబ్లీ నియోజకవర్గంలోనే లక్షకు పైగా బోగస్ ఓట్ల పోలింగ్ జరిగిందని ఆయన సాక్ష్యాధారాలతో బయటపెట్టారు. దేశంలో ఎన్నికల కమిషన్ బీజేపీని గెలిపించేందుకు చేసే ప్రయత్నాల్లో భాగంగానే ఈ ఓట్ల చోరీ జరుగుతోందనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఎస్ఐఆర్ పైనే కాదు, ఓట్ల చోరీపై కూడా ఉభయ సభల్లో ప్రతిపక్షాలు వాయిదా తీర్మానాలు ప్రవేశపెట్టి చర్చను డిమాండ్ చేశారు. అయితే ఈ అంశాలపైచర్చకు పార్లమెంట్ రూల్స్ ప్రకారం అవకాశం ఉంది. కానీ విపక్షాలు దానిని ఉపయోగించు కోలేదు. పార్లమెంటులో చర్చించి ఎన్నికల సంస్కరణలపై ప్రతిపక్షాలతో కలిసి ఏకాభిప్రాయం తెచ్చేందుకు ప్రయత్నిస్తే బాగుండేది. ఒక్క బీహార్ గురించి కాకుండా మొత్తం ఎన్నికల సంస్కరణలపై చర్చించి ఉంటే విపక్షాలకు గౌరవం దక్కేది. దేశానికి ప్రయోజనం కలిగేది. దొంగ ఓట్లు లేకుండా పర్మినెంట్ ఓటర్ల
ముసాయిదా ఉండేలా చేయించుకునే అవకాశం ఉండేది.

# ఏపిపిటిడి నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**

ఎమ్మిగనూరు ఆగస్టు 13 బుధవారం డిపోప్రభుత్వపరంగా మరియు సంస్థపరంగా ఏపీఎస్ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోరుతూ ది. 12.08.2025 , 13.08.2025 రెండు రోజులు రాష్ట్రవ్యాప్తంగా అన్ని డిపోలు/ యూనిట్లలో NMUA ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు డిపోలో బుధవారం రోజు రెండవ రోజు ధర్నా కార్యక్రమం నిర్వహించారు.ఇంకా ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచార కార్యదర్శి టి.సి. వెంకటేశ్వర్రు, మహిళా నాయకులు, డిపో అధ్యక్షులు శ్రీ ఎస్. ఎం. రఫీక్, డిపో కార్యదర్శి శ్రీ ముస్తాక్ అహ్మద్ గారు, గ్యారేజ్ అధ్యక్షులు శ్రీ శ్రీనివాసులు గారు, గ్యారేజ్ కార్యదర్శి శ్రీ కె.వి.బాస్కేర్ సీనియర్ నాయకులు, అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఈ క్రింది సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేయడం జరిగింది.





**డిమాండ్స్**

తక్షణమే PRC కమిషన్ ను ఏర్పాటు చేయాలి APPTD NMU A

వేతన సవరణ అయిపోయి ఇప్పటికే రెండు సంవత్సరాలు పూర్తయినందున వెంటనే I.R ప్రకటించాలి APPTD NMU A గవర్నర్ పేట -2 డిపో కు చెందిన 4.15 ఎకరాల స్థలాన్ని లులు సంస్థకు బదలాయిస్తూ ప్రభుత్వం ఇచ్చిన GO
ను ఉపసంహరించుకోవాలిAPPTDN-MUA*

%విశాఖ స్టీల్ ప్లాంట్ డిపో తరలించడమును ఆపాలి.%ఞూౠణ చీవీఖ¬ాలి

% పెండింగ్ లో ఉన్న నాలుగు %ణూ% లను తక్షణమే చెల్లించాలి %ఞూౠణచీవీఖూ

% రిటైర్ అయిన ఉద్యోగులకు గ్రాట్యుటీ మరియు టెర్మినల్ ఎన్ క్యాష్మెంట్ మొదలైన చెల్లింపులు తక్షణమే చేయాలి APPTD NMUA

. సుమారు 8 వేల ఖాళీలను డైరెక్ట్ రిక్రూట్మెంట్ ద్వారా భర్తీ చేయాలి APPTD NMUA గత నాలుగు సంవత్సరాలుగా ఆగిపోయిన ప్రమోషన్స్ వెంటనే ఇవ్వాలి... APPTD NMUA గ్యారేజీ ఉద్యోగుల అపరిష్కృత సమస్యలను వెంటనే పరిష్కరించాలి APPTD NMUA మహిళా ఉద్యోగులకు ప్రభుత్వ జీవో ప్రకారం పిల్లల సంరక్షణ సెలవు మంజూరు చేయాలి ...APPTD NMUA నానాపరేషన్ఉద్యోగుల పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి APPTD NMUA ఉద్యోగులకు అనారోగ్య సెలవులకు పూర్తి జీతం చెల్లించాలి APPTD NMUA E.H.S స్థానంలో పాత వైద్య విధానాన్ని పునరుద్ధరి ంచాలి..APPTD NMUA

ఎలక్ట్రిక్ బస్సులను స్వయంగా ప్రభుత్వం ద్వారా లేదా సంస్థ ద్వారా కొనుగోలు చేయాలి.. APPTD NMUA ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు సంస్థపరంగా వేతనాలు చెల్లించాలి

గత 6నెలలు నుంచి పెండింగ్లో ఉన్న మన మెమరాండంలోని సమస్యలపై చర్చించి పరిష్కరించాలి

ఏపీఎస్ఆర్టీసీ లో ఎక్కడ పనిచేస్తున్న ఉద్యోగులు అక్కడే క్యాడర్ స్ట్రెంగ్థ్ లో ఉండేవిధంగా అమలు చేయాలి ...APPTD NMUA

తీవ్రమైన అనారోగ్య కారణాలతో బాధపడుతున్న ఉద్యోగులకు ఓడీలను కేటాయించాలి ...APPTD NMUA ఉద్యోగుల అవసరాన్ని బట్టి EOL లో మంజూరు చేయాలి..APPTD NMUA పార దర్శకమైన ట్రాన్స్ఫర్ పాలసీని అమలు చేయాలి..

APPTD NMUA ఆఫీసు సిబ్బంది దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలి APPTD NMUA

రిటైర్ ఉద్యోగుల దంపతులకు సూపర్ లగ్జరీ బస్సులో ప్రయాణాలను అనుమతించాలి. APPTD NMUA %ఇట్లు డిపో అధ్యక్ష కార్యదర్శులు

APPTD NMUA ఎమ్మిగనూరు డిపో

# విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపైన విద్యుత్ అధికారులతో అలాగే Cs పరిష్కారం చేయాలని డిమాండ్

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



ఎమ్మిగనూరు ఆగస్టు 13 బుధవారం విద్యుత్ కాంట్రాక్టర్ పై విజయనందుకు సీఎం నారా చంద్రబాబు నాయుడు గారికి లోకేష్ బాబు గారికి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గారికి విద్యుత్ శాఖ మంత్రులు గొట్టిపాటి రవికుమార్ గారికి అందరకు రాష్ట్రవ్యాప్తంగా ఉండే విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులు రిప్రజెంటేషన్ మెయిల్ చేయడం జరిగింది ఇప్పటికైనా అధికారులు స్పందించి మా సమస్యల పరిష్కరించాలని తెలియజేస్తున్నాము ఈ కార్యక్రమంలో యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (CITU)కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి k. భీమేష్ చౌదరి, ఎమ్మిగనూర్ డివిజన్ అధ్యక్షులు పి ప్రవీణ్ కుమార్ ఆర్గనైజేషన్ సెక్రటరీ యూనిస్ భాష కోసిగి సబ్ డివిజన్ నాయకులు మిన్నప్ప నరసన్న మొదలైన వారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# ఎస్వీయూ స్టేడియం ను పరిశీలించిన కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి, ఆగస్టు 13.**



స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించేందుకు బుధవారం మధ్యాహ్నం నగరపాలక సంస్థ, తుడా, రెవెన్యూ, పోలీసు అధికారులతో కలసి ఎస్వీయూ స్టేడియం ను నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య పరిశీలించారు. వర్షాల నేపథ్యంలో వర్షపునీటితో పోలీసు పెరేడ్ గ్రౌండ్ చిత్తడిగా మారడంతో ఎస్వీయూ స్టేడియం లో వేడుకలు నిర్వహించేందుకు అధికారులతో కలసి పరిశీలించారు. ముఖ్య అతిథులు, అధికారులు, అవార్డు గ్రహీతలు, స్వాతంత్ర సమరయోధులు, వారి కుటుంబ సభ్యులు కూర్చునేందుకు ప్రత్యేకంగా గ్యాలరీ లు ఏర్పాటు కు, అలాగే స్వాతంత్ర దినోత్సవ వేడుకలను వీక్షించేందుకు వచ్చే వారు కూర్చునేందుకు గ్యాలరీ లను ఏర్పాటు చేసేందుకు పరిశీలన చేశారు. ప్రజల సందర్శనార్థం ఎగ్జిబిషన్ స్టాల్స్ ఎక్కడ ఏర్పాటు చేయాలని అంశాలపైన అధికారులతో చర్చించారు. కమిషనర్ వెంట డిఆర్వో నరసింహులు, తుడా ఈ.ఈ. రవీంద్ర, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డి.ఈ. మహేష్, తదితరులు ఉన్నారు.

# రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం: ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి

**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్ ఆగస్టు 13**



కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమానికి కట్టుబడి ఉందని కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, కెడిసిసి బ్యాంక్ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. బుధవారం సి.బెళగల్ మండలంలోని అన్నదాత సుఖీభవ పథకం ద్వారా అర్హులైన రైతులందరికీ 7000 రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేసినందుకు సంఘీభావంగా మండల కన్వీనర్ బి.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ట్రాక్టర్ల ర్యాలీ నిర్వహించారు. సి.బెళగల్ గ్రామానికి చేరుకున్న విష్ణువర్ధన్ రెడ్డి, బొగ్గుల దస్తగిరికి తెలుగుదేశం నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం కస్తూర్బా గాంధీ పాఠశాల నుండి బస్టాండ్ వరకు ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి స్వయంగా ట్రాక్టర్ నడిపి రైతులను, తెలుగుదేశ కార్యకర్తలను ఉత్సాహపరిచారు. అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి, సి.బెళగల్ మాజీ సర్పంచ్ రాఘవరెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకం రైతుల ఖాతాల్లో ఏడు వేల రూపాయలను జమ చేసిన సందర్భంగా దాదాపుగా 100 ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురుస్తున్నాయని, రాష్ట్రంలో దాదాపుగా 90 శాతం జలాశయాలు పూర్తి నీటిమట్టానికి చేరుకున్నాయని తెలిపారు. కూటమి ప్రభుత్వం రైతాంగ ప్రభుత్వమని, రైతులకు సంక్షేమానికి కట్టుబడి ఉంటామని తెలిపారు. అలాగే సి.బెళగల్ గ్రామంలోని ప్రధాన రహదారి కొరకు నిధులు మంజూరయాయని, అతి త్వరలో శాశ్వత రహదారి నిర్మిస్తామని తెలిపారు. అనంతరం కేడీసీసీ బ్యాంకు చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వ హాయంలో అధోగతి పాలైన రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన అనుభవంతోనే పునర్నిర్మిస్తున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వ హాయంలోనే ప్రతి రైతుకు చేయూతనందించడానికి అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ ద్వారా అర్హులైన ప్రతి రైతుకు 7,000 రూపాయలను అందించిందని తెలిపారు. మెగా డీఎస్సీ నిర్వహించి నిరుద్యోగులకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్నామని తెలిపారు. ఆగస్టు 15న శ్రీ శక్తి పథకం ద్వారా రాష్ట్రంలోని మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తున్నామని తెలిపారు. గత ఏడాదిలో తీవ్రంగా నష్టపోయిన మిర్చి, పొగాకు రైతులను ఆదుకున్నామని తెలిపారు. మండలంలోని సి.బెళగల్, బ్రాహ్మణ దొడ్డి, పలుకుదొడ్డి చెరువులు నింపి రైతుల కష్టాలు తీరుస్తామని తెలిపారు. రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉన్నతల్లికి వందనం ద్వారా కుటుంబంలో ఎంతమంది చదువుతుంటే అంతమంది పిల్లలకు 13 వేల రూపాయలను తల్లుల ఖాతాలో జమ చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నామని తెలిపారు. అలాగే సి.బెళగల్ మండలంలో ప్రధాన రహదారులన్నీ పునర్నిర్మించడానికి త్వరలోనే టెండర్లు పిలుస్తామని తెలిపారు. కోడుమూరు నియోజకవర్గంలో త్రాగునీటి, సాగునీరు కష్టాలను శాశ్వతంగా తీరుస్తామని తెలిపారు. రాజకీయాల్లో ప్రజల సహకారం

ఉన్నంతవరకు నావంతు సహాయం ప్రతి ఒక్కరికి అందిస్తానని హామీ ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ గ్రామాల అభివృద్ధికి, రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు చంద్రశేఖర్, బుర్ర వెంకటేశ్వర్ల నాయుడు, సురేష్, సింగిల్ విండో అధ్యక్షుడు

చిన్న తిమ్మప్ప, తెలుగు యువత అధ్యక్షుడు హరికృష్ణ, సింగిల్ విండో డైరెక్టర్ ఆర్.పౌలు, ఎంపిటిసి ఈరన్న గౌడ్, తెలుగుదేశం నాయకులు పోలకల అమర్నాథ్, ధనుంజయ, భీమన్న, సూర్యచంద్ర, ఇనగండ్ల తిమ్మప్ప, వెంకటేశ్వర రెడ్డి, భారీ సంఖ్యలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

# టీటీడీకి రూ.కోటి విరాళం

**తిరుమల,ఉత్తేజిత ప్రతినిధి, ఆగస్టు 13**



బెంగుళూరుకు చెందిన శ్రీ కల్యాణ్ రామన్ కృష్ణమూర్తి అనే భక్తుడు బుధవారం టీటీడీ శ్రీవేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టు రూ.కోటి విరాళంగా అందించారు.ఈ మేరకు తిరుమలలోని టీటీడీ అదనపు ఈవో క్యాంపు కార్యాలయంలో అదనపు ఈవో శ్రీ సి.హెచ్.వెంకయ్య చౌదరికి విరాళం డీడీని అందజేశారు.

# ఆగష్టు 19 - 21 తేదీల్లో అమరావతిలోని ఎస్వీ ఆలయంలో పవిత్రోత్సవాలు

**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి, ఆగస్టు 13.**



అమరావతిలోని శ్రీ వేంకటేశ్వర ఆలయంలో ఆగష్టు 19 - 21వ తేదీ వరకు పవిత్రోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు టిటిడి ఏర్పాట్లు చేపట్టింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని మహా నగరం అమరావతి ( వేంకటపాలెం)లో టిటిడిచే నిర్మింపబడి, కొలువుతీరి వేంచేసియున్న శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయం నుందు ప్రప్రథమంగా లోక కల్యాణార్థం, సర్వలోకహితార్థం శ్రీ వేఖానస భగవచ్ఛాస్త్రరీత్యా పవిత్రోత్సవాలను వైభవంగా నిర్వహించనున్నారు.ఆగష్టు 18వ తేదీ సాయంత్రం పవిత్రోత్సవాలకు అంకురార్పణం జరుగనుంది. ఉదయం విశ్వక్సేనారాధన, పుణ్యాహవాచనం, ఆచార్య ఋత్విక్ వరణము, సేనాధిపతి ఉత్సవం, మృతస్సంగ్రహణం నిర్వహిస్తారు.ఆగష్టు 19న ఉదయం పంచగవ్యారాధన, అకల్మష హోమం, వాస్తు పూజ, వాస్తు హోమం, స్నపన తిరుమంజనం, సాయంత్రం యాగశాల వైదిక కార్యక్రమాలు, పవిత్ర ప్రతిష్ట అధివాసం, సర్వదైవత్య హోమం చేపడుతారు.ఆగష్టు 20న ఉదయం పుణ్యాహవాచనం, కుంభ ఆరాధన, ప్రధాన హోమములు, స్నపన తిరుమంజనం, పవిత్రాభిమంత్రణ, పవిత్ర సమర్పణము, సాయంత్రం యాగశాల వైదిక కార్యక్రమాలు, మహా శాంతి హోమం, తిరువీధి ఉత్సవం నిర్వహిస్తారు.ఆగష్టు 21వ తేదీన ఉదయం పుణ్యాహవచనం, యాగశాల వైదిక కార్యక్రమములు, స్నపన తిరుమంజనం, సాయంత్రం యాగశాల వైదిక కార్యక్రమాలు, పూర్ణాహుతి, కుంభ ప్రదక్షిణ, కుంభ సమర్పణం, విశేష ఆరాధన, ఆచార్య, ఆగమ సలహాదారు, ఋత్విక్కులకు బహుమానం, యాజమాన ఆశీర్వాచనం చేపడుతారు.


# రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం: ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి






**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్ ఆగస్టు 13**

కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమానికి కట్టుబడి ఉందని కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, కెడిసిసి బ్యాంక్ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. బుధవారం సి.బెళగల్ మండలంలోని అన్నదాత సుఖీభవ పథకం ద్వారా అర్హులైన రైతులందరికీ 7000 రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేసినందుకు సంఘీభావంగా మండల కన్వీనర్ బి.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ట్రాక్టర్ల ర్యాలీ నిర్వహించారు. సి.బెళగల్ గ్రామానికి చేరుకున్న విష్ణువర్ధన్ రెడ్డి, బొగ్గుల దస్తగిరికి తెలుగుదేశం నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం కస్తూర్బా గాంధీ పాఠశాల నుండి బస్టాండ్ వరకు ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి స్వయంగా ట్రాక్టర్ నడిపి రైతులను, తెలుగుదేశ కార్యకర్తలను ఉత్సాహపరిచారు. అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి, సి.బెళగల్ మాజీ సర్పంచ్ రాఘవరెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకం రైతుల ఖాతాల్లో ఏడు వేల రూపాయలను జమ చేసిన సందర్భంగా దాదాపుగా 100 ట్రాక్టర్లతో ర్యాలీ నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురుస్తున్నాయని, రాష్ట్రంలో దాదాపుగా 90 శాతం జలాశయాలు పూర్తి నీటిమట్టానికి చేరుకున్నాయని తెలిపారు. కూటమి ప్రభుత్వం రైతాంగ ప్రభుత్వమని, రైతులకు సంక్షేమానికి కట్టుబడి ఉంటామని తెలిపారు. అలాగే సి.బెళగల్ గ్రామంలోని ప్రధాన రహదారి కొరకు నిధులు మంజూరయాయని, అతి త్వరలో శాశ్వత రహదారి నిర్మిస్తామని తెలిపారు. అనంతరం కేడీసీసీ బ్యాంకు చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వ హాయంలో అధోగతి పాలైన రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన అనుభవంతోనే పునర్నిర్మిస్తున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వ హాయంలోనే ప్రతి రైతుకు చేయూతనందించడానికి అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ ద్వారా అర్హులైన ప్రతి రైతుకు 7,000 రూపాయలను అందించిందని తెలిపారు. మెగా డీఎస్సీ నిర్వహించి నిరుద్యోగులకు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటున్నామని తెలిపారు. ఆగస్టు 15న శ్రీ శక్తి పథకం ద్వారా రాష్ట్రంలోని మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తున్నామని తెలిపారు. గత ఏడాదిలో తీవ్రంగా నష్టపోయిన మిర్చి, పొగాకు రైతులను ఆదుకున్నామని తెలిపారు. మండలంలోని సి.బెళగల్, బ్రాహ్మణ దొడ్డి, పలుకుదొడ్డి చెరువులు నింపి రైతుల కష్టాలు తీరుస్తామని తెలిపారు. రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉన్నతల్లికి వందనం ద్వారా కుటుంబంలో ఎంతమంది చదువుతుంటే అంతమంది పిల్లలకు 13 వేల రూపాయలను తల్లుల ఖాతాలో జమ చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నామని తెలిపారు. అలాగే సి.బెళగల్ మండలంలో ప్రధాన రహదారులన్నీ పునర్నిర్మించడానికి త్వరలోనే టెండర్లు పిలుస్తామని తెలిపారు. కోడుమూరు నియోజకవర్గంలో త్రాగునీటి, సాగునీరు కష్టాలను శాశ్వతంగా తీరుస్తామని తెలిపారు. రాజకీయాల్లో ప్రజల సహకారం ఉన్నంతవరకు నావంతు సహాయం ప్రతి ఒక్కరికి అందిస్తానని హామీ ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ గ్రామాల అభివృద్ధికి, రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు చంద్రశేఖర్, బుర్ర వెంకటేశ్వర్ల నాయుడు, సురేష్, సింగిల్ విండో అధ్యక్షుడు చిన్న తిమ్మప్ప, తెలుగు యువత అధ్యక్షుడు హరికృష్ణ, సింగిల్ విండో డైరెక్టర్ ఆర్.పౌలు, ఎంపిటిసి ఈరన్న గౌడ్, తెలుగుదేశం నాయకులు పోలకల అమర్నాథ్, ధనుంజయ, భీమన్న, సూర్యచంద్ర, ఇనగండ్ల తిమ్మప్ప, వెంకటేశ్వర రెడ్డి, భారీ సంఖ్యలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.


# అర్హులైన రైతులు అన్నదాత సుఖీభవ పథకానికి దరఖాస్తు చేసుకోండి

**సి.బెలగల్ ఉత్తేజిత న్యూస్ ఆగస్టు 13**




అన్నదాత సుఖీభవ పథకానికి అర్హులై ఉండి రైతుల ఖాతాల్లో డబ్బులు జమాకానీ రైతులు తమ గ్రామంలోని రైతు సేవా కేంద్రం నందు గ్రీవెన్స్ రూపంలో దరఖాస్తు చేసుకోవాలని సి.బెళగల్ మండల వ్యవసాయ అధికారి జి మల్లేష్ కుమార్ తెలిపారు. బుధవారం సి.బెళగల్ మండలం బురాన్ దొడ్డి రైతు సేవా కేంద్రం ముందు పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లేష్ కుమార్ మాట్లాడుతూ అన్నదాత సుఖీభవ పథకానికి అర్హులై ఉండి ఇంకా రైతుల ఖాతాలో డబ్బులు జమ కాని రైతులు తమ గ్రామంలోని రైతు సేవ కేంద్రం నందు గ్రీవెన్స్ రూపంలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. సి.బెళగల్ మండలంలోని 267 మంది రైతులు ఎన్పీసీఐ ఇన్యాక్టివ్ కలిగి ఉన్నారని, వారందరూ సోమవారం నాటికి ఎన్పీసీఐ చేయించుకుంటే అన్నదాత సుఖీభవ సొమ్ము వారి ఖాతాలకు జమ అవుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ అధికారి ఒక ప్రకటనలో తెలియజేశారు. అనంతరం బురాన్ దొడ్డి గ్రామంలో క్షేత్రస్థాయిలో పత్తి పంటలను పరిశీలించారు. కార్యక్రమంలో హిమబిందు, వీఏలు సాయి తేజ గౌడ్, ఉమాదేవి, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

ఉత్తేజిత దినపత్రిక



# 10 రోజుల్లో 46 శాతం పెరిగిన స్టాక్.. 5 ఏళ్లలో లక్షకు రూ.17 లక్షలు!

రక్షణ రంగానికి చెందిన హైదరాబాద్ కంపెనీ స్టాక్ అదరగొట్టింది. కేవలం 10 సెషన్లలోనే ఏకంగా 46 శాతం లాభాలు అందించింది. అదే అపోలో మైక్రో సిస్టమ్స్. ఈ కంపెనీ స్టాక్ గత 5 సంతవ్సరాల్లో 1631 శాతానికిపైగా లాభాలతో లక్షను రూ.17 లక్షలకుపైగా చేసింది. ఈ స్టాక్ వివరాలు ఇప్పుడే తెలుసుకుందాం.

స్మాల్ క్యాప్ కేటగిరీకి చెందిన రక్షణ రంగంలో సేవలందించే ప్రముఖ కంపెనీ అపోలో మైక్రో సిస్టమ్స్ లిమిటెడ్ స్టాక్ అదరగొట్టింది. రూ.4 వేల కోట్ల మార్కెట్ క్యాప్ కలిగిన ఈ హైదరాబాద్ కంపెనీ స్టాక్ తమ ఇన్వెస్టర్లపై కాసులు కురిపిస్తోంది. ఇటీవలి సెషన్స్‌లో గమనిస్తే దూసుకెళ్తోంది. స్టాక్ మార్కెట్ ట్రేడింగ్‌లో గత 10 సెషన్లను గమనిస్తే ఈ స్టాక్ ఏకంగా 46 శాతం మేర లాభాలు ఇచ్చింది. షేరు ధర రూ.93 నుంచి రూ.135 పైకి చేరింది. అంతే కాదు గత ఐదేళ్లలో చూసుకుంటే తమ ఇన్వెస్టర్లకు మల్టీబ్యాగర్ రిటర్న్స్ అందించింది.

హైదరాబాద్ కేంద్రంగా రక్షణ రంగానికి సంబంధించిన పలు ఉత్పత్తులను తయారు చేస్తోంది అపోలో మైక్రో సిస్టమ్స్. ఇటీవలే డిఫెన్స్ రీసర్చ్ అండ్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ నుంచి రూ.6.14 కోట్లు విలువైన ఆర్డర్ దక్కించుకున్నట్లు ప్రకటించింది. అలాగే కొద్ది రోజుల క్రితమే ఈ ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రెండో త్రైమాసిక ఫలితాలను ప్రకటించింది. అందులో కొత్త ఆర్డర్ రూ.130.96 కోట్లు విలువైనవి పొందినట్లు తెలిపింది. ఈ గణాంకాలు పరిశీలిస్తే కంపెనీ ఆర్డర్ బుక్ మంచి స్థానంలో ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో ఈ స్టాక్ కొనుగోలు చేసేందుకు మదుపరులు మొగ్గు చూపుతున్నారు. దీంతో లాభాల్లో దూసుకెళ్తోంది.

అపోలో మైక్రో సిస్టమ్స్ హైదరాబాద్ కేంద్రంగా ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రో మెకానికల్, ఇంజినీరింగ్ డిజైన్, తయారీ, సరఫరా వంటి సేవలు అందిస్తోంది. డిఫెన్స్, స్పేస్, హోమ్ ల్యాండ్ సెక్యూరిటీ సెక్టార్లలో వివిధ ఉత్పత్తుల డిజైన్, తయారీ, హై పర్ఫామెన్స్ మిషన్, టై క్రిటికల్ సొల్యూషన్స్ అందిస్తోంది. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల, రక్షణ మంత్రిత్వ శాఖకు వివిధ ఉత్పత్తుల డిజైన్, డెవలప్మెంట్, సరఫరా చేస్తోంది.




ఈ ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో కంపెనీ రెవెన్యూ 84.38 శాతం పెరిగి రూ.161 కోట్లుగా నమోదు చేసింది. నెట్ ప్రాఫిట్ రూ.15.7 కోట్లుగా నమోదు చేసింది. అంతకు ముందు ఏడాది ఇది రూ.7 కోట్లుగానే ఉంది. స్టాక్ మార్కెట్‌లో చైనా కొత్త వైరస్ హెచ్ఎంపీవీ భయాలు నెలకొన్న వేళ సూచీలు నష్టాల్లో ట్రేడవుతున్నాయి. దీంతో అపోల్ మైక్రో సిస్టమ్స్ లిమిటెడ్‌లోనూ లాభాల స్వీకరణ కొనసాగుతోంది. అమ్మకాల ఒత్తిడితో ఇవాళ్టి ట్రేడింగ్ సెషన్‌లో ఈ వార్త రాసే సమయానికి 2.48 శాతం నష్టంతో రూ.132.28 వద్ద ట్రేడింగ్ అవుతోంది. ఈ స్టాక్ 52 వారాల గరిష్ఠ ధర రూ.147.55గా ఉండగా కనిష్ఠ ధర రూ.87.99 వద్ద ఉంది. ఈ స్టాక్ గత 5 సంవత్సరాల్లో 1631 శాతం పెరిగింది. అంటే లక్ష రూపాయలు పెట్టిన వారికి రూ.17.31 లక్షల పైన వస్తాయి.



## ఓలా ఎలక్ట్రిక్ కంపెనీకి షాక్..

# సెబీ స్ట్రాంగ్ వార్నింగ్..!

నిబంధనలు ఉల్లంఘించినట్లు పేర్కొంటూ ప్రముఖ ఎలక్ట్రిక్ స్కూటర్ల తయారీ కంపెనీ ఓలా ఎలక్ట్రిక్ సంస్థకి మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ వార్నింగ్ లెటర్ పంపించింది. ఈ క్రమంలో ఓలా కంపెనీ షేర్లు భారీగా పడిపోతున్నాయి. ఉదయం మార్కెట్లు ఆరంభమైన కొద్ది సమయానికి 5 శాతానికిపైగా నష్టపోయింది. ఎలక్ట్రిక్ వాహనాల తయారీ సంస్థ ఓలా ఎలక్ట్రిక్‌కు ఊహించని షాక్ తగిలింది. నిబంధనలు ఉల్లంఘించినట్లు పేర్కొంటూ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా వార్నింగ్ లెటర్ పంపించింది. నిబంధనలు ఉల్లంఘించినట్లు హెచ్చరిక లేఖ వచ్చిన ట్లు వార్తలు బయటకు రావడంతో ఓలా కంపెనీ షేర్లు భారీగా పడిపోతున్నాయి. ఒక దశలో 5 శాతం మేర క్షీణించాయి. మధ్యాహ్నానికి కాస్త కోలుకుని రూ. 77 వద్ద ట్రేడింగ్ అవుతున్నాయి. వార్నింగ్ లెటర్ వివరాలు తెలుసుకుందాం.

సాధారణంగా ఏ కంపెనీ అయిన అన్ని ప్రణాళికల వివరాలను ముందుగానే ఎక్స్ఛేంజీలకు తెలియజేయాల్సి ఉంటుంది. కానీ ఓలా ఎలక్ట్రిక్ మొబిలిటీ సీఈఓ భవీశ్ అగర్వాల్ తన రిటైల్ స్టోర్ల సామర్థ్యాన్ని 4 రెట్లు పెంచుతున్నట్లు సోషల్ మీడియా ఎక్స్ వేదికగా ముందుగానే వెల్లడించారు. తమ కస్టమర్లకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రస్తుతం 800 ఉన్న స్టోర్ల సంఖ్యను 4000కు పెంచుతున్నట్లు తెలిపారు. ఒకేసారి 3200 స్టోర్లను తెరుస్తున్నట్లు 2024, డిసెంబర్ 2, ఉదయం 9.58 గంటల ప్రాంతంలో ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఆ తర్వాత స్టాక్ ఎక్స్ఛేంజీలకు మధ్యాహ్నం 1.36 గంటల నుంచి 1.41 గంటల సమయంలో అందించినట్లు సెబీ తెలిపింది.

మార్కెట్ రెగ్యులేటర్ నియమాల ప్రకారం స్టాక్ మార్కెట్‌లో లిస్టయిన సంస్థలకు సంబంధించిన అన్ని కార్యక్రమాలు, ప్రణాళికలు ఇతర సమాచారాన్ని ఏ సందర్భాల్లోనైనా బహిర్గతం చేసే ముందే స్టాక్ ఎక్స్ఛేంజీలకు తెలపాల్సి ఉంటుంది. కానీ ఓలా మాత్రం స్టోర్ల ఓపెనింగ్ సమాచారాన్ని మొదట బహిర్గతం చేసి ఆ తర్వాత ఎక్స్ఛేంజీలకు తెలిపిందని సెబీ వార్నింగ్ లెటర్‌లో పేర్కొంది. రెగ్యులేటర్ నిబంధనలు పాటించడంలో ఓలా విఫలమైందని పేర్కొంది. నిబంధనలు ఉల్లంఘనల్ని తీవ్రంగా పరిగణనించి హెచ్చరిక లేఖ జారీ చేసినట్లు తెలిపింది. భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా చూసుకోవాలని హెచ్చరించింది. సెబీ లేఖపై స్పందించిన ఓలా.. హెచ్చరికల కారణంగా ఆర్థికపరమైన చిక్కులేమీ ఉండవని తెలిపింది. ఈ వివరణతో షేర్లు కోలుకున్నాయని చెప్పవచ్చు.

ఓలా షేరు ధర..

మధ్యాహ్నం 2 గంటల సమయంలో 1.34 శాతం నష్టంతో రూ.78.10 వద్ద ట్రేడింగ్ అవుతోంది. ఒక దశలో ఇంట్రాడే కనిష్ఠ స్థాయి రూ. 75.16 స్థాయికి పడిపోయింది. ఆ తర్వాత ఓలా ప్రకటనతో కాస్త కోలుకుంది. ఓలా ఆల్ టైమ్ హై స్థాయి రూ. 157 వద్ద ఉండగా.. ఆల్ టైం కనిష్ఠ స్థాయి రూ. 66.66 వద్ద ఉంది.

# రిబేట్ ఫామ్స్ అప్డేట్ చేసిన ఐటీ శాఖ..

ఆదాయపు పన్ను శాఖ కీలక ప్రకటన చేసింది. సెక్షన్ 87ఏ ట్యాక్స్ రిబేట్ క్లెయిమ్ చేసుకునేందుకు అవకాశం కల్పిస్తూ ఐటీఆర్ ఫామ్స్ అప్డేట్ చేసినట్లు తెలిపింది. దీని ద్వారా రూ.25 వేల వరకు ట్యాక్స్ రిబేట్ క్లెయిమ్ చేసుకునే అవకాశం లభించినట్లయింది. ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 87ఏ కింద ట్యాక్స్ రిబేట్ పొందేందుకు అర్హత ఉన్న ట్యాక్స్ పేయర్లకు శుభవార్త అందించింది ఇన్‌కమ్ ట్యాక్స్ విభాగం. ఎవరైతే జులై 5, 2024 తర్వాత ట్యాక్ రిబేట్ క్లెయిమ్ చేసుకునేందుకు అవకాశం కోల్పోయారో వారికి మరో అవకాశం లభించింది. బాంబే హైకోర్టు ఆదేశాల మేరకు కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు సీబీటీడీ కీలక నిర్ణయం తీసుకుంది. సెక్షన్ 87ఏ కింద ట్యాక్స్ రిబేట్ క్లెయిమ్ చేసుకునేందుకు జనవరి 15, 2025 వరకు అవకాశం ఇచ్చింది. ఇప్పుడు ఐటీఆర్ ఫామ్స్ 2, 3లో అప్డేట్ చేసిన ఎక్సెల్ యుటిలిటీలను అందుబాటులోకి తీసుకొచ్చింది. దీని ద్వారా ఆర్థిక సంవత్సరం 2023-24కు సంబంధించిన సెక్షన్ 87ఏ రిబేట్ కోసం క్లెయిమ్ చేసుకోవచ్చు. అలాగే యుటిలిటీలు సైతం త్వరలోనే అందుబాటులోకి వస్తాయని తెలిపింది. ఈ




మేరకు సోమవారమే ఓ ప్రకటన జారీ చేసింది. కొత్త సదుపాయం ప్రకారం ఐటీఆర్ ఎక్సెస్ యుటిలిటీలో మాన్యువల్‌గా ట్యాక్స్ రిబేట్ కాలమ్ ఎడిట్ చేసుకోవచ్చు. ఆ తర్వాత ట్యాక్స్ రిబేట్ క్లెయిమ్ చేసినట్లు వాలిడేట్ చేయాల్సి ఉంటుంది. ఒక వేళ మీరు ట్యాక్స్ రిబేట్ కాలమ్ ఖాళీగా వదిలేస్తే ఎలాంటి రిబేట్ రాదని గుర్తుంచుకోవాలి. అలాగే పూర్తి వివరాలు తెలుసుకుని అప్డేట్ చేయాలని పన్ను నిపుణులు సూచిస్తున్నారు. అర్హత కలిగిన ట్యాక్స్ పేయర్లందరూ సెక్షన్ 87ఏ కింద రిబేట్ క్లెయిమ్ చేసుకోవచ్చు. వారు బిలెటెడ్ ఐటీఆర్ లేదా రివైజ్డ్ ఐటీఆర్ దాఖలు చేయాల్సి ఉంటుంది. ఆన్‌లైన్ ఇ-ఫైలింగ్ ఐటీఆర్ పోర్టల్ ద్వారా ఫైల్ చేసిన ఐటీఆర్‌ని ప్రాసెస్ చేసేందుకు ఆధారిత యుటిలిటీ అనేది బ్యాకెండ్‌లో సాయం చేస్తుందని పన్ను నిపుణులు చెబుతున్నారు. స్వల్ప కాలిక మూలధన లాభాలు వంటి ప్రత్యేక ఆదాయం ఉన్నట్లయితే సెక్షన్ 87ఏ పన్ను రాయితీని క్లెయిమ్ చేసేందుకు ఎక్సెస్ ఐటీఆర్ యుటిలిటీలో రిబేట్ కాలమ్‌ను మాన్యువల్‌గా సవరించడం మాత్రమే పరిష్కారంగా సూచిస్తున్నారు. ఇన్‌కమ్ ట్యాక్స్ విభాగం జనవరి 7వ తేదీన ఐటీఆర్ ఫామ్స్ ఐటీఆర్-2, ఐటీఆర్-3 అప్డేట్ చేసినట్లు తెలిపింది. అయితే హెచ్‌టీఎంఎల్ యుటిలిటీ అందుబాటులోకి రాకపోవడంతో సెక్షన్ 87ఏ కింద రిబేట్ క్లెయిమ్ చేసుకునేందుకు ఇంకా అనుమతి ఒచడం లేదని పలువురు ట్యాక్స్ పేయర్లు ఫిర్యాదులు చేస్తున్నారు. ట్యాక్స్ రిబేట్ క్లెయిమ్ చేసుకునేందుకు జనవరి 15, 2025 వరకే అవకాశం ఉంది. ఇప్పటికే వారం గడిచి పోయిన క్రమంలో మళ్లీ ఆందోళన నెలకొంది. హెచ్‌టీఎంఎల్ యుటిలిటీ అందుబాటులోకి తీసుకురాకపోవడంపై పలువురు అసహనం వ్యక్తం చేస్తున్నారు. గడువు పెంచినా సరైన సదుపాయాలు అందుబాటులోకి తేలేదని పేర్కొంటున్నారు.

## 50 వేలు గ్యారెంటీ రిటర్న్స్!

ఎల్ఐసీ జీవన్ ఉత్సవ్ ప్లాన్ కొనుగోలు చేసేందుకు వయసు 90 రోజుల నుంచి గరిష్ఠంగా 65 ఏళ్లుగా ఉంది. కనీస బేసిక్ సమ్ అష్యూర్డ్ రూ.5 లక్షలుగా ఉంటుంది. అంటే మీరు చెల్లించే ప్రీమియం మెచ్యూరిటీ సమయానికి రూ.5 లక్షలు నిండాల్సి ఉంటుంది. జీవన్ ఉత్సవ్ పాలసీ ప్రీమియమ్ కాల వ్యవధి 5-16 ఏళ్ల మధ్య ఉంటుంది. తమకు అనువైన టర్మ్ ఎంచుకోవచ్చు. ఈ పాలసీ కొనుగోలు చేసిన తర్వాతా నిర్దేశిత సమయం నుంచి ప్రతి సంవత్సరం పెట్టుబడిలో 10 శాతం చొప్పున పాలసీదారుడికి జీవితాంతం అందిస్తారు. పాలసీదారుడు 100 ఏళ్లు జీవించి ఉంటే అప్పటి వరకూ డబ్బులు వస్తూనే ఉంటాయి.

ప్రీమియం టర్మ్ 5 ఏళ్లు ముగిసిన తర్వాత మరో 5 సంవత్సరాలు డిఫెర్డ్ పీరియడ్ ఉంటుంది. అంటే 5 ఏళ్లు వేచి ఉండాలి. ఆ తర్వాత ఏడాది అంటే 11వ సంవత్సరం నుంచి ప్రతి సంవత్సరం సమ్ అష్యూర్డ్ నుంచి 10 శాతం మీకు చెల్లిస్తారు. అంటే రూ.5 లక్షల పాలసీ తీసుకున్నారు కాబట్టి అందులో 10 శాతం అంటే రూ.50 వేలు వస్తాయి. పాలసీదారుడు జీవించి ఉన్నంత కాలం గ్యారెంటీ రిటర్న్స్ ఉంటాయి.

# ట్రూడో రాజీనామాతో కెనడాకు కొత్త ప్రధాని..

నాలుగు రోజుల క్రితమే కెనడా ప్రధాన మంత్రి పదవకి.. జస్టిన్ ట్రూడో పదవికి రాజీనామా చేశారు. ప్రధాని పదవితో పాటు లిబరల్ పార్టీ అధ్యక్ష పదవి నుంచి కూడా తప్పుకున్నాడు. దీంతో ఆ దేశానికి కొత్త ప్రధాన మంత్రి రాబోతున్నాడు. ముఖ్యంగా మార్చి 9వ తేదీన లిబరల్ పార్టీ అధ్యక్షుడిని ఎన్నుకుంటామని ఆ పార్టీ ప్రకటించింది. దీంతో ఆ అధ్యక్ష పదవిలోకి వచ్చే వ్యక్తే.. ఆ దేశ నూతన ప్రధాని అవుతాడని అంతా అనుకుంటున్నారు.

జనవరి 6వ తేదీన కెనడా ప్రధాన మంత్రి తన పదవి నుంచి తప్పుకుంటున్నట్లు ప్రకటించి అందరికీ షాక్ ఇచ్చారు. అలాగే లిబరల్ పార్టీ అధ్యక్ష పదవీ బాధ్యతల నుంచి కూడా వైదొలుగుతున్నట్లు వివరించారు. అయితే ఈ స్థానాల్లోకి మళ్లీ ఎవరు వస్తారనే ఆసక్తి అందరిలోనూ నెలకొంది. ఈక్రమంలోనే తాజాగా లిబరల్ పార్టీ కీలక ప్రకటన చేసింది. తమ పార్టీ అధ్యక్షుడిని మార్చి 9వ తేదీన ఎన్నుకుంటామని ప్రకటించింది. అయితే ఆ పార్టీ అధ్యక్ష పదవిలోకి రాబోయే వ్యక్తే ఆ దేశ ప్రధాని కూడా అవుతాడని అంతా భావిస్తున్నారు. ఆ పూర్తి వివరాలు ఏంటో మనం ఇప్పుడు తెలుసుకుందాం.

2015లో జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిన కెనడా ప్రధాన మంత్రి బాధ్యతలను చేజిక్కుంటున్నారు జస్టిన్ ట్రూడో. అయితే ఈమధ్య కాలంలో సొంత పార్టీ ఎంపీల నుంచి ఆయనపై

**ఓవైపు సొంత పార్టీ నేతలే పదవి నుంచి దిగిపోవాలని డిమాండ్ చేయడం, మరోవైపు ఇతత దేశాల నేతలు ఇబ్బంది పెట్టడంతో.. తీవ్ర ఒత్తిడికి లోనయ్యారు జస్టిన్ ట్రూడో. ఈక్రమంలోనే తాను అధ్యక్ష పదవి నుంచి వైదొలగాలని డిసైడ్ అయ్యారు. జనవరి 6వ తేదీ రోజు తాను కెనడా ప్రధాని పదవితో పాటు, లిబరల్ పార్టీ అధ్యక్ష పదవికి రాజీనామా చేయాలనుకుంటున్న వివరించారు.**



తీవ్ర వ్యతిరేకత వచ్చింది. మరోవైపు అమెరికా నుంచి కూడా పెద్ద ఎత్తున ఒత్తిడి మొదలు అయింది. ఇటీవలే అమెరికా ఎన్నికల్లో విజయం సాధించిన ట్రంప్.. పదవీ బాధ్యతలు స్వీకరించకముందే కెనడాపై 25 శాతం సుంకాలు విధిస్తామని తెలిపారు. అలాగే వలసలు, అక్రమ రవాణా నిరోధించకపోతే కెనడాను తమ దేశ 51వ రాష్ట్రంలో చేర్చుకుంటామని ప్రకటించారు.

ఇలా ఓవైపు సొంత పార్టీ నేతలే పదవి నుంచి దిగిపోవాలని డిమాండ్ చేయడం, మరోవైపు ఇతత దేశాల నేతలు ఇబ్బంది పెట్టడంతో.. తీవ్ర ఒత్తిడికి లోనయ్యారు జస్టిన్ ట్రూడో. ఈక్రమంలోనే తాను అధ్యక్ష పదవి నుంచి వైదొలగాలని డిసైడ్ అయ్యారు. జనవరి 6వ తేదీ రోజు తాను కెనడా ప్రధాని పదవితో పాటు, లిబరల్ పార్టీ అధ్యక్ష పదవికి రాజీనామా చేయాలనుకుంటున్న వివరించారు. అలాగే కొత్త నేతను ఎన్నుకున్న తర్వాతే ఇదంతా జరుగుతందని చెప్పుకొచ్చారు. కొత్త ప్రధాని ఎంపిక ప్రక్రియను కొనసాగించేందుకు మార్చి 24వ తేదీ వరకు పార్లమెంటును వాయిదా వేస్తున్నట్లు జస్టిన్ ట్రూడో స్పష్టం చేశారు. ఇక అప్పటి నుంచి కెనడా తదుపరి ప్రధాని ఎవరనే దానిపై పెద్ద ఎత్తున ఆసక్తి నెలకొంది. మార్చి 9వ తేదీన పార్టీ అధ్యక్షుడు ఎవరో తేలుస్తామని పార్టీ చెప్పగా.. ప్రధాని కూడా ఆయనే అవుతాడని అంతా డిసైడ్ అయిపోయారు. ముఖ్యంగా ఈ పదవిని చేజిక్కుంచుకునేందుకు అనేక మందే లైన్లో ఉన్నారు. కానీ ఎక్కువగా ఈ ఐదుగురిలోనే అధ్యక్ష పదవి వరించే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. వారిలో భారత సంతతికి చెందిన ఎంపీలు అనితా ఆనంద్, జార్జ్ చాహల్, చంద్ర ఆర్యలతో పాటు క్రిస్టినీ ఫ్రీలాండ్, మార్క్ కార్నీ పేర్లు వినిపిస్తున్నాయి. చూడాలి మరి ఏం జరగనుంది అనేది.

# పిల్లల్ని కంటే 84 వేలిస్తాం..



పెళ్లైన ప్రతీ అమ్మాయి కోరుకునే మొదటి కోరిక తాను తల్లి కావాలని. ఎక్కడో కొందరు తప్పితే అందరూ అమ్మ అనే పిలుపు కోసం అందరూ వేచి చూస్తుంటారు. ఎన్ని ఆరోగ్య సమస్యలు వచ్చినా, ఎంత పెద్ద మొత్తంలో డబ్బులు ఖర్చు అయినా తల్లేయ్యేందుకు ప్రయత్నిస్తూనే ఉంటారు. కానీ తల్లి అయితే తామే ఆర్థిక సాయం చేస్తామంటూ రష్యా సర్కారు ముందుకు వచ్చింది. మొత్తంగా 84 వేల రూపాయల నగదు బహుమతిని ఇస్తామని ప్రకటించింది. ఆ పూర్తి వివరాలు మీ కోసం. పెళ్లి చేసుకున్న ప్రతీ అమ్మాయి తాను తల్లి కావాలని ఎన్నెన్నో కళలు కంటుంది. ఏవైనా సమస్యలు ఉన్నా ఆస్పత్రుల చుట్టూ తిరిగుతూ.. లక్షల్లో డబ్బు ఖర్చు చేసి మరీ అమ్మా అనే పిలుపుకు దగ్గరవుతుంది. ఆరోగ్య సమస్యలు, ఎన్ని ఆర్థిక సమస్యలు వచ్చినా తల్లిదండ్రులు లెక్కచేయరు. ఇదంతా మనకు తెలిసిందే. కానీ రష్యాలో మాత్రం తల్లి కావాలంటే ఆర్థిక సమస్యల గురించి ఆలోచించాల్సిన అవసరం లేదు. ఎందుకంటే తల్లయ్యే ప్రతీ అమ్మాయికి ఆ సర్కారు 84 వేల రూపాయల ఆర్థిక సాయం చేస్తానని ప్రకటించింది. ఆ పూర్తి వివరాలు మీకోసం.

**పాతికేళ్లుంటే చాలు 10 వేల రూబిళ్లు..**

25 ఏళ్లకంటే తక్కువ ఉన్న విద్యార్థులు ఎవరైనా సరే తల్లి అయితే రష్యా సర్కారు నగదు బహుమతి ఇస్తామని ప్రకటించింది. ముఖ్యంగా 10, 000 రూబిళ్లు అంటే ఇండియా కరెన్సీలో అక్షరాలా 84 వేల రూపాయలు అందజేస్తామని వివరించింది. రష్యాలోని కరేలియా ప్రాంత వాసుల అయి ఉండి.. స్థానిక విశ్వవిద్యాలయం లేదా కళాశాలల్లో విద్యనభ్యసించే ప్రతీ అమ్మాయికి ఈ ఆఫర్ వర్తిస్తుందని వెల్లడించింది. అయితే పిల్లల్ని కనేందుకు రష్యా సర్కారు ప్రోత్సహకాలను అందించేందుకు పెద్ద కారణమే ఉందిలెండి.

**వృద్ధుల సంఖ్య పెరుగుతూ యువత సంఖ్య తగ్గుతూ..**

రష్యాలో రోజురోజుకూ జనాభా తగ్గుతూ వస్తోంది. ముఖ్యంగా వృద్ధుల సంఖ్య విపరీతంగా పెరుగుతూ యువత సంఖ్య బాగా తగ్గుతూ వస్తోంది. చైనా, జపాన్ వంటి దేశాల్లో కూడా ఇలాంటి పరిస్థితులు ఏర్పడినప్పుడు ఆ దేశాలు సైతం ప్రోత్సహకాలు అందించాయి. అదే బాటలో నడవాలని రష్యా కూడా నిర్ణయించుకుంది. ఈక్రమంలోననే పలు ప్రోత్సహకాలు అందించేందుకు సిద్ధం అయింది. గతంలో మొదటి సారి తల్లి అయిన మహిళకు 6,34,400 రూబిళ్లు ఇచ్చేవాళ్లు. కానీ 2024లో దీన్ని 6, 77, 000లకు పెంచారు. అలాగే రెండోసారి తల్లయ్యే మహిళలకు 8,33,000 రూబిళ్లు ఇస్తుండగా.. గతేడాది నుంచి దీన్ని 8,94,000లకు పెంచారు.

**25 ఏళ్ల కనిష్టానికి చేరుకున్న రష్యా జనాభా రేటు**

2024 మొదట్లో రష్యాలో కేవలం 5,99,600 జననాలు మాత్రమే నమోదు అయ్యాయి. 2023తో పోలిస్తే 16 వేల జననాలు తగ్గాయి. గత పాతిక సంవత్సరాలలో ఇంత తగ్గుదల ఎప్పుడూ కనిపించలేదు. ఇది చూస్తుంటేనే రష్యాలో జనాభా పరిస్థితి ఎలా ఉందో మనం అర్థం చేసుకోవచ్చు. అందుకే ఈ ప్రోత్సహకాలు అందిస్తూ.. జనాభా వృద్ధి కోసం రష్యా చర్యలు చేపట్టింది.

# పోలీసుగా మారిన యూపీ గ్యాంగ్‌స్టర్..

గ్యాంగ్‌స్టర్ నుంచి నేరుగా హోంగార్డుగా ఉద్యోగాన్ని సంపాదించాడు. జెహానాగంజ్‌కు చెందిన మున్నా యాదవ్‌ను 1984వ సంవత్సరంలో హత్య చేశాడు. ఈ ఒక్క హత్య మాత్రమే కాకుండా అనేక దొంగతనాలు, దోపిడీలకు కూడా పాల్పడ్డాడు. 1984 నుంచి 1987 వరకు అంటే మూడేళ్ల పాటు అనేక కేసుల్లో ఇరుక్కున్నాడు. ఈక్రమంలోనే 1988వ సంవత్సరంలో యూపీ పోలీసులు నక్కుపై గ్యాంగ్‌స్టర్ చట్టం కింద కేసు నమోదు చేశారు. మోస్ట్ వాంటెడ్‌గా కూడా ప్రకటించారు. ఇక అప్పటి నుంచి నక్కు ఎవరికీ కనిపించలేదు. అండర్ గ్రౌండ్‌కు వెళ్లిపోయాడని అంతా భావించారు. చాలా రోజుల పాటు పోలీసుల గాలింపు చర్యలు చేపట్టినా అతడు దొరక్కపోవడంతో.. కేసును పక్కన పెట్టేశారు. కానీ నక్కు మాత్రం తాను చేసిన నేరాల నుంచి తప్పించుకోవడానికి ఓ అద్భుతమైన ప్లాన్ వేశాడు. తన పేరుతో పాటు ప్రాంతాన్ని కూడా మార్చుకున్నాడు. నక్కు పేరును తొలగించుకుని నందలాల్ యాదవ్‌గా మార్చుకున్నాడు. అలాగే అందులో తన తండ్రి పేరును కూడా మార్చాడు. లోకై యాదవ్ కొడుకుగా పెట్టుకున్నాడు. 4వ తరగతి వరకు మాత్రమే చదువుకున్న అతడు 8వ తరగతి వరకు చదువుకున్నట్లుగా నకిలీ ధ్రువీకరణ పత్రాలను సృష్టించుకున్నాడు.

ఈ ఆధారాల సాయంతోనే 1989లో హోంగార్డుగా ఉద్యోగం సంపాదించాడు. 1922లో స్థానిక పోలీసులు నందలాల్ యాదవ్ క్యారెక్టర్ సర్టిఫికేట్‌పై సంతకాలు చేయడం గమనార్హం. ఇక అప్పటి నుంచి 2024 వరకు పోలీస్ స్టేషన్‌లోనే హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్నాడు నక్కు. దాదాపు 35 సంవత్సరాలుగా పక్కనే ఉన్న ఈ గ్యాంగ్‌స్టర్‌పై.. పోలీసులకు ఏమాత్రం అనుమానం రాకుండా జాగ్రత్త పడ్డాడు.

# స్క్విడ్‌గేమ్ సూట్‌లో పార్లమెంటుకు...

సాధారణంగా పార్లమెంటు సమావేశాలకు ఉభయసభల ఎంపీలు వెళ్లడం మనం చూస్తూనే ఉంటాం. అయితే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్రమంత్రి అమిత్ షా, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా సహా అనేక మంది ఎంపీలు.. స్క్విడ్ గేమ్‌లో కంటెస్టెంట్ల లాగా ఆకుపచ్చ రంగు దుస్తులు ధరించి.. పార్లమెంటులోకి వెళ్లారు. దీనికి సంబంధించిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. ఇంతకీ ఏం జరిగిందంటే?

స్క్విడ్ గేమ్. ప్రపంచవ్యాప్తంగా అత్యంత ఫేమస్ అయిన వెబ్‌సిరీస్‌లలో ఇదీ ఒకటి. అందులో నిర్వహించే గేమ్‌లో ఓడిపోయిన వారిని చంపేస్తూ ఉంటారు. ఈ స్క్విడ్ గేమ్‌లో గెలిచిన వారికి భారీగా డబ్బు లభిస్తూ ఉంటుంది. ఈ క్రమంలోనే తాజాగా ఇటీవల విడుదలైన స్క్విడ్ గేమ్ 2 బాగా పాపులర్ అవుతోంది. ఈ నేపథ్యంలోనే ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఓ వీడియో అందర్నీ ఆశ్చర్యంలో ముంచెత్తుతోంది. స్క్విడ్ గేమ్ సిరీస్‌లో



నటించే నటీనటులు వేసుకునే గ్రీన్ కలర్ డ్రెస్‌ను లోక్‌సభ, రాజ్యసభ ఎంపీలు వేసుకుని.. పార్లమెంటుకు రావడం కనిపిస్తోంది. పార్లమెంటులో ప్రసంగిస్తుండటం కూడా ఆ వీడియోలో చూడొచ్చు. ఇక లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా మాత్రం అందరిలా కాకుండా బ్లాక్ కలర్ డ్రెస్‌లో కనిపించారు.

అయితే ఇదంతా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ - ఏఐ మాయ. ఏఐ ఉపయోగించి భారత రాజకీయ నాయకులకు సంబంధించి రూపొందించిన ఈ వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. దీంతో నెటిజన్ల నుంచి కామెంట్ల వర్షం కురుస్తోంది. ఇందులో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా, లోక్‌సభలో ప్రతిపక్ష నేతగా ఉన్న రాహుల్ గాంధీ, రాజ్యసభలో ప్రతిపక్ష నేతగా ఉన్న మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ పార్టీ ఎంపీ ప్రియాంక గాంధీ, తృణముల్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ మహువా మొయిత్రా సహా అనేక మంది లోక్‌సభ, రాజ్యసభ ఎంపీలు ఆ వీడియోలో కనిపించారు.

ఇక గ్రీన్ సూట్‌లో వారంతా పార్లమెంట్‌కు వచ్చి.. సమావేశాల్లో పాల్గొన్నట్టుగా ఉన్న ఆ వీడియో నెటిజన్లు బాగా నచ్చుతోంది. దీంతో ఆ వీడియోకు లైక్‌లు, షేర్లు, కామెంట్ల వర్షం కురుస్తోంది. ఆ వీడియో చూడటానికి బాగుందంటూ నెటిజన్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నాయకులు సభలో ప్రసంగిస్తున్నట్లు కూడా అందులో ఉంది. స్క్విడ్ గేమ్ ఫస్ట్ సీజన్ ప్రపంచ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ఇటీవలే స్క్విడ్ గేమ్ సీజన్ 2 నెట్‌ఫ్లిక్స్ వేదికగా విడుదలై ప్రేక్షకుల ఆదరణ పొందుతోంది. స్క్విడ్ గేమ్ సీజన్ 2 విడుదలైన తొలి వారం రోజుల్లోనే అత్యధికంగా 68 మిలియన్‌ల వ్యూస్‌ను సొంతం చేసుకుంది. 92 దేశాల్లో నెట్‌ఫ్లిక్స్ ర్యాకింగ్స్‌లో అగ్ర స్థానంలో కొనసాగుతోంది. ఈ క్రమంలోనే స్క్విడ్ గేమ్ 3 ఉంటుందని సీజన్ 2 చివర్లో రివీల్ చేశారు.

# ఆశా కార్యకర్తలకు ఏపీ ప్రభుత్వం ఆగస్ట్ 15 కానుక..

ఏపీ: ఆశా కార్యకర్తలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీపికబురు వినిపించింది. ఆశా కార్యకర్తలకు 180 రోజులు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు ఇవ్వాలని నిర్ణయించింది. మొదటి రెండు ప్రసవాలకు ఇది వర్తించనుంది. అలాగే గ్రాట్యుటీ కింద రూ.1.50 లక్షలు వరకూ ఇవ్వాలని నిర్ణయించింది. ఆశా కార్య కర్త పదవీ విరమణ వయసును 60 నుంచి 62 ఏళ్లకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. మార్చి నెలలో ఆరోగ్యశాఖపై జరిగిన సమీక్షలో సీఎం చంద్రబాబు ఈ మూడు నిర్ణయాలకు ఆమోదం తెలపగా.. ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. ఆశా వర్కర్లకు ఏపీ ప్రభుత్వం ఆగస్ట్ 15 కానుక.. ఏకంగా మూడు శుభవార్తలు..

ఆగస్ట్ 15 సందర్భంగా ఆశా కార్యకర్తలకు ఏకంగా మూడు శుభవార్తలు చెప్పింది. ఆశా కార్యకర్తల సంక్షేమం కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మూడు ముఖ్యమైన నిర్ణయాలు తీసుకుంది. దీనికి సంబంధించిన ఉత్తర్వులను తాజాగా జారీ చేశారు. ఆశా కార్యకర్తల ప్రసూతి సెలవుల విషయంలో ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆశా కార్యకర్తలు అందరికీ మొదటి రెండు ప్రసవాల కోసం 180 రోజులు పూర్తి జీతంతో ప్రసూతి సెలవులు (Paid Maternity Leaves) ఇవ్వాలని నిర్ణయించింది. అలాగే ఆశా వర్కర్ల పదవీ విరమణ వయసును 62 ఏళ్లుగా నిర్ణయించారు. వీటితో పాటుగా ఆశా కార్యకర్తల గ్రాట్యుటీ విషయంలోనూ ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. సర్వీస్ పూర్తైన ఆశా కార్యకర్తలకు గ్రాట్యుటీ సంవత్సరానికి నెలవారీ గౌరవ వేతనంలో 50 శాతం అంటే 5,000 చెల్లిస్తారు.. గరిష్టంగా మొత్తం రూ.1,50,000 వరకు ఇస్తారు. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి ఎం.టీ. కృష్ణబాబు ఉత్తర్వులు జారీ చేశారు.

మరోవైపు 2024 ఏపీ ఎన్నికల సందర్భంగా ఆశా కార్యకర్తలకు మిగతా ప్రభుత్వ ఉద్యోగుల తరహాలోనే వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు ఇస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. అలాగే గ్రాట్యుటీ, ఉద్యోగ విరమణ వయసు పెంపుపైనా వారికి హామీలు ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఈ ఏడాది మార్చి నెలలో ఆరోగ్య శాఖపై జరిగిన సమీక్షా సమావేశంలో సీఎం నారా చంద్రబాబు నాయుడు వీటిపై నిర్ణయం తీసుకున్నా్రు. ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా సుమారుగా 42,752 మంది ఆశా వర్కర్లు పనిచేస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో 37 వేల మంది ఆశా కార్యకర్తలు పనిచేస్తూ ఉంటే.. పట్టణ ప్రాంతాల్లో 5,735 మంది ప్రజలకు సేవలందిస్తున్నారు. గర్భిణులు, చిన్నారుల ఆరోగ్య సంరక్షణలో ఆశా



కార్యకర్తలదే కీలక పాత్ర. అయితే ప్రజారోగ్య సంరక్షణలో కీలకంగా ఉండే ఆశా వర్కర్లకు ప్రభుత్వం ప్రతి నెలా రూ.10000 చొప్పున వేతనం అందిస్తున్న సంగతి తెలిసిందే. అయితే ప్రభుత్వం అందించే గౌరవ వేతనాలు తప్ప వారికి అదనపు ఆర్థిక ప్రయోజనాలు లేవు. ఈ నేపథ్యంలోనే ఆశా కార్యకర్తగా 30 ఏళ్లపాటు సేవలు అందించిన వారికి గ్రాట్యుటీ కింద రూ.1.50 లక్షలు వరకూ చెల్లించేందుకు మార్చి నెలలోనే సీఎం చంద్రబాబు ఆమోదం తెలిపారు. వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు ఇచ్చేందుకు ఆమోదం తెలిపారు. తొలి కాన్పు సమయంలో మూడు నెలలు, రెండో కాన్పు సమయంలో మరో మూడు నెలలు వేతనంతో కూడిన ప్రసూతి సెలువులు ఇచ్చేందుకు అంగీకారం తెలిపారు. ఇక ఆశా వర్కర్ల ఉద్యోగ విరమణ వయసును కూడా 60 సంవత్సరాల నుంచి 62 ఏళ్లకు పెంచుతూ అప్పట్లో నిర్ణయించారు. ఈ మూడు నిర్ణయాలకు సంబంధించి ఏపీ ప్రభుత్వం నుంచి తాజాగా ఉత్తర్వులు విడుదల అయ్యాయి.



## ఒక్కొక్కరికి రూ.లక్ష సాయం.. ఉచితంగానే...

ఏపీ: ఆంధ్రప్రదేశ్ నుండి 2026 హజ్ యాత్రకు 2,314 మంది యాత్రికులు అర్హత సాధించారని మంత్రి ఫరూక్ తెలిపారు. విజయవాడ నుండి యాత్రకు వెళ్లే వారికి ప్రభుత్వం రూ.లక్ష ఆర్థిక సహాయం అందిస్తుందని ఆయన ప్రకటించారు. నంద్యాలలో జరిగిన సమీక్షలో యూరియా కొరత లేదని, రైతులు ఆందోళన చెందవద్దని మంత్రి భరోసా ఇచ్చారు. మార్కెట్ యార్డు అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోందని, రైతులకు అన్ని విధాలా సహాయం అందుతుందని ఆయన హామీ ఇచ్చారు.

ఆంధ్రప్రదేశ్ హజ్ యాత్రకు సంబంధించి కీలక అప్డేట్ వచ్చింది. రాష్ట్రం నుంచి హజ్ యాత్ర (2026) కోసం మొత్తం 2వేల649 మంది యాత్రికులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నారు. అయితే ఈ దరఖాస్తుల్లో 2,314 అర్హులుగా గుర్తించామన్నారు రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్. 2019 తర్వాత ఈ ఏడాది హజ్ యాత్రకు అత్యధికంగా దరఖాస్తులు వచ్చాయన్నారు. అయితే ఈ దరఖాస్తుల్లో కూడా విజయవాడ ఎంబార్కేషన్‌కు 389 మంది యాత్రికులు మొదటి ప్రాధాన్యం ఇచ్చినట్లు తెలిపారు. మరో 627 మంది యాత్రికులు విజయవాడ ఎంబార్కేషన్ రెండవ ప్రాధ్యాతగా ఎంచుకున్నారని చెప్పారు. 128 మంది యాత్రికులు 65 ఏళ్ల కంటే ఎక్కువ వయసు ఉన్నవాళ్లన్నారు.

2026లో హజ్ యాత్రకు విజయవాడ ఎంబార్కేషన్ పాయింట్ నుంచి వెళ్లే యాత్రికులపై అదనంగా పడే రూ.70 వేల భారం లేకుండా చేస్తున్నట్లు మంత్రి ఫరూక్ తెలిపారు. అందుకే వారందరికి ఏపీ ప్రభుత్వం ఒక్కొక్కరికి రూ.లక్ష చొప్పున ఆర్థిక సాయం చేస్తున్నట్లు ప్రకటించారు. గతేడాది విజయవాడ ఎంబ్కారేషన్ ప్రాధాన్యం ఇచ్చిన 72మందికి రూ.లక్ష చొప్పున జమ చేసిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. 2026 హజ్ యాత్రికుల్లో విజయవాడ ఎంబ్కారేషన్ మొదటి ప్రాధాన్యం ఇచ్చినవారికి కూడా ఒక్కొక్కిరి రూ.లక్ష చొప్పున సాయం అందిస్తామని తెలిపారు.

**నంద్యాలలో మంత్రి సమీక్ష**

యూరియా కొరత లేదని మంత్రి ఎన్ఎండీ ఫరూక్ అన్నారు. రైతులు ఆందోళన చెందవద్దని ఆయన భరోసా ఇచ్చారు. ప్రభుత్వం రైతులను అన్ని విధాలా ఆదుకుంటుందని ఆయన తెలిపారు. నంద్యాల టెక్కె మార్కెట్‌యార్డులో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మార్కెట్‌యార్డు చైర్మన్ గుంటుపల్లి హరిబాబు అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. రైతుల అవసరాలకు అనుగుణంగా పొలాలకు లింక్ రోడ్లు వేయాలని మంత్రి అన్నారు. మార్కెట్ ఆదాయ మార్గాలను పెంచుకోవాలని సూచించారు. టెక్కె మార్కెట్ యార్డులో షాపుల ద్వారా ఆదాయం పెంచుకోవచ్చు అన్నారు. మార్కెట్‌ను అభివృద్ధి చేసిన వారిని మరిచిపోయి, కార్యాలయం నిండా ఫోటోలు పెట్టారని ఆయన విమర్శించారు. రైతుల కోసం ప్రభుత్వం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు.

నంద్యాల నియోజకవర్గంలో గోస్పాడు మండలంలోని దీబగుంట్ల సొసైటీకి మే, జూన్‌లో ఎరువులు ఎలా ఇచ్చారో విచారణ చేయాలని ఆదేశించారు. మార్కెట్ యార్డులోని షాపులు, గోదాములను వేలం ద్వారా నిర్వహించాలని కమిటీ సభ్యులకు సూచించారు. రైతుల కోసం రైతు సమాఖ్యలు పనిచేయాలని, రాజకీయాల కోసం కాదని అన్నారు. కార్యాలయ మరమ్మతులకు రూ.10 లక్షలు, కాంపౌండ్ మరమ్మతులకు రూ.10 లక్షలు, టెక్కె మార్కెట్ యార్డులో 9 షాపుల నిర్మాణానికి రూ.58 లక్షలు, ఇలా మొత్తం రూ.1.70 కోట్లతో పనులు చేపట్టాలని నిర్ణయించినట్లు చైర్మన్ హరిబాబు తెలిపారు.

## వైఎస్ అవినాష్ రెడ్డి అరెస్ట్



పులివెందుల: జెడ్పీటీసీ ఉప ఎన్నిక వేళ.. పోలీసులు కడప వైసీపీ ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డిని అరెస్ట్ చేశారు. తెల్లవారుజామున ఆయన నివాసానికి వచ్చిన పోలీసులు ఆయన్ను అరెస్టు చేసి పోలీసు వాహనంలో తరలించారు. ఆయన్ని కడప పీఎస్‌కు తరలించినట్లు సమాచారం. పులివెందుల, ఒంటిమిట్టలో ఉదయం ఏడు గంటలకు జడ్పీటీసీ ఉప ఎన్నికల పోలింగ్ ప్రారంభమైంది. సాయంత్రం ఐదు గంటల వరకు బ్యాలెట్ విధానంలో పోలింగ్ జరగనుంది. పులివెందుల ఎన్నికలను టీడీపీ, వైసీపీ ఇరుపార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో టెన్షన్ వాతావరణం నెలకొంది. కడప కలెక్టరు చెరుకూరి శ్రీధర్ ఎన్నికలను పర్యవేక్షిస్తున్నారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు 1400 మంది పోలీసులను నియమించారు. డీఐజీ కోయప్రవీణ్ ఆధ్వర్యంలో కడప ఎస్పీ అశోక్ కుమార్ కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాట్లు చేశారు.

## శ్రీవారికి హైదరాబాద్ భక్తుడి భారీ విరాళం..

తిరుమల: శ్రీవారికి భక్తులు భారీ విరాళాలు అందజేశారు. హైదరాబాద్‌కు చెందిన కాప్షన్ సర్వీసెస్ అధినేత కొడాలి శ్రీకాంత్ అన్నప్రసాదం ట్రస్టుకు రూ.కోటి, గోసంరక్షణ ట్రస్టుకు రూ.10 లక్షలు విరాళంగా ఇచ్చారు. మరో ఇద్దరు భక్తులు కూడా భారీ విరాళాలు ఇచ్చారు. బెంగుళూరుకు చెందిన భక్తుడు అన్నప్రసాదం, ప్రాణదాన ట్రస్టులకు రూ.10 లక్షలు.. కడపకు చెందిన సీఆర్ అసోసియేట్స్ రూ.10,10,116 విరాళం ఇచ్చారు.

తిరుమల శ్రీవారిని నిత్యం వేలాదిమంది భక్తులు దర్శించుకుంటారు.. దేశ, విదేశాల నుంచి వచ్చే భక్తులు స్వామివారికి మొక్కులు చెల్లించుకుంటారు. కొందరు భక్తులు వెంకన్నకు డబ్బులు, బంగారం , వెండి, విలువైన వస్తువుల్ని కానుకలగా హుండీల్లో వేస్తారు. మరికొందరు భక్తులు మాత్రం శ్రీవారి పేరుతో టీటీడీ ఆధ్వర్యంలో నడిచే ట్రస్టులకు విరాళాలు ఇస్తుంటారు. రూ.లక్షల నుంచి రూ. కోట్ల వరకు ఈ విరాళాలను అందజేస్తుంటారు. టీటీడీ ఈ ట్రస్టుల ద్వారా పేద భక్తులకు సాయం అందిస్తుంది.. అలాగే విద్యార్థులకు విద్యను అందిస్తారు. తాజాగా మరో భక్తుడు తిరుమల శ్రీవారికి భారీ విరాళం అందజేశారు.

హైదరాబాద్ కు చెందిన కాప్షన్ సర్వీసెస్ సంస్థ అధినేత కొడాలి శ్రీకాంత్ తిరుమల శ్రీవారికి



భారీ విరాళం అందజేశారు. ఆయన మంగళవారం ఉదయం టీటీడీ శ్రీ వేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు రూ.కోటి.. అలాగే శ్రీ వేంకటేశ్వర గో సంరక్షణ ట్రస్టుకు రూ.10 లక్షలు విరాళంగా అందించారు. ఈ మేరకు శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల మండపంలో టీటీడీ అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరికి విరాళం చెక్కులను అందజేశారు. ఈ మేరకు దాత కొడాలి శ్రీకాంత్‌ను అదనపు ఈవో వెంకయ్య చౌదరి అభినందించారు.

టీటీడీకి మరో ఇద్దరు భక్తులు విరాళాలను అందజేశారు. 'బెంగుళూరుకు చెందిన చిల్డ్రన్స్ ఎడ్యుకేషన్ సొసైటీ ప్రెసిడెంట్ శ్రీ ఎస్.ఎన్.వి.ఎల్. నరసింహ రాజు అనే భక్తుడు సోమవారం టీటీడీ ఎస్వీ అన్న ప్రసాదం ట్రస్టుకు రూ.10 లక్షలు, ఎస్వీ ప్రాణదాన ట్రస్టుకు రూ.10 లక్షలు విరాళంగా అందించారు. ఈ మేరకు దాత ప్రతినిధి శ్రీ మోహన్ కుమార్ రెడ్డి తిరుమలలోని టీటీడీ అదనపు ఈవో కార్యాలయంలో అదనపు ఈవో శ్రీ సి.హెచ్.వెంకయ్య చౌదరికి విరాళం చెక్కులను అందజేశారు. కడప జిల్లాకు చెందిన సీఆర్ అసోసియేట్స్ సంస్థ అధినేత శ్రీ చరణ్ తేజ్ టీటీడీ ఎస్వీ అన్న ప్రసాదం ట్రస్టుకు సోమవారం రూ.10,10,116 విరాళంగా అందించారు. ఈ మేరకు దాత టీటీడీ అదనపు కార్యాలయంలో అదనపు ఈవో శ్రీ సి.హెచ్. వెంకయ్య చౌదరికి విరాళం డీడీ అందజేశారు' అని టీటీడీ ఒకప్రకటనలో తెలిపింది.

'టిటిడి శ్రీ వేంకటేశ్వర గోసంరక్షణశాలలో ఆగష్టు 16వ తేదీన గోకులాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా గోసంరక్షణశాలలో గోపూజ, సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టనున్నారు. గోకుల నందనుడు, బృందావన విహారి, ద్వాపరయుగ పురుషుడైన శ్రీకృష్ణ భగవానుని జన్మదిన మహోత్సవాన్ని గోకులాష్టమిగా నిర్వహించడం హైందవ సంప్రదాయం. సనాతన హిందూ ధర్మ ప్రచారమే ప్రధాన లక్ష్యంగా స్వీకరించిన టిటిడి హిందువుల అతిముఖ్యమైన పండుగలలో ఒకటైన జన్మాష్టమి వేడుకలను తిరుపతిలో అత్యంత ఘనంగా నిర్వహించనుంది' అని తెలిపారు.

## వారందరికి ఒక్కొక్కరికి ఏకంగా రూ.25 లక్షలు..



ఏపీ: ఆక్వా రైతులకు నాబార్డు, ఏపీ గ్రామీణ బ్యాంక్, ఆక్వా ఎక్స్ఛేంజ్ శుభవార్త అందించాయి. పూచీకత్తు లేకుండానే రూ.25 కోట్ల రుణాలను 100 మంది రైతులకు అందజేశారు. ఒక్కో రైతుకు ఎకరాకు రూ.25 లక్షల చొప్పున రుణం లభిస్తుంది. ఈ రుణాల ద్వారా టెక్నాలజీ, మార్కెటింగ్ సౌకర్యాలు అందుబాటులోకి వచ్చి రైతుల ఆదాయం పెరుగుతుందని ఆశిస్తున్నారు. ఆక్వా రంగం అభివృద్ధికి ఈ చర్యలు దోహదం చేస్తాయంటున్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో ఆక్వా రైతులకు నాబార్డు, ఏపీ గ్రామీణ బ్యాంక్, ఆక్వా ఎక్స్ఛేంజ్ ఒక శుభవార్త చెప్పారు. ఎలాంటి పూచీకత్తు లేకుండానే బ్యాంకు రుణాలు ఇస్తున్నారు. కృష్ణా జిల్లాలో పైలట్ ప్రాజెక్టుగా మొదలుపెట్టిన ఈ పథకంలో దాదాపు 100 మంది రైతులకు రూ.25 కోట్ల రుణాలు అందజేశారు. ఒక్కొక్క రైతుకు ఎకరాకు రూ.25 లక్షల చొప్పున రుణం లభిస్తుంది. ఈ రుణాలతో మంచి ఫలితాలు సాధిస్తామని రైతులు చెబుతున్నారు. కృష్ణా జిల్లా గన్నవరం నియోజకవర్గంలోని బాపులపాడు మండలం వీరవల్లిలో ఆక్వా ఎక్స్ఛేంజ్ అగ్రిటెక్ ప్రైవేట్ లిమిటెడ్ కార్యాలయంలో ఈ చెక్కును అందజేశారు. ఏపీ గ్రామీణ బ్యాంకు, నాబార్డు ఆధ్వర్యంలో రైతులకు రుణాల మంజూరు చేశారు.

నాబార్డు, ఆక్వా ఎక్స్ఛేంజ్, ఏపీ గ్రామీణ బ్యాంక్ కలిసి ఆక్వా రైతులకు సహాయం చేస్తున్నారు. ఇందులో భాగంగా రెండు ఒప్పందాలు చేసుకున్నారు. మొదటి విడతలో 100 మంది రైతులకు రూ. 25 కోట్ల రుణాలు ఇచ్చారు. అలాగే ఆక్వా రైతులకు ఉపయోగపడే పవర్ మోనెటరింగ్ కిట్లను కూడా అందించారు. ఆక్వా రైతుల కోసం ఏపీ గ్రామీణ బ్యాంకు, ఆక్వా ఎక్స్ఛేంజ్, నాబార్డు ఒక ఒప్పందం చేసుకున్నాయి. ఈ ఒప్పందం ద్వారా రైతులకు టెక్నాలజీ, మార్కెటింగ్ సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయి. ఇది రైతుల ఆదాయం పెంచడానికి ఉపయోగపడుతుంది. ఆక్వా రైతులకు రుణాలు ఇప్పించాలనే లక్ష్యంతో ఆక్వా ఎక్స్ఛేంజ్ అగ్రిటెక్ ప్రైవేట్ లిమిటెడ్ను ప్రారంభించామన్నారు సీఈవో పవన్ కృష్ణ కొసరాజు. ఆక్వా ఎక్స్ఛేంజ్ ద్వారా రైతులకు రుణాలు ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని నాబార్డు తెలిపింది.

ఆక్వా రైతుల కోసం ఏపీ గ్రామీణ బ్యాంకు, యూనియన్ బ్యాంక్ కలిసి రుణాలు ఇవ్వడానికి ముందుకు వచ్చాయి. ఆక్వా ఎక్స్ఛేంజ్ అనే సంస్థ 4 నెలల క్రితం ఈ ప్రతిపాదనను బ్యాంకులకు తెలిపింది. నాబార్డ్, ఆక్వా ఎక్స్ఛేంజ్ కలిసి రొయ్యల పెంపకంపై ఒక రేటింగ్ స్కోర్ తయారు చేయడానికి పనిచేస్తున్నాయి. దీనివల్ల ఆక్వా రైతులకు మేలు జరుగుతుంది. దేశ జీడీపీలో ఆక్వా రంగం వాటా 1.1 శాతం ఉంది. దాదాపు 2 కోట్ల 80 లక్షల మంది ఈ రంగంపై ఆధారపడి జీవిస్తున్నారు. స్థానికులకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో ఈ ఆలోచన చేశారు. గతంలో ఆక్వా సాగులో చాలా సమస్యలు ఉండేవని రైతులు అంటున్నారు. ఆక్వా ఎక్స్ఛేంజ్‌తో కలిసి పనిచేయడం మొదలుపెట్టిన తర్వాత తమ పరిస్థితి మారింది అంటున్నారు. మొత్తం మీద భారీగా రుణాలు అందించడంతో ఆక్వా రైతులు ఆనందంలో ఉన్నారు. ఎలాంటి పూచీకత్తు లేకుండా ఇవ్వడంపై హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఆగస్ట్ 15నుంచి తిరుమలలోకి వాహనాలకు నో ఎంట్రీ..

తిరుమల: శ్రీవారి భక్తులకు అలర్ట్.. తిరుమల తిరుపతి దేవస్థానం కీలక నిర్ణయం తీసుకుంది. తిరుమలకు వచ్చే వాహనాలకు ఫాస్టాగ్ తప్పనిసరి చేసింది. ఆగస్ట్ 15 నుంచి తిరుమలకు వచ్చే భక్తుల వాహనాలకు ఫాస్టాగ్ తప్పనిసరి అంటూ టీటీడీ ప్రకటించింది. ఫాస్టాగ్ లేకపోతే వాహనాలను అనుమతించబోమని తేల్చి చెప్పింది. భక్తులు, వాహనదారుల సౌలభ్యం కోసం అలిపిరి చెకింగ్ పాయింట్ వద్ద ఫాస్టాగ్ జారీ కేంద్రం కూడా టీటీడీ ఏర్పాటు చేసింది. భక్తులు ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకోవాలని టీటీడీ సూచించింది. అయితే సొంత వాహనాలలో తిరుమలకు వచ్చే శ్రీవారి భక్తులకు తిరుమల తిరుపతి దేవస్థానం ముఖ్య గమనిక జారీ చేసింది. తిరుమల శ్రీవారి దర్శనం కోసం కొండపైకి సొంత వాహనాలలో వచ్చే భక్తులు ఈ విషయాన్ని తప్పనిసరిగా గుర్తుంచుకోవాలని టీటీడీ సూచించింది. అదేంటంటే శ్రీవారి దర్శనం కోసం తిరుమలకు వచ్చే భక్తుల వాహనాలకు ఫాస్టాగ్ తప్పనిసరి చేశారు. ఆగస్ట్ 15వ తేదీ నుంచి తిరుమలకు వచ్చే భక్తుల వాహనాలకు ఫాస్టాగ్ తప్పనిసరి చేసినట్లు టీటీడీ ప్రకటించింది.

సొంత వాహనాలలో తిరుమలకు వెళ్లే భక్తులు అలిపిరి చెక్ పోస్టు వద్ద చెకింగ్ అనంతరం కొండపైకి వెళ్లాల్సి ఉంటుంది. అయితే ప్రత్యేక పర్వదినాలు, విశేష ఉత్సవాల సమయంలో తిరుమలకు భక్తుల రద్దీ పెరుగుతుంది. దీంతో అలిపిరి చెకింగ్ పాయింట్ వద్ద వాహనాల బారులు తీరుతూ ఉంటాయి. ఈ నేపథ్యంలో వివిధ వాహనాలలో అలిపిరి తనిఖీ కేంద్రం వద్దకు వచ్చే భక్తులకు మెరుగైన భద్రతా ప్రమాణాలు కల్పించడంతో పాటుగా అధిక రద్దీ నివారణ, పారదర్శక సేవల కోసం 15 నుంచి వాహనాలకు ఫాస్టాగ్ తప్పనిసరి చేసినట్లు టీటీడీ తెలిపింది. అలాగే ఆగస్ట్ 15 నుంచి ఫాస్టాగ్ లేని వాహనాలను తిరుమల కొండ మీదకు అనుమతించబోమని స్పష్టం చేశింది. వాహనదారులు, భక్తుల సౌకర్యాలను దృష్టిలో పెట్టుకుని అలిపిరి తనిఖీ కేంద్రం వద్ద ఐసీసీఐ సహకారంతో ఫాస్టాగ్ జారీ కేంద్రాన్ని టీటీడీ ఏర్పాటు చేసింది. ఫాస్టాగ్ లేని వాహనదారులు అలిపిరి చెకింగ్ పాయింట్ వద్ద ఉన్న ఐసీఐసీఐ బ్యాంక్ ఫాస్టాగ్ జారీ కేంద్రం వద్ద.. అతి తక్కువ సమయంలోనే ఫాస్టాగ్ పొందవచ్చని టీటీడీ తెలిపింది. ఆ తర్వాత మాత్రమే అలాంటి వాహనాలను తిరుమలకు అనుమతిస్తామని స్పష్టం చేసింది. భక్తులు ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకోవాలని తిరుమల తిరుపతి దేవస్తానం ఓ ప్రకటన విడుదల చేసింది.

## మటన్ కంటే ఎక్కువ ధర.. వర్షాకాలంలో దొరుకుతాయట!

ఏపీ: నత్తగుల్లలకు విపరీతమైన డిమాండ్ ఏర్పడింది. అమరావతి పరిసర ప్రాంతాల్లోని కృష్ణా జిల్లాలో ఇవి లభ్యమవుతున్నాయి. ముఖ్యంగా తోట్లవల్లూరు సమీపంలోని చెరువులు, కాలువల్లో వీటిని సేకరిస్తున్నారు. వర్షాకాలం కావడంతో ఇవి ఎక్కువగా దొరుకుతున్నాయి. ఉబ్బసం వంటి సమస్యలకు ఇవి దివ్య ఔషధంగా పనిచేస్తాయని స్థానికులు నమ్ముతున్నారు. వీటిలో కాల్షియం, ప్రోటీన్లు సమృద్ధిగా ఉండటంతో ప్రజలు ఎగబడి కొంటున్నారు. ఆ వివరాలు ఇలా ఉన్నాయి.

అమరావతి పరిధిలో ఉన్న కృష్ణా జిల్లా తోట్లవల్లూరు సమీపంలో చెరువుల్లో, కాలువల్లో దొరుకుతున్నాయట.. నీటి అడుగున ఉండే ఈ పెద్ద, పెద్ద నత్తగుల్లల కోసం జనాలు పోటీపడుతున్నారట. తోట్లవల్లూరు మండలం వల్లూరిపాలెం కరకట్ట రోడ్డులో ఈ నత్తగుల్లల్ని కొందరు విక్రయిస్తున్నారట. వర్షాకాలం కావడంతో ఈ నత్తలు ఎక్కువగా దొరుకుతాయట.. వీటిని వండుకొని తింటే ఉబ్బసం వంటి అనారోగ్య సమస్యల నుంచి ఉపశమనం దక్కుతుందని స్థానికులు చెబుతున్నారు. అందుకే స్థానికులతో



పాటు చాలామంది నత్తగుల్లల్ని కొనుగోలు చేసేందుకు వస్తున్నారట. ఈ నత్తల్ని గుల్ల నుంచి వేరు చేయాల్సి ఉంటుంది.. ఇలా గుల్ల నుంచి వేరుచేసిన నత్తలు అరకిలో రూ.500 ధర పలుకుతున్నాయట.. అదే కేజీ అయితే ఏకంగా రూ.వెయ్యి వరకు ఉందట. మటన్ కంటే కొంచెం ఎక్కువ రేటు ఉందని చెప్పాలి. కొందరు స్థానికులు ఈ నత్తగుల్లల్ని స్థానికంగా ఉన్న చెరువులు, కాలువల్లో పట్టుకుంటున్నారట. ఈ నత్తగుల్లల్లో మూడు రకాలు ఉన్నాయని చెబుతుంటారు.. వీటిలో సముద్రపు నత్తగుల్లలు ఉంటాయి. ఇవి చూడటానికి చాలా పెద్దగా ఉంటాయట. మంచనీటి నత్తగుల్లలు చెరువులు, కాలువలు, నదుల్లో ఉంటాయట. భూమి మీద తిరిగే నత్తగుల్లలు కూడా ఉంటాయట.. ఇవి తేమ ఎక్కువగా ఉండే చోట కనిపిస్తాయట. మంచినీటి, సముద్రపు నత్తగుల్లల్ని ఆహారంగా తీసుకుంటారని చెబుతున్నారు. నత్తగుల్లలు తింటే కాల్షియం, ప్రోటీన్లు, మెగ్నీషియం, ఐరన్, విటమిన్ బీ12 వంటి పోషకాలు ఉంటాయట. ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్ కూడా ఉంటాయని.. గుండెకు చాలా మంచిది అని చెబుతుంటారు. ఈ నత్తగుల్లల్లో కొవ్వు కూడా తక్కువగా ఉంటుందట. రక్తహీనతను నివారిస్తుందంటున్నారు. కొంతమంది ఈ నత్తగుల్లల పెంపకాన్ని చేపడతారట.. ఈ నత్తగుల్లల్ని ఈశాన్య రాష్ట్రాలు, తీర ప్రాంతాల్లో ఆహారంగా తీసుకుంటారట. అందుకే వీటిని కొనుగోలు చేసేందుకు జనాలు వస్తున్నారు.. డిమాండ్ ఉందంటున్నారు. ఈ వర్షాకాలంలో ఎక్కువగా దొరుకుతాయి కాబట్టి వీటిని చేపలు మాదిరిగా కొనుగోలు చేస్తున్నారు.. పలువురు ఈ నత్తగుల్లల ద్వారా ఉపాధిని పొందుతున్నారు.

## శ్రావణ మాసంలో పెరిగిన చికెన్ ధరలు..

ఏపీ: సాధారణంగా శ్రావణమాసంలో చికెన్, గుడ్ల ధరలు తగ్గుతాయి. ఈసారి ఏపీలో విరుద్ధంగా ధరలు పెరిగాయి. చికెన్ కిలో రూ.220కి, గుడ్డు ధర రూ.5.10కి చేరాయి. ఉత్పత్తి తగ్గడం, శుభకార్యాలు ఉండటం, దాణా ధరలు పెరగడం దీనికి కారణమని తెలుస్తోంది. తూర్పుగోదావరి జిల్లాలో గుడ్ల ఉత్పత్తి కోటి నుంచి 80 లక్షలకు తగ్గింది. మొక్కజొన్న, వరినూక ధరలు కూడా పెరగడం పరిశ్రమను కలవరపెడుతోంది.

ఆంధ్రప్రదేశ్‌లో శ్రావణమాస శోభ కనిపిస్తోంది.. మహిళలు పూజల్లో, వరలక్ష్మి వ్రతాల్లో బిజీగా ఉన్నారు. అయితే ఆనవాయితీ ప్రకారం శ్రావణమాసంలో చికెన్ రేట్లు, గుడ్ల రేట్లు తగ్గాలి.. కానీ ఈసారి విచిత్రంగా ధరలు పెరిగాయి. ఏపీలోని పలు జిల్లాల్లో చికెన్ ధరలు గత శ్రావణ మాసంతో పోలిస్తే పెరిగాయట. ఫారం దగ్గర కిలో కోడి మాంసం ధర మాత్రం రూ.220కి చేరింది. రెండు వారాల కిందట ఈ ధర రూ.170 మాత్రమే ఉందంటున్నారు. శ్రావణమాసంలో కోళ్లను మాంసం కోసం అమ్మడంతో గుడ్ల ఉత్పత్తి మరింత తగ్గింది.. ఎండలు ఎక్కువగా ఉండటం వల్ల కోళ్లు తక్కువ గుడ్లు పెడుతున్నాయి. శ్రావణ మాసంలో రేట్లు పెరగడానికి.. ఉత్పత్తి తగ్గడానికి తోడు రాష్ట్రంలో శుభకార్యాలు ఉండటమే కారణం అంటున్నారు. ఇక కోడిగుడ్ల విషయానికి వస్తే.. ఫారం దగ్గర గుడ్డు ధర రూ.5.10కి చేరింది. అయితే ఈ నెల మొదట్లో దీని ధర రూ.4.60గా ఉంది అంటున్నారు. ఇక షాపుల విషయానికి వస్తే.. గుడ్డు రూ.6.50 నుంచి రూ.7 వరకు అమ్ముతున్నారు. గుడ్ల ఉత్పత్తి తగ్గడం వల్ల ధరలు పెరిగాయని రైతులు అంటున్నారు. డిమాండ్ ఎక్కువగా ఉండటం కూడా ధరల పెరుగుదలకు ఒక కారణం అంటున్నారు. గుడ్ల ధరలు పెరుగుతుండటంతో రైతులు కోళ్లను అమ్మడానికి ఇష్టపడటం లేదు. తూర్పుగోదావరి జిల్లా నుండి ఇతర ప్రాంతాలకు గుడ్లు, మాంసం ఎగుమతి అవుతాయి. గతంలో రోజుకు కోటి గుడ్లు ఉత్పత్తి అయ్యేవి. కానీ ఇప్పుడు ఫారాలు తగ్గడంతో 80 లక్షల గుడ్లు మాత్రమే ఉత్పత్తి అవుతున్నాయి. వీటికి తోడు కోళ్ల పరిశ్రమకు దాణా ధరలు పెరగడం ఆందోళన కలిగిస్తోందట. నెల రోజుల క్రితం రూ.30 ఉన్న సోయా ధర ఇప్పుడు రూ.42 దాటింది అంటున్నారు. మొక్కజొన్న, వరినూక ధరలు కూడా పెరిగాయి.. ఇథనాల్ పరిశ్రమల్లో వీటి వాడకం పెరగడంతో ఈ పరిస్థితి వచ్చింది అంటున్నారు. కోళ్లు, చేపలు, పశువుల దాణా ధరలు పెరిగాయి.. మొక్కజొన్న, వరి ధాన్యం ఎగుమతి అవుతాయనే వార్తలు పరిశ్రమను కలవంపెడుతున్నాయట.

# ఖమ్మంలో ముగ్గురు ఉన్నప్పుడు.. నల్గొండలో ఉంటే తప్పేంటి..?

మునుగోడు: ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తన మంత్రి పదవిపై మరోసారి హాట్ కామెంట్స్ చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేదని, నియోజకవర్గానికి నిధులు విడుదల చేయడం లేదని ఆయన ఆరోపించారు. తన అన్నకు మంత్రి పదవి ఉంటే తనకు ఇవ్వకూడదనే నిబంధన ఉందా? అని ప్రశ్నించారు. మునుగోడు ప్రజలకు అన్యాయం జరిగితే తాను సహించబోనని ఆయన హెచ్చరించారు. ఖమ్మం జిల్లా నుంచి ముగ్గురు మంత్రులు ఉన్నప్పుడు.. నల్గొండ జిల్లా నుంచి ఉంటే తప్పేంటని ఆయన ప్రశ్నించారు.

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యవహారం కాంగ్రెస్ పార్టీలో, రేవంత్ సర్కార్‌లో తీవ్ర చర్చనీయాంశంగా మారుతోంది. గత కొంత కాలంగా మంత్రి పదవి కోసం పట్టుపడుతున్న ఆయన.. సీఎం రేవంత్ సహా.. పార్టీపై



విమర్శనాస్త్రాలు సంధిస్తున్నారు. తనకు ఎన్నికలకు ముందు మంత్రి పదవి ఇస్తామని చెప్పి మాట తప్పుతున్నారని.. తన నియోజకవర్గానికి నిధులు కూడా విడుదల చేయటం లేదని బహిరంగంగానే ఘాటు వాఖ్యలు చేస్తున్నారు.

తాజాగా.. మరోసారి రాజగోపాల్ రెడ్డి హాట్ కామెంట్స్ చేశారు. మునుగోడు నియోజవర్గం లోని ఎలగలగూడెంలో నూతనంగా నిర్మించిన పంచాయతీ భవన నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ఘాటు వ్యాఖ్యలు చేశారు. తన అన్న కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి మంత్రి పదవి ఉంటే తనకు మంత్రి పదవి ఇవ్వకూడదనే రూల్ ఉందా? అని రాజగోపాల్ రెడ్డి ప్రశ్నించారు. ఎన్నికలకు ముందు మాట ఇచ్చే టైంలో ఈ విషయం తెలియదా అని నిలదీశారు. 'మునుగోడు ప్రజలకు అన్యాయం జరిగితే రాజగోపాల్ రెడ్డికి అన్యాయం జరిగినట్టే. నాకు అన్యాయం జరిగితే ఫర్వాలేదు కానీ మునుగోడు ప్రజలకు అన్యాయం చేయొద్దని గత ప్రభుత్వానికి చెప్పినా.. ఇప్పుడు కూడా చెప్తున్నా.. మీరు మాటిచ్చారు. ఇచ్చినప్పుడు ఇవ్వండి కానీ అప్పటి వరకు మాత్రం మునుగోడు అభివృద్ధికి సహకరించి ఒక్క రూపాయి కూడా నిధుల విడుదలను ఆపొద్దు. ఇస్తామన్నమాట ఆలస్యమైంది.. సమీకరణాలు కుదరడం లేదు అంటున్నారు. సమీకరణాలు ఎందుకు కుదరటం లేదు?. ఎవరు అడ్డుకుంటున్నారు రాకుండా..? నన్ను పార్టీలోకి తీసుకున్నప్పుడు తెలియదా? మేము ఇద్దరం అన్నదమ్ములం ఉన్నామని' అని రాజగోపాల్ రెడ్డి ప్రశ్నించారు.

## హైదరాబాద్ రోడ్లకింద చెరువులు..

ఇక వర్షం పడినా నో టెన్షన్, ట్రాఫిక్ సమస్యకు చెక్



హైదరాబాద్: వరద ముంపు నివారణకు జీహెచ్ఎంసీ కీలక చర్యలు చేపట్టింది. నగర రహదారుల కింద భారీ భూగర్భ నీటి సంపులను నిర్మిస్తోంది. ఇప్పటికే 10 చోట్ల నిర్మాణం పూర్తయిందింది. మరిన్ని ప్రాంతాల్లో వీటిని నిర్మించేందుకు జీహెచ్ఎంసీ కసరత్తు మొదలుపెట్టింది.

హైదరాబాద్ నగరంలో చిన్న వర్షం పడినా రోడ్లపై వరద నీరు చేరుతోంది. రహదారులు చెరువుల్లా మారి ట్రాఫిక్ సమస్యగా మారుతోంది. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం జీహెచ్ఎంసీ కీలక నిర్ణయం తీసుకంది. నగర రహదారుల కింద భారీ భూగర్భ నీటి సంపులను (రెయిన్ వాటర్ హెూల్డింగ్ స్ట్రక్చర్స్) నిర్మిస్తోంది. ఇది రోడ్లపై నీరు నిలవకుండా చూడటమే కాకుండా, భూగర్భ జలాలను పెంచడానికి కూడా దోహదపడుతుంది. ఈ భూగర్భ సంపుల నిర్మాణం వల్ల రెండు ప్రధాన ప్రయోజనాలు ఉంటాయి. మొదటిది రహదారులపై నీరు నిలిచిపోకుండా నేరుగా సంపుల్లోకి వెళ్లిపోతుంది. దీంతో ట్రాఫిక్ సమస్యలు తగ్గుతాయి. రెండోది సంపుల్లో నిలిచిన నీరు ఇంకిపోయేందుకు వీలుగా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. సంపులోని ఇంజెక్షన్ బోర్లు ద్వారా నీరు భూమిలోకి చేరి, భూగర్భ జలమట్టం పెరిగేందుకు సహాయపడుతుంది.

ఒక్కో సంపు కనీసం 2.65 లక్షల లీటర్ల నుంచి 10.4 లక్షల లీటర్ల నీటిని నిల్వ చేయగలదు. 15 నుంచి 20 అడుగుల లోతులో, అందుబాటులో ఉన్న స్థలాన్ని బట్టి వివిధ విస్తీర్ణాల్లో వీటిని నిర్మిస్తున్నారు. సంపుల్లోని నీరు భూమిలోకి ఇంకడానికి 60 నుంచి 120 అడుగుల లోతైన ఇంజెక్షన్ బోర్లు ఏర్పాటు చేస్తున్నారు. కొన్ని సంపులకు ఆటోమేటిక్‌గా ఆన్ అయ్యే మోటార్లు ఉన్నాయి. సంపు నిండినప్పుడు మోటార్ ఆన్ అయి, నీటిని సమీపంలోని నాలాలు లేదా చెరువుల్లోకి పంప్ చేస్తుంది. ఈ సంపులకు కాంక్రీట్ గోడలు, పైన వాహనాల రాకపోకలకు అనుగుణంగా బలమైన స్లాబ్ నిర్మిస్తున్నారు. నీరు లోపలికి వెళ్లడానికి వీలుగా స్లాబ్ మధ్యలో ఇనుప గ్రిల్స్ ఏర్పాటు చేస్తున్నారు. నగరంలో వరద నిలిచే 144 ప్రాంతాలను గుర్తించిన అధికారులు.. అత్యంత సమస్యాత్మకమైన 50 ప్రాంతాలపై దృష్టి పెట్టారు. తొలి దశలో 23 చోట్ల నిర్మాణం చేపట్టాలని భావించినా.. భూగర్భంలో పైపులైన్లు వంటి అవాంతరాల వల్ల 11 చోట్ల పనులు ప్రారంభించారు.

10 చోట్ల నిర్మాణం పూర్తయింది, మరోచోట పనులు తుది దశలో ఉన్నాయి. సచివాలయం, సోమాజిగూడలోని కేసీపీ జంక్షన్, రాజ్‌భవన్ సమీపంలోని లేక్ వ్యూ గెస్ట్‌హౌస్, పీవీ ఎక్స్‌ప్రెస్ వే పిల్లర్ నంబర్ 264 వంటి కీలక ప్రాంతాల్లో ఈ సంపులు విజయవంతంగా పనిచేస్తున్నాయి.

## ఈ 7 ట్రైన్లు సికింద్రాబాద్ నుంచే రాకపోకలు

చర్లపల్లికి వెళ్లకండి

హైదరాబాద్: సెప్టెంబర్ 7 నుంచి ఏడు ముఖ్యమైన ఎక్స్‌ప్రెస్ రైళ్లను తిరిగి సికింద్రాబాద్ నుంచే సౌత్ సెంట్రల్ రైల్వే నడపనుంది. ప్రయాణికులకు మరింత సౌకర్యం కలిగించేలా మరిన్ని రైళ్లను కూడా తిరిగి నడిపే అవకాశం ఉంది.

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనుల కారణంగా గత కొద్ది నెలలుగా ఆ స్టేషన్ నుంచి పలు రైళ్ల రాకపోకలు నిలిచిపోయాయి. దక్షిణ మధ్య రైల్వే (ఎస్‌సీఆర్) చేపట్టిన రూ.700 కోట్ల విలువైన పునరుద్ధరణ పనులు జరుగుతున్న నేపథ్యంలో.. అనేక రైళ్లను చర్లపల్లి నుంచి మళ్లించడంతో జంట నగరాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ సమస్యను గుర్తించిన రైల్వే అధికారులు, ప్రయాణీకుల డిమాండ్, తగ్గిన ఆదాయాన్ని దృష్టిలో ఉంచుకుని కీలక నిర్ణయం తీసుకున్నారు.

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌లో కొన్ని ప్లాట్‌ఫారాల పునరుద్ధరణ పనులు పూర్తయిన



కారణంగా అత్యధిక డిమాండ్ ఉన్న 7 ఎక్స్‌ప్రెస్ రైళ్లను తిరిగి సికింద్రాబాద్ నుంచే నడపాలని ఎస్‌సీఆర్ నిర్ణయించింది. ఈ నిర్ణయం వచ్చే నెల సెప్టెంబర్ 7వ తేదీ నుంచి అమల్లోకి రానుంది. ఈ రైళ్లు గత ఏప్రిల్ నుంచి సికింద్రాబాద్, బేగంపేట్ స్టేషన్లకు బదులుగా చర్లపల్లి, అమ్ముగూడ, సనత్‌నగర్ మీదుగా నడుస్తున్నాయి. ఇప్పుడు అవి పాత రూట్లలోనే ప్రయాణికులకు అందుబాటులోకి వస్తాయి. జన్మభూమి ఎక్స్‌ప్రెస్ ట్రైన్, శాతావహన, ఎల్‌టీటీ, హడాప్సర్, షిర్డీ వీక్లీ వయు సాయినగర్- కాకినాడ, షిర్డీ వీక్లీ వయా మచిలీపట్నం-సాయినగర్, వాస్కోడగామా ఎక్స్‌ప్రెస్ ట్రైన్లు సెప్టెంబర్ 7-15 నుంచి సికింద్రాబాద్ స్టేషన్ నుంచే బయల్దేరనున్నాయి.

మొత్తం 25కి పైగా రెగ్యులర్ ట్రైన్లు, 50 ప్రత్యేక రైళ్లు ఇప్పటివరకు మళ్లించారు. అయితే, దశలవారీగా మిగిలిన రైళ్లను కూడా సికింద్రాబాద్ నుంచి పునరుద్ధరించే అవకాశాలు ఉన్నాయి. తిరిగి సికింద్రాబాద్ నుంచి నడిచే ఈ రైళ్ల వేళల్లో ఎలాంటి మార్పులు ఉండవని అధికారిక వర్గాలు వెల్లడించాయి. తాత్కాలికంగా చర్లపల్లిలో ఏర్పాటు చేసిన అదనపు స్టాపేజీ కొనసాగే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఈ నిర్ణయంతో సికింద్రాబాద్, బేగంపేట్ స్టేషన్లపై ఆధారపడే ప్రయాణికులు ఇకపై చర్లపల్లికి వెళ్లే అవసరం లేకుండా ప్రయాణాన్ని సులభతరం చేసుకోవచ్చు.

## నాలుగైదు రోజుల్లోనే..!



తెలంగాణ: సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణపై కొనసాగుతున్న సందిగ్ధత తొలగిం చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైంది. బీసీ రిజర్వేషన్లపై రాష్ట్రపతి వద్ద ఆర్డినెన్స్ పెండింగ్‌లో ఉండగా.. ఈ నెల 16 లేదా 17న కాంగ్రెస్ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశం నిర్వహించాలని సీఎం రేవంత్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ నిర్ణయించారు. అంతేకాకుండా, పార్టీలో ఖాళీగా ఉన్న నామినేటెడ్ పోస్టులను త్వరగా భర్తీ చేయాలని నిర్ణయించారు.

తెలంగాణలో సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణపై సస్పెన్స్ కొనసాగుతోంది. సెప్టెంబర్ 30 లోగా ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు సర్కార్‌కు డెడ్‌లైన్ విధించగా.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇచ్చే ఆర్డినెన్స్ ప్రస్తుతం రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉంది. మరోవైపు ఆశావాహులు ఎన్నికల కోసం ఎదురు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో సర్కార్ నుంచి కీలక అప్డేట్ వచ్చింది. స్థానిక సంస్థలు ఎన్నికల నిర్వహణ, బీసీ రిజర్వేషన్లపై అధికార కాంగ్రెస్ పార్టీ త్వరలో కీలక నిర్ణయం తీసుకోనుంది. ఈ అంశాలపై చర్చించేందుకు మరో నాలుగైదు రోజులు అంటే ఈ నెల 16 లేదా 17న రాష్ట్ర కాంగ్రెస్ రాజకీయ వ్యవహారాల కమిటీ (పీఏసీ) సమావేశం నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ నిర్ణయించారు. సోమవారం జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో జరిగిన గంటన్నర చర్చలో ఈ కీలక అంశాలపై ఇద్దరు నేతలు లోతైన సంప్రదింపులు జరిపారు. పీఏసీ సమావేశంలో 42 శాతం బీసీ రిజర్వేషన్లతో పాటు సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికలను ఎప్పుడు నిర్వహించాలనే దానిపై నాయకుల అభిప్రాయాలను తీసుకోవాలని నిర్ణయించారు. మెజారిటీ అభిప్రాయాల ఆధారంగానే ఎన్నికల నిర్వహణ, బీసీ రిజర్వేషన్లపై తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. స్థానిక సంస్థల ఎన్ని కల్లో పార్టీ విజయం సాధించడానికి నాయకు లంతా సమష్టిగా కృషి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి, మహేశ్‌కుమార్‌గౌడ్ నిర్ణయించారు. ఎమ్మెల్యేల ప్రాతినిధ్యం లేని నియోజకవర్గాల్లో ఇన్‌ఛార్జులు, సమన్వయకర్తలు, గత ఎన్నికల్లో ఓడిపోయిన అభ్యర్థులు కలిసి పనిచేసేలా చూడాలన్నారు. అంతేకాకుండా, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న నామినేటెడ్ పోస్టులను త్వరగా భర్తీ చేయాలని నిర్ణయించారు. పార్టీ అంతర్గత సర్వేల్లో ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల ప్రచారంలో వెనుకబడిన నాయకులతో మాట్లాడాలని సీఎం సూచించారు.

పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడేవారిపై చర్యలు తీసుకోవాలని కూడా సమావేశంలో చర్చించారు. ఈ సమావేశంలో జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నిక వ్యూహాలపై కూడా చర్చించారు. ఈ ఉప ఎన్నికలో పోటీ చేయడానికి పలువురు ఆసక్తి చూపుతున్న నేపథ్యంలో.. అర్హులైన ముగ్గురి పేర్లను ఎంపిక చేసి అధిష్ఠానానికి పంపాలని పీసీసీ అధ్యక్షుడు నిర్ణయించినట్లు సమాచారం.

## యూనిటీ మాల్.. 50 అంతస్తుల్లో టవర్..!

హైదరాబాద్: హైదరాబాద్ నగరంలో మరో ఐకానిక్ బిల్డింగ్ అందుబాటులోకి రానుంది. గచ్చిబౌలిలో అత్యాధునిక మౌలిక సదుపాయాలతో కూడిన యూనిటీ మాల్ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఒక జిల్లా- ఒక ఉత్పత్తి ' పథకం కింద ఈ ప్రాజెక్టును చేపట్టను న్నారు. రాయదుర్గం ప్రాంతంలోని తెలంగాణ లెదర్ ఇండస్ట్రీస్ ప్రమోషన్ కార్పొరేషన్ లిమిటెడ్ ప్రాంగణంలో ఉన్న 5.16 ఎకరాల స్థలంలో 50 అంతస్తుల టవర్‌ను నిర్మించాలని సర్కార్ నిర్ణయించింది. దీని అంచనా వ్యయం సుమారు రూ.1,500 కోట్లు. ఈ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే రూ.202 కోట్లు కేటాయిం చగా.. అందులో రూ.101 కోట్లు విడుదల చేసింది. ప్రాజెక్టు వేగవంతంపై దృష్టి సారించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇటీవల ఉన్నతాధికా రులతో సమీక్ష సమావేశం నిర్వహించి, పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. పీపీపీ విధానంలో త్వరితగతిన టెండర్ల ప్రక్రియ పూర్తి చేసి 2027 నాటికి నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నా రు. ప్రాజెక్టు పురోగతిపై కేంద్రంలోని డిపార్ట్ మెంట్ ఫర్ ప్రమోషన్ ఆఫ్ ఇండస్ట్రీ అండ్ ఇంట ర్నల్ ట్రేడ్ తరచుగా సమీక్షిస్తోంది. విడుదలైన నిధులను 2026 మార్చి 31లోగా ఖర్చు చేయాల ని కేంద్రం సూచించింది. స్థానిక కళాకారులు, చేనేత కార్మికుల ఆర్థిక పరిస్థితిని బలోపేతం చేయ డమే ఈ పథకం ప్రధాన లక్ష్యం. వైవిధ్యభరితమైన సాంస్కృతిక ఉత్పత్తులను ఒకే వేదికపై ప్రదర్శిం చడం ద్వారా జాతీయ, అంతర్జాతీయ మార్కెట్లలో వాటికి గుర్తింపు తీసుకురావడం ఈ మాల్‌ల ఉద్దేశం. ఉపాధి అవకాశాలు పెరగడంతో, కీలక వాణిజ్య కేంద్రంగా మారుతుందని ప్రభుత్వం ఆశిస్తోంది.

## ఎలివేటెడ్ కారిడార్.. పనులు షురూ...



హైదరాబాద్: నగరం నుంచి ఉత్తర తెలంగాణ జిల్లాలకు వెళ్లే వాహనదారులకు త్వరలో ట్రాఫిక్ కష్టాలు తీరనున్నాయి. నగరంలో రెండు ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి హెచ్ఎండీఏ సిద్ధమైంది. సికింద్రాబాద్ ప్యారడైజ్ నుంచి బోయిన్‌పల్లి, జేబీఎస్ నుంచి శామీర్‌పేట వరకు ఈ కారిడార్లు నిర్మించనున్నారు. ప్రస్తుతం ఒక కారిడార్ పనులు ప్రారంభమయ్యాయి. వీటి ద్వారా సిద్దిపేట, కరీంనగర్, గజ్వేల్ వంటి ప్రాంతాలకు సులభంగా చేరుకోవచ్చు. ఈ ప్రాజెక్టులు పూర్తయితే ట్రాఫిక్ సమస్య గణనీయంగా తగ్గుతుంది.

హైదరాబాద్ నుంచి ఉత్తర తెలంగాణ జిల్లాలకు ప్రయాణం చేసేవారికి తీపి కబురు. త్వరలో ట్రాఫిక్ కష్టాలు తీరి.. సాఫీగా ప్రయాణాలు సాగనున్నాయి. నగరంలో ట్రాఫిక్ సమస్యను తగ్గించడానికి హెచ్ఎండీఏ ప్రతిష్టాత్మకంగా రెండు ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి సిద్ధమైన సంగతి తెలిసిందే. సికింద్రాబాద్ ప్యారడైజ్ నుంచి బోయిన్‌పల్లి మెదటి దశ ఎలివేటెడ్ కారిడార్, రెండో దశలో జేబీఎస్- శామీర్‌పేట ఎలివేటెడ్ కారిడార్ ప్రతిపాదించారు. ఇందులో ప్యారడైజ్ - బోయిన్‌పల్లి పనులు ప్రారంభమయ్యాయి.

బోయిన్‌పల్లి డెయిరీ ఫామ్ వరకు 5.4 కిలోమీటర్ల మేర నిర్మించనుండగా.. దీని అంచనా వ్యయం రూ. 1550 కోట్లు. ఈ ప్రాజెక్టులో భాగంగా అధికారులు భూసార పరీక్షలు నిర్వహిస్తున్నారు. మూడు నెలల్లో ఈ పరీక్షలు పూర్తి చేసి.. వాటి ఫలితాల ఆధారంగా పిల్లర్ల నిర్మాణాన్ని ప్రారంభించనున్నారు. ఈ కారిడార్ నిర్మాణానికి డిఫెన్స్‌కు చెందిన 113.48 ఎకరాల భూమి అవసరం. దీని కోసం డిఫెన్స్ విభాగంతో ఇప్పటికే ఒప్పందం కుదిరింది, భూసేకరణ పనులు కొనసాగుతున్నాయి. ఈ కారిడార్ మార్గంలో బేగంపేట ఎయిర్‌పోర్ట్ ఉండటం వల్ల బాలాంరాయ్ వద్ద 600 మీటర్ల అండర్‌గ్రౌండ్ టన్నెల్ నిర్మించనున్నారు. దీనికి ఎయిర్‌పోర్ట్ అథారిటీ నుంచి అనుమతి లభించింది. ఈ కారిడార్ పూర్తయితే సికింద్రాబాద్ నుంచి బొల్లారం మీదుగా వెళ్లే ట్రాఫిక్ రద్దీ తగ్గుతుంది.

రెండో కారిడార్ జేబీఎస్ నుంచి శామీర్‌పేట వద్ద ఔటర్ రింగ్ రోడ్డును కలిపేలా 18 కిలోమీటర్ల మేర నిర్మించబడుతుంది. దీని అంచనా వ్యయం దాదాపు రూ. 2000 కోట్లు. ఈ ప్రాజెక్టు పనులను కూడా త్వరలో ప్రారంభించడానికి అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. డిఫెన్స్ భూముల బదలాయింపు ఒప్పందం పూర్తయిన తర్వాత భూసార పరీక్షలు నిర్వహించి పనులను ప్రారంభిస్తారు. హకీంపేట ఎయిర్‌ఫోర్స్ ట్రైనింగ్ సెంటర్ దగ్గర 500 మీటర్ల అండర్‌గ్రౌండ్ టన్నెల్ నిర్మించనున్నారు. ఈ కారిడార్ పూర్తయితే, సికింద్రాబాద్ నుంచి సిద్దిపేట, కరీంనగర్, గజ్వేల్ వంటి ప్రాంతాలకు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ప్రయాణం చేయవచ్చు. ఈ కారిడార్ నిర్మాణం కోసం కంటోన్మెంట్ పరిధిలో సుమారు 10 కిలోమీటర్ల మేర ప్రహరీ గోడను నిర్మించనున్నారు. ఈ ఎలివేటెడ్ కారిడార్లు పూర్తయితే హైదరాబాద్ నగరంలో ట్రాఫిక్ సమస్య గణనీయంగా తగ్గుతుందని, ప్రయాణికులకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఉత్తర తెలంగాణ జిల్లాల ప్రజలు ట్రాఫిక్ చిక్కులు లేకుండా ప్రయాణం చేసే వీలుంటుంది.



## మార్కుల విధానంపై విద్యాశాఖ కీలక నిర్ణయం..

తెలంగాణ: ఈ సంవత్సరం పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు విద్యాశాఖ కీలక నిర్ణయాన్ని ప్రకటించింది. పరీక్షల మార్కుల విషయంలో ఈ సారి కూడా పాత విధానాన్నే కంటన్యూ చేస్తామని తెలిపింది. ఈమేరకు పాఠశాల విద్యాశాఖ ఉత్తర్వులు కూడా జారీ చేసింది. 100 మార్కుల సబ్జెక్టులో 80 మార్కులు మెయిన్ పరీక్షకు అంటే.. వార్షిక పరీక్ష 80 మార్కులకు నిర్వహించనున్నారు. ఇక మిగిలిన 20 మార్కులు ఇంటర్నల్ పరీక్షల ద్వారా కేటాయిస్తారు. అంటే పాఠశాల టీచర్లే ఆయా సబ్జెక్టులకు 20 మార్కులను ఇంటర్నల్ మార్క్స్ కింద వేస్తారు. తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 5 లక్షల మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షల కోసం ఎదురు చూస్తున్నారు. గత ఏడాది నవంబర్‌లో విద్యాశాఖ కీలక నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. ఇంటర్నల్ మార్కులను ఎత్తేశామని తెలిపింది. కానీ ఇటీవల ఢిల్లీలో జాతీయ విద్యా పరిశోధన, శిక్షణ మండలి నిర్వహించిన వర్క్‌షాప్‌లో విద్యా శాఖ తీసుకున్న ఈ నిర్ణయంపై పలు ప్రశ్నలు తలెత్తడంతో పునరాలోచనలో పడింది.

చివరకు పదో తరగతి పరీక్షల విధానంపై తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంది. ఇంటర్నల్ మార్కులను రద్దు చేయాలనే ఆలోచనను వాయిదా వేసింది. దీంతో విద్యార్థులకు ఈ సంవత్సరం కూడా పాత పద్ధతిలోనే పరీక్షలు జరుగుతాయి. 80 మార్కులకు రాత పరీక్ష, 20 మార్కులకు ఇంటర్నల్ మార్క్స్ ఉండనున్నాయి. ఈ నిర్ణయం విద్యార్థులకు, తల్లిదండ్రులకు ఊరటనిచ్చింది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ బోర్డు ఆగస్టు 11న ఉత్తర్వులు జారీ చేసింది.

ఇలా 2025-26 విద్యా సంవత్సరంలో పాత విధానాన్నే అమలు చేస్తామని తెలిపింది. 'గతంలో జారీ చేసిన ఆదేశాలను తాత్కాలికంగా నిలిపివేస్తున్నాం' అని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ మార్పులను వెంటనే అమలు చేయాలని హైదరాబాద్, వరంగల్ ఆర్డీజేలకు, అన్ని లకు ఆదేశాలు జారీ చేశారు. డైరెక్టర్, స్కూల్ ఎడ్యుకేషన్ ఈ నిర్ణయానికి ఆమోదం తెలిపారు.

అయితే.. ఉపాధ్యాయ సంఘాలు ఈ నిర్ణయంపై వేర్వేరు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నాయి. ప్రైవేట్ పాఠశాలల ఒత్తిడి వల్లే ప్రభుత్వం ఇలా చేసిందని ఆరోపిస్తున్నారు. ఇంటర్నల్ మార్కుల వల్ల ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నష్టం జరుగుతుందని వారు అంటున్నారు. ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు ఈ మార్కులు సులభంగా వస్తాయని వారి వాదన. కానీ.. ఈ విధానం కొనసాగడం వల్ల విద్యార్థులకు పరీక్షల్లో ఒత్తిడి తగ్గుతుందని విద్యా నిపుణులు చెబుతున్నారు. ప్రతీ ఏడాది పదో తరగతి పరీక్షలు మార్చి నెలలో నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. అయితే వార్షిక పరీక్షలకు ఇంకా సమయం ఉండటంతో ఇప్పటి నుంచే మంచి మార్కులు తెచ్చుకునేందుకు కసరత్తు ప్రారంభించారు విద్యార్థులు.

## ఖజానా జ్యువెలర్స్ నగలు దోచుకెళ్లిన దొంగలు




హైదరాబాద్: హైదరాబాద్ చందానగర్‌లో ఉన్న ఖజానా జ్యువెలర్స్ షోరూంలో కాల్పులు కలకలం రేపాయి. ఇవాళ ఉదయం జ్యువెలర్స్ సిబ్బందిపై దుండగులు కాల్పులకు తెగబడ్డారు. ముసుగు ధరించిన ఆరుగురు దుండగులు షాప్ తెరిచిన వెంటనే లోపలికి చొరబడ్డారు. దోపిడీని అడ్డుకోవడానికి ప్రయత్నించిన డిప్యూటీ మేనేజర్ కాళ్లపై రెండు రౌండ్లు కాల్పులు జరిపి గాయపరిచారు. సిబ్బందిపై కాల్పులు జరపడమే కాకుండా, షాపులోని సీసీ కెమెరాలపై కూడా కాల్పులు జరిపారు. గోల్డ్ లాకర్ కీస్ ఇవ్వాలని బెదిరింపులకు పాల్పడ్డారు. అనంతరం షోరూంలోని వెండి సామాగ్రి, నగలు దోచుకున్నారు. అనంతరం అక్కడి నుంచి పరారయ్యాడు. మిగతా సిబ్బంది గాయపడిన వారిని వెంటనే ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న పోలీసులు వెంటనే షోరూం వద్దకు చేరుకున్నారు. ఘటనా స్థలాన్ని పరిశీలించి ఆధారాలు సేకరించారు. కాల్పులు జరిపి దుండగులు జహీరాబాద్ వైపు పారిపోయినట్లు పోలీసులు తెలిపారు. దోపిడీదారులు కేవలం 1 కేజీ వెండిని మాత్రమే తీసుకెళ్లినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైంది. ఈ ఘటనపై సైబరాబాద్ పోలీసులు వెంటనే అప్రమత్తమయ్యారు. 10 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నిందితులను పట్టుకునేందుకు తెలంగాణ సరిహద్దు జిల్లాల్లో హై-అలెర్ట్ ప్రకటించారు. అన్ని చెక్‌పోస్టులను అప్రమత్తం చేశారు. ఉదయాన్నే జరిగిన ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. వాణిజ్య ప్రాంతాల భద్రతపై ఆందోళనలకు దారితీసింది. షాపు యజమానులు భద్రతా చర్యలను పెంచాలని పోలీసులు సూచించారు.

ఉదయం 10.40 గంటల సమయంలో దోపిడి దొంగలు లోపలికి ప్రవేశించనినట్లు షోరూం ఎగ్జిగ్యూటివ్ మేనేజర్ సులేమాన్ మేనేజర్ తెలిపారు. ముందు కస్టమర్లు అనుకున్నామని.. అందరూ మాస్కులు వేసుకొని ఉండటంతో అప్రమత్తమైనట్లు చెప్పారు. రావటం రావటమే తమ మేనేజర్ తొడపై కాల్పులు జరిపినట్లు తెలిపారు. దీంతో సిబ్బందితో సహా.. అందరం బయపడినట్లు వెల్లడించారు. ఈరోజే తమకు చివరి రోజు అన్నట్లు భయపడినట్లు వెల్లడించారు. అందరూ డబుల్ షర్ట్స్ వేసుకున్నరని.. ఎక్కడ్నుంచి వచ్చారో తెలియదు.. సడెన్‌గా వచ్చారన్నారు. మమ్మల్ని తిట్టడంతోపాటు, చేయి కూడా చేసుకున్నారని ఎగ్జిగ్యూటివ్ మేనేజర్ సులేమాన్ వెల్లడించారు.



# సెంటిమెంట్ కంటిన్యూ..

దర్శక ధీరుడు రాజమౌళి తన సినిమాల్లో హీరోల మెడలో లాకెట్లను డిజైన్ చేయించడం ఒక సెంటిమెంట్ గా భావిస్తారని తెలుస్తోంది. SSMB29' లో మహేష్ బాబు కోసం త్రిశూలం, ఢమరుకం, నంది కలిగిన లాకెట్‌ను ప్రత్యేకంగా తయారు చేయించారు. ఈ లాకెట్ పోస్టర్ విడుదలైన వెంటనే ట్రెండింగ్ అవ్వడంతో, ఒక ఈ-కామర్స్ సైట్ దీనిని విక్రయిస్తుండటం విశేషం. రాజమౌళి సెంటిమెంట్ మరో బ్లాక్ బస్టర్ విజయాన్ని అందిస్తుందని అభిమానులు భావిస్తున్నారు.

దర్శక ధీరుడు ఎస్.ఎస్ రాజమౌళి తన సినిమాల విషయంలో ఎంత పర్ఫెక్ట్ గా ఉంటారనేది ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. సినీ ఇండస్ట్రీలో అందరికీ సెంటిమెంట్స్ ఉన్నట్లే, మన జక్కన్నకి కూడా కొన్ని చిన్న చిన్న సెంటిమెంట్లు ఫాలో అవుతుంటారు. ఆయన సినిమాల్లో కొన్ని కామన్ పాయింట్స్ ఉంటాయి. మనం సరిగ్గా గమనిస్తే, హీరో పాత్రల కోసం స్పెషల్ లాకెట్స్ ని డిజైన్ చేయిస్తుంటారనే సంగతి అర్ధమవుతుంది. ఇప్పుడు SSMB29" మూవీకి కూడా రాజమౌళి అదే రిపీట్ చేస్తున్నారు.

రాజమౌళి తెరకెక్కించిన 'సింహాద్రి' సినిమాలో జూనియర్ ఎన్టీఆర్ మెడలో పులిగోరుతో ఉన్న తాడు ఉంటుంది. 'సై' చిత్రంలో హీరో నితిన్ రెండు మూడు లాకెట్స్ వేసుకొని కనిపిస్తారు. ఫైట్ సీన్స్ లో ఒకరమైన లాకెట్, సాంగ్స్ లో ఇంకో విధమైన లాకెట్ ధరించి ఉంటారు. 'ఛత్రపతి' సినిమాలో ప్రభాస్ మెడలో శంఖంతో ఉన్న లాకెట్ కనిపిస్తుంది. 'విక్రమార్కుడు' సినిమాలో రవితేజ పోషించిన అత్తిలి సత్తిబాబు క్యారక్టర్ ఒక తాయిత్తు కట్టుకొని కనిపిస్తాడు. 'మగధీర' మూవీలో రామ్ చరణ్ మెడలో కూడా లాకెట్ ఉంటుంది.

'యమదొంగ'లో ఎన్టీఆర్ మెడలో ఒక రౌండ్ లాకెట్ కనిపిస్తుంది. 'మర్యాదరామన్న' చిత్రంలో సునీల్, 'ఈగ'లో నాని కూడా మెడలో ఏదో ఒక లాకెట్ తోనే కనిపిస్తారు. 'బాహుబలి' సినిమాలోనూ రాజమౌళి ఇదే పద్ధతి ఫాలో అయ్యాడు. ప్రభాస్ పోషించిన శివుడు పాత్ర మెడలో శివలింగం లాకెట్ ఉన్న దారం ఉంటుంది. SSMB29' మూవీలో రామ్ చరణ్ మెడలో ఓం అనే సింబల్ తో చేసిన లాకెట్ వేసుకుంటారు. కొమురం భీమ్ పాత్రలో తారక్ మెడలో పులిగోరుతో ఉన్న ఓ గొలుసు ఉంటుంది. అక్తర్ గా వేషధారణ మార్చుకున్న తర్వాత తాయిత్తు లాంటి లాకెట్ కనిపిస్తుంది.

రాజమౌళి ప్రస్తుతం మహేష్ బాబుతో ఓ గ్లోబ్ ట్రాటింగ్ మూవీ తెరకెక్కిస్తున్న విషయం అందరికీ తెలిసిందే. ఇటీవల మహేష్ బాబు పుట్టినరోజు సందర్భంగా అధికారికంగా ఈ చిత్రాన్ని ప్రకటించారు. మహేష్ లుక్ కనిపించకుండా ఓ స్పెషల్ పోస్టర్ ను రిలీజ్ చేశారు. SSMB29' సినిమాలో జక్కన్న ఓ కొత్త లాకెట్ డిజైన్ చేయించారు. దాన్ని ఒక రుద్రాక్ష మాలకు జోడించి మహేష్ మెడలో వేశారు. ఇది సినీ ప్రియులను ఎంతగానో ఆకట్టుకుంటోంది. మహేష్ బాబుతో ఫారెస్ట్ బ్యాక్ డ్రాప్ యాక్షన్ అడ్వెంచర్ మూవీ చేస్తున్నట్లుగా రాజమౌళి ఇది వరకే క్లారిటీ ఇచ్చారు. ఇండియన్ మైథాలజీతో లింక్ చేస్తూ సరికొత్త కథను చెప్పబోతున్నారని చాలా రోజులుగా ప్రచారం జరుగుతోంది. SSMB29' అనౌన్స్ మెంట్ పోస్టర్ లో మహేష్ బాబు మెడలో లాకెట్ చూసి, ఆయన పరమ శివుని భక్తుడిగా కనిపిస్తారేమో అనే సందేహాలు వ్యక్తం చేస్తున్నారు.



# బ్రహ్మానందం ఇంట్లో చరణ్ దంపతుల సందడి..

గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్, భార్య ఉపాసనతో కలిసి కామెడీ కింగ్ బ్రహ్మానందం ఇంటిని సందర్శించారు. బ్రహ్మానందం చిన్న కుమారుడు డాక్టర్ సిద్ధార్థ్ దంపతులకు ఇటీవలే బిడ్డ పుట్టడంతో ఆయన మరోసారి తాత అయ్యారు. ఈ శుభ సందర్భంలో ఆదివారం మధ్యాహ్నం చరణ్, ఉపాసన వారింటికి వెళ్లి సడెన్ సర్‌ప్రైజ్ ఇచ్చారు. కుటుంబసభ్యులను ఆప్యాయంగా పలకరిస్తూ, బ్రహ్మానందాన్ని గట్టిగా హత్తుకున్న చరణ్ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అభిమానులు ఫోటోలను షేర్ చేస్తూ శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

తెలుగు సినీ పరిశ్రమలో బ్రహ్మానందం అంటే ఓ చరిత్ర. కొన్ని కోట్ల మందిని నవ్వించడానికే పుట్టిన కారణజన్ముడాయన. మూడు దశాబ్దాలుగా వందల చిత్రాల్లో నటించిన బ్రహ్మానందం అత్యధిక చిత్రాల్లో నటించిన యాక్టర్‌గా ఇప్పటికే గిన్నిస్‌బుక్‌లోకి ఎక్కారు. కొందరు నటిస్తే నవ్వు పుడుతుంది. కానీ బ్రహ్మానందాన్ని చూస్తేనే ఎవరైనా నవ్వాల్సిందే. ఆయన మొహంలోనే అంతటి శక్తి పెట్టాడేమో దేవుడు అనిపించక మానదు. వయసు మీద పడటంతో ఇటీవల కాలంలో సినిమాలు తగ్గించినా అప్పుడప్పుడూ ప్రేక్షకుల్ని పలకరిస్తూనే ఉన్నారు. అంతేకాదు సినిమా ఈవెంట్లకు హాజరవుతూ ప్రేక్షకులని అలరిస్తున్నారు. తాజాగా బ్రహ్మానందం ఇంట్లో గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ సందడి చేశారు. భార్య ఉపాసన తో కలిసి ఆయన ఇంటికెళ్లిన చరణ్.. కుటుంబసభ్యులను ఆప్యాయంగా పలకరించారు. బ్రహ్మానందం చిన్న కుమారుడైన డాక్టర్ సిద్ధార్థ్ దంపతులకు ఇటీవలే బిడ్డ జన్మించడంతో బ్రహ్మానందం మరోసారి తాత అయ్యారు. ఈ నేపథ్యంలోనే ఆదివారం మధ్యాహ్నం రామ్‌చరణ్, ఉపాసన వారింటికి వెళ్లి సడెన్ సర్‌ప్రైజ్ ఇచ్చారు. ఇందుకు సంబంధించిన ఫోటోలు సోషల్‌మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఆ ఫోటోల్లో బ్రహ్మానందాన్ని చరణ్ గట్టిగా హత్తుకున్న దృశ్యాలు నెటిజన్లను ఆకట్టుకుంటున్నాయి. సిద్ధార్థ్ వివాహం 2023, ఆగస్టులో హైదరాబాద్‌కి చెందిన ప్రముఖ డాక్టర్ పద్మజ వినయ్‌ల కుమార్తె ఐశ్వర్యతో జరిగింది. ఈ వివాహ వేడుకకు పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

ఇక బ్రహ్మానందం సినీ కెరీర్ విషయానికొస్తే... జంధ్యాల డైరెక్షన్‌లో తెరకెక్కిన 'అహ నా పెళ్లంట' చిత్రంతో సినీ రంగంలో అడుగుపెట్టిన ఆయన వివిధ భాషల్లో 1200కి పైగా చిత్రాల్లో నటించినందుకు 2010లో ఆయన గిన్నిస్‌బుక్ రికార్డుల్లోకి ఎక్కారు. కళా రంగానికి ఆయన చేసిన సేవలకు గాను 2009లో కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీతో సత్కరించింది. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేటు ప్రదానం చేసింది. ఇక ఆయన వివిధ సంఘాల నుంచి అందుకున్న పురస్కారాలు, అవార్డులకు లెక్కేలేదు. వాటి కోసం బ్రహ్మానందం తన ఇంట్లో ప్రత్యేకంగా ఓ గదినే కేటాయించారంటేనే అర్థం చేసుకోవచ్చు. ఇక సోషల్‌మీడియాలో బ్రహ్మానందం క్రేజ్ అంతా ఇంతా కాదు. ఒకరకంగా చెప్పాలంటే మీమర్స్ అందరూ ఆయన్ని దేవుడిగా వర్ణిస్తుంటారు. బ్రహ్మానందం కూడా వారిపై అంతే ప్రేమని చూపిస్తుంటారు.





# తెలుగు వెర్షన్‌లో సీన్స్‌కి కత్తెర

యంగ్ టైగర్ ఫ్యాన్స్ ఎంతో ఆతృతగా ఎదురు చూస్తున్న సినిమా 'వార్ 2'. జూనియర్ ఎన్టీఆర్, హృతిక్ రోషన్ ప్రధాన పాత్రల్లో నటించిన భారీ స్పై యాక్షన్ మూవీ ఇది. పేరుకి హిందీ సినిమా అయినప్పటికీ, తారక్ కారణంగా తెలుగులోనూ మంచి హైప్ క్రియేట్ అయింది. ఇప్పటికే రిలీజైన ప్రమోషనల్ కంటెంట్ కు అదిరిపోయే రెస్పాన్స్ వచ్చింది. ఆదివారం సాయంత్రం హైదరాబాద్ లో నిర్వహించిన ప్రీ రిలీజ్ ఈవెంట్ గ్రాండ్ సక్సెస్ అయింది. మరో మూడు రోజుల్లో థియేటర్లలోకి వార్ సీక్వెల్ వస్తుందనగా.. ఇప్పుడు సినీ ప్రియులను నిరాశకు గురి చేసే ఓ బ్యాడ్ న్యూస్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది.

'వార్ 2' సినిమాలో బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వానీ హీరోయిన్‌గా నటించిన సంగతి తెలిసిందే. ఆమె హృతిక్ రోషన్ కు జోడీగా కనిపించనున్నారు. వీరిద్దరి మధ్య షూట్ చేసిన ఓ పాటను ఈ మధ్యనే మేకర్స్ రిలీజ్ చేశారు. ఇందులో కియారా టూ పీస్ బికినీలో రచ్చ చేసింది. కొన్ని రోజుల పాటు ఆమె ఫోటోలు, వీడియోలు సోషల్ మీడియాని షేక్ చేశాయి. పెళ్లయినా ఏమాత్రం హద్దులు లేకుండా గ్లామర్ ట్రీట్ అందించడంపై నెటిజన్లు తెగ కామెంట్లు చేశాయి. కియారా బికినీ షాట్స్ బిగ్ స్క్రీన్ మీద దుమారం రేపుతాయని అందరూ భావించారు. అయితే ఆ సీన్స్ కి సెన్సార్ కత్తెర వేసినట్లుగా సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది.

'వార్ 2' చిత్రానికి సెన్సార్ బోర్డ్ మూడు భాషల్లోనూ 'యూ/ఏ' సర్టిఫికెట్ ఇచ్చింది. అంటే 16 ఏళ్ల కంటే పైబడిన వారందరూ ఈ సినిమా చూడొచ్చు. అయితే 'యూ/ఏ' ఇవ్వడానికి సెన్సార్ సభ్యులు కియారా అద్వానీ నటించిన ఆ బికినీ సీన్స్‌ను తొలగించాలని సూచించారట. లేకపోతే పెద్దలకు మాత్రమే పరిమితం చేసే 'ఎ' సర్టిఫికేట్ జారీ చెయ్యాల్సి వస్తుందని చెప్పారట. దీంతో 9 సెకన్ల పాటు ఉన్న ఆ సన్నివేశాలను కట్ చేశారట. ఎలాగూ టీజర్, సాంగ్ కారణంగా ఆ సీన్స్ వైరల్ అయ్యాయి కాబట్టి.. డిలీట్చేసినా ఇబ్బందేమీ ఉండదని మేకర్స్ భావించారట. ఇందులో నిజమెంతనేది తెలియదు కానీ.. ఫ్యాన్స్ మాత్రం ఈ వార్త చదివి కాస్త నిరాశ చెందుతున్నారు.

ఇదిలా ఉంటే, 'వార్ 2' హిందీ వెర్షన్ నిడివి 2 గంటల 53 నిమిషాల 24 సెకన్లు వస్తే.. తెలుగు, తమిళ వెర్షన్స్ మాత్రం 2 గంటల 51 నిమిషాల 44 సెకన్ల రన్ టైమ్ వచ్చింది. అంటే హిందీలో కంటే 2 నిమిషాల తక్కువ లెన్త్ తో తెలుగులో విడుదల కాబోతుందన్నమాట. దీంతో సినిమాలో ఏ సన్నివేశాలను తొలగించారో అని అభిమానులు ఆలోచిస్తున్నారు. ఏదేమైనా ఈ చిత్రం బాక్సాఫీస్ దగ్గర బ్లాక్ బస్టర్ గా నిలవడం ఖాయమని సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు.



'కేరాఫ్ కంచరపాలెం' ,'ఉమా మహేశ్వర ఉగ్ర రూపస్య' వంటి చిత్రాలతో దర్శకుడిగా మంచి గుర్తింపు తెచ్చుకున్న వెంకటేశ్ మహా చాలా రోజుల గ్యాప్ తర్వాత తన కొత్త సినిమాను ప్రకటించాడు. ఆర్‌బీ అనే వర్కింగ్ టైటిల్‌తో రాబోతున్న ఈ సినిమాలో సత్యదేవ్ కథానాయకుడిగా నటించబోతుండగా.. జీఎంబీ, శ్రీచక్ర ఎంటర్‌టైనమెంట్స్ బ్యానర్‌లపై మహేశ్‌బాబు, అనురాగ్ రెడ్డి నిర్మించబోతున్నారు. ఈ చిత్రం ఫస్ట్ లుక్‌ని మంగళవారం విడుదల చేయనున్నారు. 'కేరాఫ్ కంచరపాలెం' 'ఉమా మహేశ్వర ఉగ్ర రూపస్య' వంటి చిత్రాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు దర్శకుడు వెంకటేష్ మహా . ఇప్పుడు ఆయన టాలెంటెడ్ యాక్టర్ సత్యదేవ్‌తో ఓ ప్రాజెక్టుని ప్రకటించారు.అనే వర్కింగ్ టైటిల్‌తో రాబోతున్న ఈ చిత్రాన్ని జీఎంబీ, శ్రీచక్ర ఎంటర్‌టైనమెంట్స్ బ్యానర్‌లపై మహేశ్ బాబు, అనురాగ్ రెడ్డి నిర్మిస్తున్నారు. ఈ సినిమా టైటిల్‌తో పాటు ఫస్ట్ లుక్‌ని మంగళవారం మధ్యాహ్నం 12 గంటల 12 నిమిషాలకు విడుదల చేయబోతున్నట్లు మేకర్స్ ప్రకటించారు. విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో భావోద్వేగ కథలు చెప్పడంలో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న వెంకటేష్ మహా.. చాలాకాలంగా ఖాళీగా ఉన్నాడు. తాజాగా ఓ ప్రాజెక్ట్ ప్రకటించడంతో ఈసారి ఎలాంటి సబ్జెక్ట్‌తో వస్తాడోనని ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు.


# 'కేరాఫ్ కంచరపాలెం' డైరెక్టర్ మూవీ...

వెంకటేష్ మహా.. తన సినిమాలతోనే కాదు కామెంట్స్‌తోనూ వార్తల్లో నిలుస్తూ ఉంటాడు. రెండేళ్ల క్రితం 'కేజీఎఫ్' సినిమా గురించి ఆయన చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. ఆయన్ని టార్గెట్ చేస్తూ నెటిజన్లు రెచ్చిపోవడంతో చివరికి వివరణ ఇచ్చుకోవాల్సి వచ్చింది. 'విలువలని పక్కనబెట్టి మేం కూడా గన్ను పట్టుకుంటే బాబులాంటి సినిమాలు తీస్తాం. కానీ అలా చేయలేకపోతున్నాం. ఒక తల్లి కొడుకుని బాగుపడమని చెబుతుంది కానీ.. నీచ్ కమీన్ అవ్వు, బంగారం దోచుకో అని చెప్పదు. కానీ అలాంటి కథలతో సినిమాలు చేస్తే జనాలు ఎగేసుకెళ్లి రూ.కోట్ల రూపాయలు కలెక్షన్లు ఇస్తున్నారు. అలాంటి చెత్త సినిమాలు ఓటీటీలో రావాలి.. మాలాంటివాళ్లు తీసే సాఫ్ట్ సినిమాలు థియేటర్లలో ఆడాలి' అన్నారు. దీంతో నెటిజన్లకు చిర్రెత్తుకొచ్చింది. మీరు మంచి సినిమాలు తీస్తే చూడటానికి ప్రేక్షకులు రెడీగా ఉన్నారు. మీకు తీయడం చేతగాక.. తీసిన వాళ్ల మీద పడి ఎందుకు ఏడుస్తున్నారంటూ మండిపడ్డారు. నువ్వు తీసిందే రెండు సినిమాలు అందులో ఒకటి రీమేక్. నువ్వు కూడా సినిమాల గురించి మాట్లాడుతున్నావా? అని ఇచ్చిపడేశారు. దీంతో అప్పటినుంచి వెంకటేష్ మహా పెద్దగా కనిపించలేదు. తాజాగా సత్యదేవ్‌తో ఆయన ప్రాజెక్ట్ ప్రకటించడంతో ఈసారి ఏ సబ్జెక్ట్‌తో వస్తున్నాడోనని సినీ ప్రేక్షకులు ఆసక్తిగా గమనిస్తున్నారు. ఇక టాలెంటెడ్ యాక్టర్‌గా గుర్తింపు పొందిన సత్యదేవ్ ఇటీవలే 'కింగ్‌డమ్'లో విజయ్ దేవరకొండకి అన్నగా నటించి మెప్పించాడు. ఇటీవల హీరోగా ఆయన చేసిన సినిమాలు ఫ్లాప్ కావడంతో క్యారెక్టర్ ఆర్టిస్టుగా అయినా నటించేందుకు సత్యదేవ్ రెడీగా ఉంటున్నాడు. ఈ నేపథ్యంలోనే 'కింగ్‌డమ్'తో మంచి ఛాన్స్ అందుకున్నాడు.

# హిట్ కళ కనిపిస్తోంది!

మాస్ మహరాజ్ రవితేజ, శ్రీలీల జంటగా భాను భోగవరపు దర్శకత్వంలో రూపొందిన 'మాస్ జాతర' చిత్రం వినాయక చవితి సందర్భంగా ఈ నెల 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ సినిమాను సంయుక్తంగా నిర్మించారు. షూటింగ్ పూర్తిచేసుకుని ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉన్న ఆగస్టు 27న థియేటర్లలో విడుదల కానుంది. ఈ క్రమంలో మేకర్స్ సోమవారం టీజర్‌ను విడుదల చేశారు. మాస్ మహరాజ్ రవితేజ , శ్రీలీల జంటగా భాను భోగవరపు దర్శకత్వంలో తెరకెక్కిన 'మాస్ జాతర' మూవీ రిలీజ్‌కి సిద్ధమవుతోంది. ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మించారు. ఇప్పటికే షూటింగ్ పూర్తిచేసుకుని పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోన్న ఈ చిత్రం ఈ నెల 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలోనే మేకర్స్ సోమవారం టీజర్‌ని వదిలారు. ఎనర్జీకి కేరాఫ్ అడ్రస్‌గా కనిపించే రవితేజ నుంచి ఫ్యాన్స్ ఏం ఆశిస్తారో అంతకుమించిన అంశాలన్నీ టీజర్‌లో కనిపిస్తున్నాయి. యాక్షన్, లవ్, ఫ్యామిలీ సెంటిమెంట్ వంటి అంశాలతో రవితేజ వింటేజ్ ఎనర్జీతో ఆడియన్స్‌కి ఫుల్ మీల్స్ పెట్టేలా కనిపిస్తున్నాడు. శ్రీలీల మరీ అమాయకంగా కనిపిస్తోంది.

బొమ్మ పక్కా రొటీన్‌గా కనిపిస్తోన్న అన్ని కమర్షియల్ అంశాలు జోడించి మేకర్స్ సేఫ్ గేమ్ ఆడినట్లు తెలుస్తోంది. టీజర్ ఆఖర్లో రాజేంద్రప్రసాద్ 'అడ్రస్ పెట్టు' అనే డైలాగ్‌తో ఫ్యాన్ వార్ అంశాన్ని జోడించారు. 'ఆయన డిపార్ట్‌మెంట్ తప్ప అన్ని డిపార్ట్‌మెంట్లలోనూ వేలు పెడుతూ ఉంటాడు' అనే డైలాగ్‌తో రవితేజ క్యారెక్టర్ ఎలా ఉండబోతుందో క్లారిటీ ఇచ్చేశారు. రవితేజ, శ్రీలీల



కాంబినేషన్లో వస్తోన్న రెండో చిత్రమిది. గతంలో వీరిద్దరు కలిసిన నటించిన 'ధమాకా' మంచి విజయం అందుకున్న సంగతి తెలిసిందే. ఇందులో లక్ష్మణ్ భేరి అనే రైల్వే పోలీస్ పాత్రలో రవితేజ కనిపించబోతున్నాడు. ఓ సీన్‌లో రవితేజ బిర్యానీ తింటోన్న విధానం 'ఖైదీ' మూవీలో కార్తిని గుర్తుకుతెస్తోంది. మొత్తానికి రవితేజ నుంచి ఆడియన్స్ ఏదైతే ఆశిస్తారో అన్ని హంగులు ఉండేలా జాగ్రత్తలు తీసుకున్నట్లు టీజర్ చూస్తుంటే తెలుస్తోంది.

# సీన్లు రీషూట్!

ప్రభాస్ నటిస్తున్న 'రాజాసాబ్' హారర్ ఫాంటసీ చిత్రం డిసెంబర్‌లో రిలీజ్ కానుంది. మారుతి దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా షూటింగ్ మొదలై చాలాకాలం అయినా ఇంకా పూర్తి కాలేదు. భారీ సెట్లు, వీఎఫ్ఎక్స్ ఉన్న ఈ చిత్రంలో వరుస రీషూట్లు జరుగుతున్నాయి. అవుట్‌పుట్ పట్ల అసంతృప్తి కారణంగా మళ్లీ మళ్లీ సన్నివేశాలు తీస్తున్నారని సమాచారం. ఇందులో సంజయ్ దత్ భారీ భూతంగా, ప్రభాస్‌తో పోరాట సన్నివేశంలో పిడికిలిలో పట్టుకునే సీన్‌పై మేకర్స్ డైలామాలో ఉన్నారట. ప్రభాస్ ఇమేజ్ దెబ్బతినకూడదని ఆ సీన్ ఉంచాలా వద్దా అనేది తేల్చుకోలేకపోతున్నట్లు తెలుస్తోంది.

'బాహుబలి', 'బాహుబలి 2' సినిమాలతో పాన్ ఇండియా హీరోగా మారిపోయాడు రెబల్ స్టార్ ప్రభాస్ . ఆయన సినిమా వస్తోందంటే తెలుగులోనే ఇండియా రేంజులో హైప్ క్రియేట్ అయిపోతుంది. ఎంతో మంది హీరోలు తన సినిమా మొత్తం కలెక్షన్లే రూ.100 కోట్లు దాటడానికి ఆపసోపాలు పడుతుంటే ప్రభాస్ తొలిరోజే రూ.200 కోట్లు ఈజీగా దాటేస్తుంటాడు. ప్రస్తుతం ప్రభాస్ నాలుగైదు సినిమాలతో బిజీగా ఉన్నాడు. మారుతి డైరెక్షన్లో ' ది రాజా సాబ్ ' చేస్తుండగా, హను రాఘవపూడి దర్శకత్వంలో 'ఫౌజీ'లో నటిస్తున్నాడు. వీటి తర్వాత సందీప్ రెడ్డి వంగాతో 'స్పిరిట్' పట్టాలెక్కనుంది. ఇంకా ఆయన చేతిలో సలార్ 2, కల్కి 2.. చిత్రాలు ఉన్నాయి. అయితే ప్రస్తుతం ప్రభాస్ ఫ్యాన్స్ కళ్లన్నీ 'ది రాజా సాబ్' మీదే ఉన్నాయి. ప్రభాస్ తన కెరీర్లోనే తొలిసారి రొమాంటిక్ హారర్ జోనర్లో నటిస్తుండటంతో దీనిపై భారీ అంచనాలున్నాయి. ఇటీవల రిలీజ్ చేసిన టీజర్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ నిర్మిస్తోన్న ఈ చిత్రం డిసెంబర్ 5న రిలీజ్ కానుంది.

అన్నీ అనుకున్నట్లుగా జరిగితే ఈ చిత్రం ఇప్పటికే విడుదలయ్యేది. కానీ షూటింగ్ ఆలస్యం కావడం, ఇతర కారణాలతో వాయిదా పడుతూ డార్లింగ్ ఫ్యాన్స్ సహనాన్ని పరీక్షిస్తోంది. ఇటీవల మారుతి ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. ఇలాంటి కాన్సెప్ట్ ఇప్పటివరకు ఇండియాలో రాలేదని తెలిపాడు. అయితే స్టోరీ నెరేషన్లో మారుతి కన్ఫ్యూజ్ అవుతుండటం వల్ల షూటింగ్ ఆలస్యమవుతున్నట్లు తెలుస్తోంది. హారర్ మూవీ కావడంతో ఇందులో వీఎఫ్ఎక్స్‌కి చాలా ప్రాధాన్యత ఉంది. అయితే ఇప్పటివరకు జరిగిన షూటింగ్‌కి సంబంధించి చాలా సీన్లపై మారుతి కన్ఫ్యూజన్‌లో ఉన్నాడట. అవి ప్రేక్షకుల్ని మెప్పించడం కష్టమేనన్న ఆందోళనలో చాలావాటిని రీషూట్ చేస్తున్నాడట. దీంతో ఈ సినిమా ఇంకా ఓ కొలిక్కి రాలేనట్లుగా తెలుస్తోంది.



ముఖ్యంగా ఈ సినిమాలో ఓ సీన్‌పై డైరెక్టర్‌తో పాటు యూనిట్ మొత్తం డైలమాలో ఉందట. ఓ సీన్‌లో సంజయ్ దత్ భారీ భూతంగా, ప్రభాస్‌ని మామూలు మనిషిగా చూపించారట. ఇద్దరి మధ్య వచ్చే పోరాట సన్నివేశంలో సంజయ్ కంటే ప్రభాస్ ఆకారంలో చాలా చిన్నగా కనిపిస్తారట. అయితే భారీ క్రేజ్ ఉన్న ప్రభాస్‌ని అలా చూపిస్తే ఫ్యాన్స్ హర్ట్ అవుతారేమోనన్న అనుమానం మేకర్స్‌లో కలిగిందట. దీంతో ఆ సీన్ ఉంచాలా.. లేక వేరేలా షూట్ చేయాలా అన్న సందిగ్ధంలో పడ్డారట. అసలే ఫ్లాపుల్లో ఉన్న మారుతి.. ప్రభాస్ లాంటి పెద్ద హీరోతో వచ్చిన మంచి అవకాశాన్ని సరిగ్గా ఉపయోగించుకోలేకపోతున్నాడన్న విమర్శలు వస్తున్నాయి. మరి ఈ విమర్శలకి 'ది రాజా సాబ్'తో సమాధానం చెబుతాడో లేదో తెలియాలంటే రిలీజ్ వరకు ఆగాల్సిందే.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,